అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం 10-6-2023
సంపుటి : 9 | సంచిక : 160 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

లైంగిక వేధింపులు నిజమే



ధ్రువీకరించిన మరోసాక్షి

- తప్పు జరగడం నేను చూశా : అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్
- బ్రిజ్ భూషణ్ ఇంటికి రెజ్లర్ సంగీతా పోగట్‌ను తీసుకెళ్లిన ఢిల్లీ పోలీసులు
- రాజీ వార్తలను ఖండించిన రెజ్లర్లు
- వారు విద్వేష ప్రసంగాలు చేయలేదు : ఢిల్లీ పోలీసులు

వివరాలు 2లో..

బీజేపీది దిక్కుమాలిన పాలసీ

బొగ్గుగనులను ప్రయివేటుకు అప్పగించే కుట్ర

దేశంలో 361 బిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు

అయినా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం దౌర్భాగ్యం

- ధరణితో రైతులు, పల్లెలు సుభిక్షంగా ఉన్నాయి
- దీనిని తీసేస్తామన్న వారిని బంగాళాఖాతంలో పడేయాలి
- అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రం
- సింగరేణి కార్మికులకు వచ్చే దసరాకు రూ.700కోట్ల బోనస్
- వికలాంగులకు ఈ నెల నుంచే మరో రూ.వెయ్యి పింఛన్ పెంపు : మంచిర్యాల సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



పలు కొత్త పథకాలు, అభివృద్ధి పనులకు శ్రీకారం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు బొగ్గుగనులను ప్రయివేటుకు అప్పగిద్దామని ప్రయత్నం చేస్తోంది.. దేశంలో బొగ్గుకు కొరత లేదు.. 361కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా ప్రయివేటుపరం చేయాలని చూస్తోంది.. ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటోంది.. ఇదేం దిక్కుమాలిన పాలసీ అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. రాష్ట్రానికి వచ్చిన మోడీ సింగరేణిని ప్రయివేటుపరం చేయబోమని చెప్పారని.. బెంగళూరు వెళ్లిన తర్వాత ప్రయివేటుకు అప్పగిస్తామని చెప్పారని ఎద్దేవా చేశారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తోందని తెలిపారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన సమీకృత కలెక్టరేట్ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులు, కొత్త పథకాలను

...5లో

గీతన్నలకు మొండి చెయ్యి

జీవో నెం 5లో వృత్తి పేరు.. మెమోలో తొలగింపు

- తొమ్మిదేండ్లుగా అందని సాయం
- వృత్తిదారులపై చిన్నచూపు
- సాయం చేయాలని మంత్రి హరీశ్‌రావుకు వినతి

బీసీ కుల వృత్తులు, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే పథకంలో కల్లుగీత వృత్తిదారుల్ని విస్మరించారు. 15 రకాల వృత్తుల్ని చేర్చిన ప్రభుత్వం కల్లుగీత వృత్తిదారుల్ని మాత్రం పక్కన పెట్టింది. బీసీ కులాల్లోని గొర్రెల పెంపకందార్లకు గొర్రెల పంపిణీ పథకం, చేనేత వృత్తిదారులకు కొన్ని పథకాలు, మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం.. తమను విస్మరించడంపై కల్లుగీత కార్మికులు ఆందోళన చెందుతున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీ కులాల్లో కల్లుగీత వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయి. నిత్యం ప్రమాదపుటంచుల్లోకి వెళ్లి వచ్చే గీతన్నల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వట్లేదనే విమర్శ ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా తాటి, ఈత చెట్లు కోటికిపైనే కల్లు పారుతున్నాయి. 4,558 గీత కార్మిక సహకార సంఘాలు, 3,717 వ్యక్తిగత లైసెన్స్ కల్గిన టీఎఫ్‌టీల ద్వారా 2.50 లక్షల మంది కల్లుగీత కార్మికులు లైసెన్స్‌లు కలిగి ఉన్నారు. లక్షలాది మంది లైసెన్స్ లేకుండా సీజనల్‌గా కల్లుగీసే వృత్తిని చేస్తున్నారు. మగవారు కల్లుగీసే పనిలో ఉంటే మహిళలు కల్లును విక్రయించే పని చేస్తుంటారు. అంటే సుమారు రాష్ట్రంలో 6 లక్షలకుపైగానే కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని కల్లుగీత కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.


కల్లుగీత వృత్తిదారులకు నిరాశ

లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే పథకంలో కల్లుగీత వృత్తిదారులకు చోటు లభించలేదు. బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయాల్ని పూర్తి సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయంగా

...5లో

కమిటీ నుంచి మమ్మల్ని తొలగించండి

- పాఠ్యపుస్తకాల్లో కోతలు, తొలగింపులపై ఆక్షేపణ
- ఎన్‌సీఈఆర్‌టీకి పొలిటికల్ సైన్స్ పుస్తకాల కమిటీ సలహాదారుల లేఖ



న్యూఢిల్లీ : పాఠ్యపుస్తకాల కమిటీలో ఉండటం ఇబ్బందిగా ఉందనీ, పొలిటికల్ సైన్స్ పుస్తకాల కమిటీ నుంచి తమను తొలగించాలని ఎన్‌సీఈఆర్‌టీకి సలహాదారులు లేఖ రాశారు. 2006-07 నుంచి ప్రచురించబడిన 9 నుంచి 12 తరగతుల పొలిటికల్ సైన్స్ పుస్తకాలకు ముఖ్య సలహాదారులుగా ఉన్న సుహాస్ పల్షికర్, యోగేంద్ర యాదవ్‌లు ఎన్‌సీఈఆర్‌టీకి

...5లో

తీగలాగితే డొంక కదిలింది

- పేపర్ లీకేజీ కేసులో రూ.1.63కోట్ల లావాదేవీలు
- 49మంది అరెస్టు, న్యూజిలాండ్‌లో మరో నిందితుడు
- టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో తీగలాగితే డొంక కదిలింది. మార్చ్ 11న హైదరాబాద్ బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా, దాన్ని సీసీఎస్‌కు బదిలీ చేశారు. ప్రత్యేక బృందం సిట్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగింది. ఈ కేసులో ఇప్పటివరకు 49 మందిని సిట్ అధికారులు అరెస్టు చేయగా, వీరిలో

...5లో

సెప్టెంబరు 17న కాంగ్రెస్ మ్యానిఫెస్టో...

రాష్ట్రంలో విజయం సాధించి సోనియా గాంధీకి కానుకగా ఇద్దాం

- డబుల్ ఇంజన్ అంటే ఆదానీ, ప్రధానే
- అధికారంలోకి వస్తే ధరణిని బరాబర్ రద్దు చేస్తాం
- కాంగ్రెస్ పదేండ్లు, బీఆర్ఎస్ పదేండ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం: యూత్ కాంగ్రెస్ జాతీయ సమావేశంలో పీసీసీ చీఫ్ రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17న విడుదల చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. అత్యంత కీలకమైన ఐదు అంశాలతో ప్రజల వద్దకు వెళతామన్నారు. అగ్రనాయకులు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు నిర్వహిస్తామని తెలిపారు. కర్నాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని



పురస్కరించుకుని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఆమెకు కానుక ఇద్దామని వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడలోని ఓ ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ జాతీయ

...5లో

నాలుగైదు రోజుల్లో నిర్ణయం

ఏ పార్టీలో చేరేదీ హైదరాబాద్‌లో వెల్లడిస్తాం..

- మోసకారి కేసీఆర్‌ను ఇంటికి పంపించేలా నిర్ణయం
- అభిమానుల అభీష్టం మేరకే ముందుకు..: పొంగులేటి



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ మార్పుపై ఉత్కంఠ వీడే సమయం ఆసన్నమైంది. మరో నాలుగైదు రోజుల్లో తాను ఏ పార్టీలో చేరేది స్పష్టతనిస్తానని పొంగులేటి శుక్రవారం ఖమ్మంలో ప్రకటించారు. స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య అనుచరుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగైదు రోజుల్లో ఏ పార్టీలో చేరుతానో చెబుతానని, ఏ పార్టీలో చేరాలనే విషయమై అనుచరులు అభిప్రాయానికి అనుగుణంగానే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. వేలాది మంది ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశమైన తాను.. వారి అభిప్రాయాలను సేకరించానన్నారు. తనను గేలి చేసిన వాళ్ళు.. చిన్న చూపు చూసినవాళ్లు ఉన్నారని, కొందరు వ్యక్తిగత విమర్శలకు దిగారని, అయినప్పటికీ అన్నింటిని చిరునవ్వుతోనే స్వీకరించానని తెలిపారు. ఏ నిర్ణయం తీసుకుంటే కల్వకుంట్ల చంద్రశేఖరరావును, అహంకారపూరిత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించవచ్చో అభిప్రాయసేకరణ కోసమే ఇంత సమయం పట్టిందన్నారు. బీఆర్ఎస్‌కు వడ్డీతో సహా తిరిగిచ్చే సమయం వచ్చిందని, హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి త్వరలోనే పార్టీ చేరిక తేదీలు ప్రకటిస్తాన్నారు.. ఖమ్మం బహిరంగ సభ తేదీలనూ త్వరలోనే వెల్లడిస్తానంటూ తెలిపారు. కేసీఆర్‌ను తండ్రిలా భావించి పార్టీలో చేరితే.. తనను చాలా అవమానించారని, అయినా సహనంతో అన్నింటినీ భరించానన్నారు. కానీ, 2019 లోకసభ ఎన్నికల్లో టికెట్ ఇవ్వక పొగా.. తర్వాత ఇస్తానన్న రాజ్యసభ కూడా ఇవ్వలేదని చెప్పారు. కనీసం కలిసి మాట్లాడేందుకూ అవకాశం ఇవ్వలేదని తెలిపారు. కాగా, అనుచరుల సమావేశంలో జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంటాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో పొంగులేటి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో ముఖ్యనాయకులు, అనుచరుల్లో అత్యధిక మంది కాంగ్రెస్‌లో చేరాలనే అభిప్రాయాన్ని వ్యక్తం

...5లో

మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డనేటోళ్లు బీజేపోళ్లు

దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి హరీశ్‌రావు

- సంక్షేమంలో సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగమంటూ కితాబు



నవతెలంగాణ-సిద్దిపేట

నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు అనుమతులు ఇచ్చిన మెడికల్ కళాశాలలను కూడా తామే మంజూరు చేయించామని బీజేపీ నాయకులు చెప్పడం 'మందికి పుట్టిన బిడ్డను మాకే పుట్టిన బిడ్డని ముద్దాడే' విధంగా ఉన్నదని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలన సంక్షేమంలో రాష్ట్రం స్వర్ణ యుగం అని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన సంక్షేమ దినోత్సవంలో భాగంగా నిరుపేద బీసీ కుల వృత్తుల వారికి వివిధ సంక్షేమ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ మెడికల్ కౌన్సిల్.. ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కళాశాలలను పరిశీలించి అనుమతులు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెడికల్ కళాశాల నిర్మించిందని, కానీ బండి సంజయ్ మాత్రం కళాశాలలను తామే తీసుకొచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం 157 మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే, ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదని తెలిపారు. కేంద్రం అనుమతితో వచ్చిన ఎయిమ్స్ కళాశాలలో ఆపరేషన్ థియేటర్ లేదని,

...5లో

ఆర్టీసీలో వేధింపులు పరాకాష్టకు

టికెట్లు తక్కువ అమ్మారంటూ కండక్టర్లపై ఒత్తిడి

- ఫ్లెక్సీల్లో ఫొటోల ముద్రణతో అవమానం
- మియాపూర్, మేడ్చల్ డిపోల ఎదుట ప్రదర్శన
- పెద్దఎత్తున విమర్శలు రావడంతో తొలగింపు

టీఎస్‌ఆర్టీసీలో కార్మికులపై వేధింపులు పరాకాష్టకు చేరాయి. కిలోమీటర్ ఫర్ అవర్ (కేఎమ్‌పీఎల్) తక్కువ తెచ్చిన డ్రైవర్లు, ఆదాయం తక్కువ తీసుకొచ్చిన కండక్టర్ల పేర్ల లిస్టును డిపో గేట్ల దగ్గర అంటించే స్థాయి నుంచి ఏకంగా ఫ్లెక్సీల్లో ఫొటోలు ముద్రించి నలుగురిలో అవమానానికి గురిచేసే దాకా ఆ పర్వం చేరుకున్నది. బస్సుల సంఖ్య తగ్గించడం, రూట్లలో సర్వీసులను కుదించడం వంటి చర్యలకు పాల్పడుతున్న ఆర్టీసీ యాజమాన్యం...ఆదాయం పడిపోవడానికి ఆ రూట్లలో పనిచేస్తున్న కార్మికులదే తప్పనట్టుగా వారిపై బదానం మోపుతూ క్షోభకు గురిచేస్తున్నది. ఫ్లెక్సీలు పెట్టించిన అధికారులపై కేసుల పెట్టాలనే డిమాండ్ ఊపందుకున్నది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఆదాయాన్ని పెంచుకోవడంలో భాగంగా ఇటీవల ప్రయాణికులను ఆకట్టుకునేలా టీ-24, ఎఫ్6, ఎఫ్9, తదితర పాసులను తీసుకొచ్చింది. దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరిగింది. అయినప్పటికీ ఇంకా..ఇంకా అని కండక్టర్ల మెడమీద కత్తి పెట్టి మరీ అధికారులు ఒత్తిడిచేస్తున్నారు. మే నెలలో గతంతో పోల్చుకుంటే టీ-24 టిక్కెట్ల అమ్మకం బాగా పెరిగింది. సుమారు 32 వేల టీ-24 టికెట్లు అమ్ముడుపోయాయి. ఎఫ్-6 టికెట్లను రోజుకు నాలుగైదువేల మేరకు ప్రయాణికులు కొంటున్నారు. పబ్లిక్ హాలిడేస్ సందర్భంగా స్పెషల్ పాసులు సగటున రోజుకు 700 దాకా తీసుకుంటున్నారు.

ఒక బస్‌స్టాఫ్ నుంచి మరో స్టాఫ్ వచ్చే వరకు టికెట్లు ఇవ్వడమే సిటీ బస్సుల్లో గగనం. ఒక్కో ప్రయాణికుణ్నీ సార్ టికెట్ కొనండి..అయ్యా కొనండి అంటూ బతిమిలాడే సమయమూ ఉండదు. పాసుకంటే రానుపోను తక్కువ కిరాయైతే అలాంటి వారు ఆసక్తి చూపరు. ఇలా కొన్ని రూట్లలో తక్కువ పాసులు అమ్ముడుపోతున్నాయి. దీన్ని ఎత్తిచూపుతూ డిపో మేనేజర్లు వేధింపుల పర్వానికి దిగుతున్నారు. మేడ్చల్, మియాపూర్ డిపో మేనేజర్లు తక్కువ టికెట్లు అమ్మిన కండక్టర్ల పేరుతో ఏకంగా ఫ్లెక్సీలనే ముద్రించి బహిరంగంగా ప్రదర్శించడం ఇప్పుడు వివాదాస్పదమవుతున్నది.



ఆ ఫ్లెక్సీల్లో ఫొటోలు ముద్రితమైన కండక్టర్లు అవమాన భారంతో ఏమైనా చేసుకుంటే ఆ కుటుంబాలకు దిక్కెవరు? బాధ్యులెవరు? అంటూ ఆర్టీసీ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎందుకిలా..?

టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం మరోవైపు డిపోలకు మెంటార్లను నియమించింది. ఉన్నతాధికారుల్లో ఒక్కొక్కరికి రెండు, మూడు డిపోలను అప్పగించింది. మార్చి నుంచీ ఈ విధానం తీసుకొచ్చి ఆదాయంపై టార్గెట్లు విధిస్తున్నది. ఆ మేరకు పైనుంచి అధికారుల ఒత్తిడి తీవ్రంగా ఉంది. డిపోల్లోని కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అంతిమంగా దీని ప్రభావం డ్రైవర్లు, కండక్టర్లపైనే

...2లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

లైంగిక వేధింపులు నిజమే

న్యూఢిల్లీ : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ఆగడాలను ఒక్కొక్కరు బయట పెడుతున్నారు. మొన్న కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన రెజ్లర్ అనిత కొన్ని సాక్ష్యాలను బయటపెట్టారు. తాజాగా అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్ మరికొన్ని అంశాలను బయటపెట్టారు. 2007 నుంచి అంతర్జాతీయ రెజ్లింగ్ రిఫరీగా ఉన్న జగ్బీర్ సింగ్ ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో రెజ్లర్ ఆరోపణలను ధ్రువీకరించారు. అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్ మాట్లాడుతూ లక్నోలో గెలిచిన తరువాత ఫోటో తీసుకున్నప్పుడు అతని అనుచిత ప్రవర్తనను తాను చూశానని అన్నారు. 'నేను ఆయనను (బ్రిజ్ భూషణ్) ఆమె పక్కన నిలబడి ఉండటం చూశాను. ఆమె తనను తాను విడిపించుకుని, దూరంగా నెట్టివేసి, గొణుగుతూ దూరంగా కదిలింది. ఆమె ప్రెసిడెంట్ పక్కన నిలబడి ఉంది. కానీ తర్వాత ముందుకు వచ్చింది. ఈ మహిళా రెజ్లర్ ఎలా స్పందిస్తుందో నేను చూశాను. ఆమె అసౌకర్యంగా ఉంది. ఆమెకు ఏదో తప్పు జరిగింది. ఆయన ఆ పని చేయడం నేను చూడలేదు. ఇక్కడకు రండి, వచ్చి ఇక్కడ నిలబడండి అంటూ మల్లయోధులను తాకుతూ ఉండేవాడు. ఆమె (ఫిర్యాదు దారు) ప్రవర్తనను బట్టి, ఆ రోజు (ఫోటో సెషన్ సమయంలో) ఏదో తప్పు జరిగిందని స్పష్టమైంది' అని జగ్బీర్ అన్నారు. ఫోటో కోసం ముందు వరుసలోకి వెళ్లడానికి ముందు సింగ్ ఆమెను బలవంతంగా భుజం పట్టుకున్నాడు. 'నేను ఎత్తైన రెజ్లర్లలో ఒకరిని కాబట్టి, నేను చివరి వరుసలో నిలబడవలసి ఉంది. నేను చివరి వరుసలో నిలబడి ఇతర మల్లయోధులు తమ స్థానాలను తీసుకుంటారని ఎదురు చూస్తుండగా, నిందితుడు వచ్చి నా పక్కన నిలబడ్డారు. నాకు షాక్. ఆశ్చర్యానికి గురయ్యాను. అకస్మాత్తుగా నాతో అనుచితంగా ప్రవర్తించాడు. నన్ను రక్షించుకోవడానికి నేను వెంటనే ఆ ప్రదేశం నుంచి దూరంగా వెళ్లడానికి ప్రయత్నించాను. అయితే, నేను దూరంగా వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు, నిందితుడు నన్ను బలవంతంగా నా భుజం పట్టుకున్నారు. ఎలాగోలా నిందితుల బారి నుంచి బయటపడ్డాను" అని ఎఫ్ఐఆర్ పేర్కొంది.

బ్రిజ్ భూషణ్ ఇంటికి రెజ్లర్ సంగీతా ఫోగట్‌ను తీసికెళ్లిన ఢిల్లీ పోలీసులు

ఢిల్లీ పోలీసులు రెజ్లర్ సంగీతా ఫోగట్‌ను బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అధికారిక నివాసానికి తీసుకెళ్లారు. సంగీతా ఫోగట్‌తో పాటు మహిళా కానిస్టేబుళ్లు కూడా ఉన్నారని సమాచారం. అక్కడ లైంగిక వేధింపులకు దారితీసిన సీన్ రీక్రియేట్ చేసినట్టు తెలుస్తున్నది. మహిళా రెజ్లర్ బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లలేదని, విచారణ కోసం పోలీసులు తీసుకెళ్లారని రెజ్లర్లు, ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. దర్యాప్తులో భాగంగా సిట్ 180 మందికి పైగా ప్రశ్నించినట్టు ఢిల్లీ పోలీసు అధికారులు తెలిపారు. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ నివాసంలో సంగీతా ఫోగట్ కనిపించిన తరువాత బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌తో లైంగిక వేధింపుల సమస్యను రెజ్లర్లు పరిష్కరించుకుంటున్నారనే వార్తలను రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా ఖండించారు. బ్రిజ్ భూషణ్ తన అధికారాన్ని ఉపయోగించి కథనాన్ని మార్చేస్తున్నాడని అన్నారు. "మహిళా రెజ్లర్లు పోలీసు విచారణ కోసం క్రైమ్ సైట్‌కు వెళ్లారని, అయితే వారు రాజీకి వెళ్లారని మీడియాలో ప్రచారం జరిగింది" అని వినేష్ విమర్శించారు. "తప్పుడు కథనాలను నడుపుతూ మహిళా రెజ్లర్లను బ్రిజ్ భూషణ్ ఇబ్బంది పెడుతున్నాడు. ఆయనను అరెస్టు చేయకుండా పోలీసులు మమ్మల్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు" అని బజరంగ్ పునియా అన్నారు. బ్రిజ్ భూషణ్ ఇంటికి మహిళా రెజ్లర్లు వెళ్లడంపై తప్పుడు వార్తలు వస్తున్నాయని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. "దయచేసి పుకార్లను పట్టించుకోవద్దు. ఢిల్లీ పోలీసులు ఒక మహిళా రెజ్లర్‌ను విచారణ కోసం రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి తీసుకెళ్లారు" అని డీసీపీ న్యూఢిల్లీ అధికారిక హ్యాండిల్ ట్వీట్ చేసింది. అదే సమయంలో తన నివాసానికి ఎవరూ రాలేదని బ్రిజ్ భూషణ్ తెలిపారు.

రెజ్లర్లు విద్వేష ప్రసంగాలు చేయలేదు : ఢిల్లీ పోలీసులు

బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేస్తున్న రెజ్లర్లు విద్వేష ప్రసంగాలు చేయలేదని, విచారించదగిన నేరానికి పాల్పడలేదని ఢిల్లీ పోలీసులు కోర్టుకు తెలిపారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్ చర్చల నేపథ్యంలో జూన్ 15 వరకు రెజ్లర్లు తమ నిరసనను నిలిపివేసిన సంగతి తెలిసిందే.

గ్రూప్ -1 పరీక్ష సాఫీగా జరిగేలా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదివారం నిర్వహించబోయే గ్రూప్-1 పరీక్షలు సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రూప్-1 పరీక్షలు, సుపరిపాలన, సాహిత్య దినోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు సరైన శిక్షణ ఇవ్వాలనీ, లైజన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండి పరీక్షలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద పోలీస్ కానిస్టేబుల్‌తో పాటు మహిళ అభ్యర్థులను చెక్ చేసేందుకు ఏఎన్ఎం, ఆశా వర్కర్లను నియమించాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, సెల్‌ఫోన్లు ఇతర పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతించకూడదని ఆదేశించారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు , మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం వల్ల పరిపాలన, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని సీఎస్ ఈ సందర్భంగా తెలిపారు. సుపరిపాలనపై జిల్లా, రెవెన్యూ డివిజన్లలో, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున సభలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలిపేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం జరిగే సాహిత్య దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాల్లో ఉన్న ప్రముఖ కవులు, సాహిత్య వేత్తల విగ్రహాలకు పూల మాలలు వేసి గొప్పగా గౌరవించా లని కలెక్టర్లను ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్య దర్శి నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమా ర్ సుల్తానియా, జీఏడీ కార్యదర్శి శేషాద్రి , టీఎస్ పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ అధికారులు పాల్గొన్నారు.

చదువుల పండుగను వైభవంగా జరపాలి

- ఉన్నత విద్యామండలి సమావేశంలో వాకాటి కరుణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న చదువుల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ అంశాలపై పలు నిర్ణయాలను తీసుకున్నారు. అసెస్మెంట్, ఎవ్యాలుయేషన్ సిస్టమ్‌పై ఐఎస్‌బీ ఇచ్చిన నివేదికపై ఆ సంస్థ పక్షాన ప్రొఫెసర్ చంద్రశేఖర్ శ్రీపాద, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గరిమ మాలిక్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ విషయంపై వైస్ ఛాన్సలర్లు తమ అనుభవాలను వివరించారు. పలు సూచనలను చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అసెస్మెంట్, ఎవాల్యుయేషన్ సిస్టమ్‌ను అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో సెక్టార్ స్కిల్ కోర్సులను ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇందుకోసం ఎక్కువ డిగ్రీ కళాశాలల్లో ఈ కోర్సును ప్రస్తుత ఏడాది నుంచే ప్రవేశపెట్టనున్నారు. అలాగే బీ.ఎస్సీ (హానర్స్) కంప్యూటర్ కోర్సును కూడా ప్రారంభించడానికి కావాల్సిన విధి, విధానాలను రూపొందించారు. డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి వ్యాల్యూ అడిషన్ లో భాగంగా నాలుగు క్రెడిట్ల సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఆ శాఖ ఉన్నతాధికారులు, ఆయా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

వేసవి సెలవులు మరోవారం పొడిగించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల పాఠశాలలకు వేసవి సెలవులు మరో వారం రోజులు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న,ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండ తీవ్రతకు పిల్లలు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు., తీవ్ర వడగాల్పులకు బయటకు వెళ్లే పరిస్థితి లేదనీ, ప్రభుత్వం సెలవులు పొడిగింపునకు సమాలోచనలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్యారెంటీ పనిదినాలు 200కు పెంచాలి

కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలి

- గ్రామీణాభివృద్ధి, రైల్వే శాఖ మంత్రులకు వ్యవసాయ కార్మిక సంఘాల వినతి



న్యూఢిల్లీ : గ్యారెంటీ పనిదినాలు ఏటా 200కు పెంచాలని, కనీస వేతనం రోజుకు రూ.600గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) సహా ఐదు వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించాయి. ఒరిస్సా రైలు విపత్తు నేపథ్యంలో, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో రద్దు చేయబడిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, మరిన్ని జనరల్ బోగీలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ సంస్థలు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించాయి.

అనంతరం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.శివదాసన్ మాట్లాడుతూ వినతిపత్రంలోని డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. 'ఉపాధి హామీ పథకం కేటాయింపుల్లో కోత విధిస్తూ కేంద్రం పూర్తిగా విస్మరిస్తోంది. పథకం అమలు చేసి కులాల వారీగా నిధులు కేటాయించాలనే ఎత్తుగడను ఉపసంహరించుకోవాలి. ఆన్‌లైన్ హాజరు నమోదు. ఆధార్ లింక్డ్ సిస్టమ్ తో మాత్రమే వేతనాల చెల్లింపును ఉపసంహరించుకోవాలి. కార్మికులకు పెన్షన్ భరోసా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడం వంటి వాటిని త్వరగా అమలు చేయాలి. ఉపాధి హామీ పథకానికి రూ.2.56 లక్షల కోట్లు కేటాయించాలి' అని డిమాండ్ చేశారు. ఒరిస్సా రైలు ప్రమాదంలో మరణించిన జనరల్ బోగీల్లో ఎక్కువ మంది బీహార్, బెంగాల్, ఒరిస్సా వంటి రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ కూలీలు బోగీల్లో ఎక్కువ మంది ఉన్నారన్నారు. ధనికుల విలాసవంతమైన ప్రయాణానికి వందేభారత్ మొదలైన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్మికులు, ఇతరులపై ఎక్కువగా ఆధారపడే జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని అన్నారు. కోవిడ్ నేపథ్యంలో పలు ప్యాసింజర్ రైళ్లను రైల్వేశాఖ నిలిపివేసిందని, దీంతో రైళ్లలో తీవ్ర రద్దీ నెలకొందని అన్నారు. రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి రైల్వేలో ఉద్యోగం కల్పించాలని శివదాసన్ డిమాండ్ చేశారు. ఇతర వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు రాధికా మీనన్, విఎస్ నిర్మల్, విక్రమ్ సింగ్ తదితరులు మాట్లాడారు.

పోరాటాల ఫలితంగానే వికలాంగుల పెన్షన్ పెంపు :ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వికలాంగుల పెన్షన్‌ను రూ. 10వేలకు పెంచాలంటూ ఎన్‌పీఆర్‌డీ నిర్వహించిన దశల వారీగా పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం పెన్షన్‌ను పెంచిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. వెంకట్, ఏం అడివయ్యా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్, మే నెలల్లో గ్రామ స్థాయిలో రెండు నెలల పాటు ఇదే డిమాండ్‌పై ఉద్యమాలు నిర్వహించామని వారు గుర్తు చేశారు.

ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ వికలాంగుల పెన్షన్‌ను రూ. వెయ్యిమేరకు పెంచుతున్నామని ప్రకటించారని తెలిపారు. అందుకు హర్షం వ్యక్తం చేశారు.కానీ ఇప్పటివరకు రూ. 3016 పెన్షన్ మాత్రమే వస్తుందని తెలిపారు. మంచిర్యాల సభలో వచ్చే నెల నుంచి రూ. 4116 పెన్షన్ పంపిణీ చేస్తామంటూ ప్రకటించారని వివరించారు.సీఎం ప్రకటన గందరగోళానికి గురి చేసే విధంగా ఉందని పేర్కొన్నారు. నామమాత్రంగా పెన్షన్ పెంచి చేతులు దులుపుకోవడం సరైంది కాదనీ, రూ. 4116తో కుటుంబాల పోషణ ఏవిధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పెన్షన్ పెంచి వికలాంగుల ఓట్లు పొందేందుకు సీఎం ప్రకటన దోహదం చేస్తున్నదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు పెన్షన్‌ను రూ. 10వేలకు పెంచే వరకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

స్వరాష్ట్రంలో సుపరిపాలన

- 33 జిల్లాలు, 74 రెవెన్యూ డివిజన్లు, 612 మండలాలు
- ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు
- దశాబ్ది ఉత్సవాల్లో నేడు సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది. ఏకకాలంలోనే పరిపాలనా విభాగాల పునర్విభజన చేపట్టింది. కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసింది.

కొత్త జిల్లాల ఏర్పాటు

తెలంగాణలో 2016 అక్టోబర్‌కు ముందు 10 జిల్లాలుండేవి. ఒక్కో జిల్లాలో సగటున 35 లక్షలకుపైగా జనాభా ఉంది. దీనివల్ల పరిపాలన కష్టతరమయ్యేది. కొన్నిచోట్ల జిల్లా కేంద్రాలకు, కార్యాలయాలకు పోవాలంటే 200 నుంచి 250 కి.మీల దూరం వెళ్లాల్సివుండేది. దీంతో జిల్లా కేంద్రాల అధికారులు గ్రామాలకు పోవాలన్నా ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాలన్నా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జిల్లాలో కుటుంబాల సంఖ్య 10 లక్షలు ఉండేది. దీంతో ఎవరి పరిస్థితేంటో తెలుసుకోవడం అధికారులకు కష్టంగా మారేది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కష్టం అయ్యేది. దీంతో అధికారులకు ప్రజల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం కష్టంగా మారింది. ఈ సమస్యలను అధిగమించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం-1974 ప్రకారం తెలంగాణలో మరో 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లాల సంఖ్యను 33 వరకు పెంచింది. దీంతో చిన్న పరిపాలనా విభాగాలతో సమర్థవంతమైన పాలన జరుగుతున్నది. కొత్త జిల్లాలను 2016 అక్టోబర్ 11న ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ల సంఖ్యను 43 నుంచి 74 వరకు, మండలాల సంఖ్యను 459 నుంచి 612 వరకు, గ్రామ పంచాయతీల సంఖ్యను 12,769 వరకు పెంచింది.

ఆర్టీసీలో వేధింపులు పరాకాష్టకు

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నది. కార్మికులపై వేధింపులు పెరిగాయి. దీంతో వారిలో అభద్రాభావం రోజురోజుకీ పెరిగిపోతున్నది. అయితే, బస్సుల సంఖ్య, రూట్లలో సర్వీసుల సంఖ్య పెంచకుండా ఉన్నతాధికారుల పర్యవేక్షణ పెట్టినా ప్రయోజనం ఉండదు. రాష్ట్రంలోని మొత్తం 96 డిపోల్లో 76 నష్టాల్లో ఉండటమే దీనికి నిదర్శనం. డిపోల నష్టాలకు ఉన్నతాధికారులు ఎందుకు బాధ్యులు కారు? వారి ఫోటోలు ముద్రించి బస్‌భవన్, డిపోల ఎదుట పెడితే కార్మికుల బాధేంటో వారికి తెలుస్తుంది అని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

డ్యూటీ సమయాల్లోనూ వేధింపులే..

హైదరాబాద్ పరిధిలో ఆర్టీసీ కార్మికులు 13,800 మంది దాకా పనిచేస్తున్నారు. అందులో ఏడు నుంచి ఎనిమిది వేల మంది కండక్టర్లు ఉన్నారు. వారి డ్యూటీ సమయం కాగితాలకే పరిమితమైంది. ట్రాఫిక్‌జామ్, పీక్ అవర్స్, తదితర కారణాలతో బస్సుల సమయపాలనలో తేడా వస్తున్నది. ఎంత సమయం అయినా సరే రోజువారీ ట్రిప్పుల టార్గెట్ పూర్తి చేసిన తర్వాతనే ఇండ్లకు వెళ్లాల్సి వస్తున్నది. ఇలా రోజుకు 12 గంటల నుంచి 14 గంటల దాకా పనిచేస్తున్నా వారి కష్టాన్ని యాజమాన్యం గుర్తించడంలేదు. పైగా, టార్గెట్ల పేరుతో ఇలా వేధింపులకు పాల్పడుతున్నది. ఎవరైనా బంధువులు చనిపోతే ఫొటోలు, ఆధారాలు చూపితేగానీ అతికష్టం మీద సెలవు ఇస్తున్నారనీ, సెలవు మరుసటి రోజు డిపోకెళ్తే డ్యూటీ ఇవ్వకుండా కూర్చోబెట్టి మరీ వేధిస్తున్నారని ఓ కార్మికుడు తన ఆవేదనను వ్యక్తపరిచాడు.

దీనిపై దృష్టేది?

రాష్ట్రంలో బస్సుల సంఖ్య గతంతో పోల్చుకుంటే చాలా వరకు తగ్గింది. డిపోలనూ కుదించారు. ఆయా రూట్లలో సర్వీసుల సంఖ్యనూ తగ్గించారు. హైదరాబాద్‌లో మధ్యాహ్నం, రాత్రి 9:30 గంటలు దాటిన తర్వాత చాలా రూట్లలో బస్సుల సంఖ్య తగ్గించేస్తున్నారు. ఒకటెండ్రు బస్సులనే తిప్పుతున్నారు. దీంతో ప్రయాణికులు అరగంటకు పైనే వేచిచూడాల్సి వస్తున్నది. దీంతో అనివార్యంగా ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఫలితంగా బస్సుల్లో అనివార్యంగా ప్రయాణికులు సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతున్నది. బస్సుల సంఖ్యను పెంచడం, రూట్లలో సర్వీసులు పెంచడం వంటి దానిపైన ఆర్టీసీ యాజమాన్యం దృష్టే పెట్టడం లేదు. కీలకమైన రూట్లలో ప్రయివేటు బస్సులు ఇష్టానుసారంగా తిరుగుతున్నా వాటిని నియంత్రించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం లేదు. ఇవేమీ చేయకుండా ఆదాయం తేవాలంటూ ఉన్న సిబ్బందిపై వేధింపుల పర్వానికి దిగుతున్నది.

ఫ్లెక్సీలు పెట్టడం ముమ్మాటికీ తప్పే

ఆర్టీసీ యాజమాన్యం ఆదాయాన్ని పెంచుకోవడాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ తప్పుబట్టడం లేదు. వివిధ రకాల పాసులను ప్రవేశపెట్టారు. వాటి వల్ల ప్రయోజనాలను కార్మికులకు అర్థం చేయించడం, అది చెప్పగలిగే సమయం ఉండేలా చూడాలి. లోపాలు గమనిస్తే సరిచేసేలా ఉండాలి. అంతేగానీ కార్మికులపై వేధింపులు సరిగాదు.

ఫ్లెక్సీలు పెట్టించి అవమానించడం ముమ్మాటికీ పెద్ద తప్పు. ఇలాంటి చర్యలను అందరూ ఖండించాల్సిందే.మెంటార్ల వ్యవస్థను తీసుకొచ్చి మూడు నెలలు గడుస్తున్నది. అధికారుల ఫొటోలు ఎక్కడైనా పెట్టారా? కార్మికులను మాత్రమే దోషులుగా ఎందుకు చూపెడుతున్నారు? ఇలాంటి నిరంకుశ చర్యలు కార్మికుల్లో అభద్రా భావాన్ని పెంచుతాయి తప్ప ప్రయోజనం ఉండదు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు

ఏడు అభియోగాలపై ట్రంప్‌కు అభిశంసన



న్యూయార్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు, డోనాల్డ్ ట్రంప్‌ను ఫ్లోరిడా ఫెడరల్ గ్రాండ్ జూరీ అభిశంసించింది. వచ్చే మంగళవారంనాడు అభియోగాలపైన ఆయన సమాధానం నమోదు చేసేందుకు మియామీ కోర్టుకు ట్రంప్ హాజరు కావాల్సి వుంది. ఈ అభియోగాలన్నీ 2021 జనవరిలో తాను అధ్యక్ష భవనాన్ని వీడినప్పుడు తనతో తీసుకుపోయిన వేలాది అధికార పత్రాలకు, వందలాది వర్గీకరింపబడిన పత్రాలకు సంబంధించి నవి. అమెరికా నేషనల్ ఆర్కైవ్స్, రికార్డ్స్ అడ్మిని స్ట్రేషన్ తరపున డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ట్రంప్ ఆ డాక్యుమెంట్లను స్వాధీనం చేయటానికి నిరాకరించాడు.

మంగళవారందాకా ఈ అభియోగాలను బహిర్గతం చేయనప్పటికీ మీడియా వీటిని విపులంగా విశదీకరించింది. ఉద్దేశపూర్వకంగా డాక్యుమెంట్లను తీసుకుపోవటం, తప్పుడు ప్రకటనలు చేయటం, దేశ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని సేకరించటం, ఇతరులకు పంపటం, పోగొట్టటం(ఇది 1917 గూఢచర్య చట్టం కిందకు వస్తుంది)వంటి అభియోగాలు ట్రంప్‌పై మోపబడ్డాయి. వీటికి సంబంధించిన వివరాలు మంగళవారం తరువాతే బహిర్గతమౌతాయి.

ఈ అభిశంసనను ఎన్నికల ప్రక్రియలో జోక్యంగా ట్రంప్ అభివర్ణించాడు. అంతేకాకుండా ఇది పాలక పార్టీ ప్రతిపక్షం లేకుండా చేసే అప్రజాస్వామిక చర్య తప్ప మరొకటి కాదని ఆయన అన్నాడు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌లపైన విచారణ జరపటం కోసం కాంగ్రెస్‌లో పట్టుబట్టటానికి "ప్రథమ ప్రాధమ్యం" ఇవ్వాలని రిపబ్లకన్ పార్టీ ప్రతినిధులను ఆయన కోరాడు. ఒక మాజీ అధ్యక్షుడు ఇటువంటి ఫెడరల్ అభియోగాలను ఎదుర్కోవటం అమెరికా చరిత్రలోనే మొట్టమొదటిసారి. డోనాల్డ్ ట్రంప్ పైన ప్రాసిక్యూటర్లు ఈ అభియోగాలను నిరూపించగలిగితే ఆయనకు దీర్ఘ కాల కారాగార శిక్ష పడే అవకాశం ఉంటుంది. ట్రంప్ మాజీ అధ్యక్షుడే కాకుండా 2024లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున నిలుచునేందుకు పోటీపడే అభ్యర్థులలో అగ్రగణ్యుడుగా ఉన్నాడు.

అమెరికా పాలక వర్గాలలో రాజకీయ స్పర్ధలు ఒక నూతన దశకు చేరుకోవటాన్ని ఈ అభిశంసనతోపాటు అనేక సంఘటనలు సూచిస్తున్నాయి. పదవిలోవున్న ఒక అధ్యక్షుడి మీద రష్యాతో అంటకాగుతున్నాడనే విషయం మీద ఒక ప్రత్యేక విచారణాధికారిచేత విచారణ జరిపించటం, అమెరికా కాంగ్రెస్ లోని ప్రతినిధుల సభ రెండుసార్లు అధ్యక్షుడిపైన అభిశంసన తీర్మానాలను ఆమోదించటం (ఇవి సెనేట్ లో వీగిపోయాయి),అధికారంలో కొనసాగటానికి రాజ్యాంగాన్ని కూలదోసేందుకు ట్రంప్ తిరుగుబాటు చేయటంవంటి ఘటనలు జరిగాయి. డోనాల్డ్ ట్రంప్‌ను న్యాయ వ్యవస్థ ద్వారా కట్టిపడేసి, 2024 ఎన్నికల్లో ఆయనను అధికారంలోకి రాకుండా చేసేందుకు డెమొక్రాటిక్ పార్టీ, బైడెన్ పాలనాయంత్రాంగం, జాతీయ భద్రతా వ్యవస్థ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయనేది సుస్పష్టం.

2015లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ఎన్నికైనప్పటి నుంచి ఆయనకు రష్యా వ్యతిరేకత లేకపోవటంపైన డెమొక్రటిక్ పార్టీ ట్రంప్ పైన దాడి చేస్తూ వుంది. డోనాల్డ్ ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా విషయంలో నమ్మదగనివాడుగాను, ఊహకు అందనివాడుగాను, ఉక్రెయిన్ లో జరుగుతున్న యుద్ధంలో జోక్యం చేసుకోగోరుతున్నవాడుగాను అమెరికా ద్రవ్య పెట్టుబడిదారీ వర్గంలోని బలమైన శక్తులు, జాతీయ భద్రతాయంత్రాంగం భావిస్తున్నాయి.

అయితే వాస్తవంలో ట్రంప్ యుద్ధాన్ని నిజాయితీగా వ్యతిరేకించేవాడు కాదు. అమెరికాలో తాను నిర్మించదలచిన ఫాసిస్టు ఉద్యమం కోసం యుద్ధంపట్ల ప్రజలకున్న వ్యతిరేకతను వాడుకోవటానికి ట్రంప్ ఎల్లవేళలా ప్రయత్నిస్తుంటాడు.

అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాం : సౌదీ అరేబియా



రియాద్ : రష్యాతో కలిసి చమురు ఉత్పత్తిలో కోత విధించేందుకు సౌదీ అరేబియా అంగీకరిస్తే అందుకు తగిన పర్యవసానాలను ఎదుర్కోవలసి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించిన నేపథ్యంలో సౌదీ రాజు స్పందించారు.

తాము తలచుకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలమని సౌదీ రాకుమారుడు మొహమ్మద్ బిన్ సల్మాన్ బెదిరించినట్టు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. అమెరికా ఆకాంక్షకు వ్యతిరేకంగా క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిని సౌదీ అరేబియా తగ్గిస్తే సౌదీ రాజ్యంతో తమ సంబంధాలను పున్ససమీక్షించుకోవలసి ఉంటుందని బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఒకవేళ సౌదీ అరేబియాకే గనుక అమెరికా నష్టం చేస్తే తను అమెరికాతో ఎటువంటి లావాదేవీలు జరపబోనని ఎమ్‌బిఎస్‌గా పిలువబడే మొహమ్మద్ బిన్ సల్మాన్ అన్నాడు. అదే జరిగితే అమెరికాకు తీవ్ర ఆర్థిక పర్యవసానాలు ఉంటాయని ఆయన హెచ్చరించాడు. ఈ హెచ్చరిక ఒక వర్గీకరింపబడిన డాక్యుమెంట్‌లో వుంది. అయితే ఇది కమ్యూనికేషన్ల లీకేజీలో ఉన్నదా లేక అమెరికాకు పంపిన ప్రయివేటు మెస్సేజ్ అనే విషయంపట్ల స్పష్టత రాలేదు.

కార్మిక, రైతు ఐక్యత బలోపేతం

కార్మిక సంఘాలు, ఎస్‌కేఎం ఉమ్మడి సమావేశం



న్యూఢిల్లీ : దేశంలో కార్మిక, రైతుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కార్మిక, రైతు సంఘాలు పిలుపు ఇచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్త వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశం కార్మికులు, రైతుల డిమాండ్‌లపై కార్యక్రమాలు, చర్యలకు పరస్పర సంఘీభావ మద్దతును కొనసాగించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించడంతోపాటు ఆందోళనలకు మద్దతును కొనసాగించాలని పునరుద్ఘాటించింది. నోయిడాలో రైతులు, కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాన్ని, వారణాసిలో, ఇతర ప్రాంతాలలో ప్రజాస్వామిక హక్కులపై ప్రజలు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చింది. కురుక్షేత్రలో తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీచార్జ్ చేసి అరెస్టు చేయడాన్ని ఖండించింది. మహిళా మల్లయోధులకు న్యాయం జరిగేలా తమ మద్దతును పునరుద్ఘాటించింది. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్‌లో లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది.

ఎన్‌డీఏ ప్రభుత్వ వినాశకరమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సమావేశం భావించింది. వచ్చే నెలలో మరోసారి సమావేశమై డిమాండ్‌లు, ఆందోళన కార్యక్రమాల ఉమ్మడి చార్టర్‌ను రూపొందించేందుకు కార్మికులు, రైతుల ఉమ్మడి జాతీయ సదస్సును ప్రణాళిక చేయాలని నిర్ణయించింది.

పులుల సంరక్షణకు బస్సులో ఫొటో ఎగ్జిబిషన్

హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ప్రారంభించిన పీసీసీఎఫ్ ఆర్ఎం దొబ్రియాల్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్

నవతెలంగాణ- బంజారాహిల్స్



పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా టీఎస్‌ఆర్టీసీ వినూత్న కార్యక్రమనికి శ్రీకారం చుట్టింది. జీవ వైవిధ్యంలో పులుల ప్రాముఖ్యతను వివరించేందుకు ఫొటోగ్రఫీ ద్వారా 'హైదరాబాద్ ఆన్ వీల్స్' బస్సులో టైగర్ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఇండియన్ ఫొటో ఫెస్టివల్(ఐపీఎఫ్), ఐసీబీఎం-స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎక్సలెన్స్ సహకారంతో టీఎస్‌ఆర్టీసీ ఏర్పాటు చేసింది. పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఐసీబీఎం-స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎక్సలెన్స్ డీన్(అకడమిక్స్), వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ ప్రొఫెసర్ జితేందర్ గోవిందాని తీసిన పులుల ఫొటోలను టీఎస్‌ఆర్టీసీ ప్రదర్శిస్తోంది. రాకేశ్ మోహన్ డోబ్రియాల్ మాట్లాడుతూ.. పులుల సంరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించ డానికి టీఎస్‌ఆర్టీసీ బస్సులో టైగర్ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ అటవీ శాఖ కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటోందన్నారు. రెండు టైగర్ రిజర్వ్‌లలో దాదాపు 30 పులులు ఉన్నాయని చెప్పారు. పులులను కాపాడటమంటే అడవులను, వాటిలోని జీవ రాశిని, జీవవైవిధ్యాన్ని రక్షించడమేనని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. జీవ వైవిధ్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్న పులులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పులులను సంరక్షిస్తే పర్యావరణాన్ని సంరక్షించినట్టే అని చెప్పారు. ఫొటోగ్రఫీ చాలా ప్రభావవంతమైన మీడియా అన్నారు. 'ప్రాజెక్ట్ టైగర్' 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక బాధ్యతగా 'హైదరాబాద్ ఆన్ వీల్స్'లో టైగర్ ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించామని చెప్పారు. హైదరాబాద్‌లోని జనసమ్మర్థ ప్రాంతాల్లో హైదరాబాద్ ఆన్ వీల్స్ బస్సు తిరుగుతుందని, ప్రజలందరూ ఈ ఫొటో వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకరించిన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణహితం కోసం టీఎస్‌ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను అందు బాటులోకి తెస్తున్నామని చెప్పారు. వచ్చే రెండేండ్లలో హైదరాబాద్‌లో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులే నడి పేలా సంస్థ ప్లాన్ చేస్తోందని వివరించారు. హైదరాబాద్ ఆన్ వీల్స్ బస్సులో టైగర్ ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఐపీఎఫ్ వ్యవస్థాపకుడు ఆక్విన్ మాథ్యూస్ అన్నారు. కార్యక్రమంలో హైద రాబాద్ సీసీఎఫ్ సైదులు, ఐపీఎఫ్ ప్రతినిధులు తరుషా సక్సేనా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ చేప మందు అందిస్తాం..

32 లైన్ల ద్వారా చేప మందు పంపిణీకి చర్యలు

- ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

చేప మందు ప్రసాదం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ అందిస్తామని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేప ప్రసాదం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే లక్షలాది మంది ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. బత్తిన హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు ఇచ్చే చేప ప్రసాదంపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు. కరోనా కారణంగా మూడేండ్లపాటు పాటు చేప ప్రసాదం పంపిణీ చేయలేదని తెలిపారు.

తెలంగాణలోని వివిధ జిల్లాలతో పటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చారని, వారి సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలూ కల్పించిందన్నారు. అవసరమైనన్ని చేపపిల్లలను మత్స్యశాఖ సరఫరా చేసినట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బి, విద్యుత్, జలమండలి, పోలీస్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఆర్టీసీ, ఫైర్ సర్వీస్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేస్తూ ఏర్పాట్లు చేశాయన్నారు. 5 తరాల నుంచి బత్తిన సోదరులు తయారు చేస్తున్న చేప ప్రసాదానికి చాలా గుర్తింపు ఉన్నదని చెప్పారు. శుక్ర, శనివారాల్లో చేప మందును అందించనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో 1.5 లక్షల కొర్రమీను చేపలను అందుబాటులో ఉంచామని, అదనంగా మరో 75 వేల చేప పిల్లలతోపాటు.. అవసరమైతే మరిన్ని చేప పిల్లలను అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొత్తం 32 లైన్ల ద్వారా ప్రసాదం పంపిణీ చేస్తున్నామని, నాంపల్లి గ్రౌండ్ పరిసరాల్లో 700 వరకు సీసీ కెమెరాలు, దాదాపు 300 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.



ప్రయాణికుల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుందని వివరించారు. స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించినట్టు మంత్రి తెలిపారు. అగర్వాల్ సేవ సమితి, పంజాబీ సేవ సమితి, జైస్వాల్ సేవ సమితి వారు ఉచితంగా ఏర్పాటు చేసిన అన్నదానం కౌంటర్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

14 నుంచి సర్టిఫికేషన్ వెరిఫికేషన్

- రాష్ట్రవ్యాప్తంగా 18 సెంటర్లలో పరిశీలన : టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మెన్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్, తత్సమాన పోస్టు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతుందని రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వి.వి శ్రీనివాసరావు ప్రకటించారు. 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రాష్ట్రంలోని 18 కేంద్రాల్లో ఈ పరిశీలన జరుగుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఏయే తేదీలలో ఈ పరిశీలన జరుగుతుందనేది సంబంధిత అభ్యర్థుల వారి అకౌంట్లలో తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తెలపటం జరుగుతుందని ఆయన వివరించారు.

హైదరాబాద్‌కు చెందిన అభ్యర్థులు శివలాల్ పోలీసు స్టేడియంలో, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అభ్యర్థులు అక్కడి సీటీసీ గ్రౌండ్‌లో, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అభ్యర్థులు అంబర్‌పేట్ సీపీఎల్ పోలీస్ గ్రౌండ్స్‌లో, వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అభ్యర్థులు అక్కడి పోలీసు గ్రౌండ్స్‌తో పాటు ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ తదితర జిల్లాలకు చెందిన అభ్యర్థులు వాటి జిల్లా ఎస్పీ ఆఫీసు సమీపంలోని పోలీసు గ్రౌండ్‌లలో వెరిఫికేషన్లు జరిపించుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులకు తమకు కేటాయించిన తేదీల పత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని ఆ పత్రాలతో పాటు వారి చదువుకు సంబంధించిన అర్హత పత్రాల ఒరిజినల్స్‌ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, అధికారికంగా జారీ చేసిన కులధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర సంబంధిత పత్రాలను కూడా కచ్చితంగా వెంట తీసుకురావాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఉదయం 9 గంటలకే వెరిఫికేషన్ కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ తర్వాత సంబంధిత అధికారులు అభ్యర్థుల నుంచి సంతకాలు తీసుకొని దాని ధృవీకరణ పత్రాన్ని సంబంధిత అభ్యర్థికి అందజేస్తారని చెప్పారు. ఎస్సై, కానిస్టేబుల్, తత్సమాన పోస్టులకు సంబంధించి మొత్తం 1,09,606 మంది అభ్యర్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుపుతున్నట్టు ఆయన తెలిపారు.

వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

- రక్తదానాన్ని ప్రోత్సహించే చర్యలు చేపట్టాలి : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిన్నపిల్లలు, నవజాతశిశువులు, క్యాన్సర్ చివరి దశలో ఉన్న వారికి అందించే పాలియేటివ్ కేర్ ఫెసిలిటీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. అదేవిధంగా రక్తదానంపై అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. శిబిరాల నిర్వహణ ద్వారా రక్తదానాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. శుక్రవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ పనితీరుపై మంత్రి నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రులపై ప్రజల్లో పెరిగిన విశ్వాసాన్ని నిలుపుకునేలా కృషి చేయాలని కోరారు. రోగులు, వారి సహాయకులతో శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సిబ్బంది గౌరవంగా ఉండాలని, వారి మెప్పు పొందేలా సేవలందించాలని చెప్పారు. అనవసర సీ సెక్షన్ ఆపరేషన్ల సంఖ్యను తగ్గించే దిశగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. డిశ్చార్జి అయిన రోగులకు అవసరమైన మందులు ఇచ్చి పంపేలా ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. జూన్ 14న వైద్యారోగ్యశాఖ దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపుచ్చారు.

గడపగడపకు సంక్షేమం.. వెలకట్టలేని సంతోషం

- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతున్నదన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ప్రతి సంక్షేమ పథకాన్నీ, రూపకల్పనలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకునే రూపకల్పన చేస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలనే ఇప్పుడు దేశమంతా ఆచరిస్తున్నదని వివరించారు. ఈ మేరకు రాజీవ్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు.

'నీ కష్టాన్ని చూసి ఇంకెవరో నవ్వితే నవ్వనీ.. ఏం ఫరవాలేదు.
కానీ నువ్వు మాత్రం ఇంకొకరి కష్టాన్ని చూసి ఎప్పుడూ నవ్వకు' - చార్లీ చాప్లిన్

సంపాదకీయం

ఆరని 'మణిపూర్' చిచ్చు

నింగి నేలా ఏకమైన తీరు... ఎత్తైన జలపాతాలు... విశాలమైన తోటలు, చూపు తిప్పనివ్వని గడ్డిపూలు ఎటుచూసినా రమణీయత ఉట్టిపడే ప్రకృతి సోయగాల మణిపూస... మణిపూర్. ఈశాన్య భారతావనిలో సెవెన్ సిస్టర్స్‌లో ఒకటిగా ఉన్న ఈ కొండ ప్రాంత రాష్ట్రం నెల రోజులుగా రక్తమోడుతూనే ఉంది. గత మే నెల 3న రాజుకున్న హింసాగ్ని చల్లారడం లేదు. లోయలో మెజార్టీ తెగ మైతేయి గ్రూపునకు, మైనార్టీ కుకి - నాగా

ఆదివాసీ కుకి గ్రూపుపై మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తీవ్రవాద ముద్ర వేస్తే..అమిత్ షా ఏకంగా బెదిరింపులకే దిగడం ఆగ్రహంతో ఉన్నవారిని మరింత రెచ్చగొట్టడమే. ఇప్పటికైనా బెదిరింపు ధోరణలను మానుకొని విద్వేష నాటకాలకు తెరదించి చర్చల ప్రక్రియ ద్వారా శాంతి పునఃస్థాపనకు పాలకులు ఉపక్రమించాలి. డబుల్ ఇంజిన్ నినాదాల మాటున విధ్వంసకర, హింసాత్మక 'బుల్డోజర్' రాజకీయాలు సాగిస్తున్న బీజేపీ దుష్ట పన్నాగాల పట్ల దేశ ప్రజానీకం, ప్రధానంగా ఆదివాసీలు, దళితులు అప్రమత్తంగా ఉండాలి.

ఆదివాసీలకు మధ్య ఘర్షణల్లో ఇప్పటి వరకు 120మందికి పైగా చనిపోయారు. మరో 300మందికి పైగా గాయపడ్డారు. వందలాది మంది ఆచూకీ కానరావడం లేదు. 115గిరిజన గ్రామాల్లో 3000కు పైగా ఇళ్లు దగ్ధమయ్యాయి. దాదాపు 250కి పైగా చర్చిలు నేలమట్టమయ్యాయి. కోటిన్నర మంది సహాయక శిబిరాల్లో తలదాచుకున్నారు. ఇంతటి విధ్వంసానికి, హింసకు కారణమెవ్వరు? అంటే వేళ్లన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికారంలో ఉన్న బీజేపీ 'డబుల్ ఇంజిన్' వైపే చూపుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది కాబట్టి రాష్ట్రంలోనూ బీజేపీనే గెలిపించుకుంటే ప్రగతి పరుగులెడుతుందంటూ ఎన్నికల సభల్లో ఊదరగొట్టే కాషాయ నేతలు మణిపూర్ అశాంతికి ఏమని బదులిస్తారు? ఇదేనా డబుల్ ఇంజిన్ ప్రగతి?

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన సమయంలోనూ దాడులు కొనసాగాయంటే శాంతిభద్రతలు ఎంతటి ఘోరమైన స్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 2002లో గుజరాత్‌లో జరిగిన గోద్రా అనంతర మారణ హోమాన్ని ప్రస్తుత మణిపూర్ హింసాకాండ గుర్తు చేస్తోంది. నాడు గోద్రా రైలు తగలబడిందన్న పేరుతో మైనార్టీ ముస్లింలపై పెద్దఎత్తున మారణకాండ సాగింది. ప్రభుత్వ అండదండలతో సంఘ్ పరివార్ మూకలు పగ్గాలు తెగిన ఆంబోతుల్లా మైనార్టీల మానప్రాణాలను బలిగొన్నాయి. 2000 మంది పైగా ప్రాణాలు కోల్పోయారు. బిల్కిస్ బానో వంటి ప్రత్యక్ష బాధిత సాక్షులతో తడారని నెత్తుటి పుండులా గుజరాత్ మారణకాండ ఈనాటికీ కళ్ల ఎదుటే కదలాడుతోంది. మణిపూర్‌లోనూ ఇప్పుడు నడుస్తున్నది అలాంటి విధ్వంసమే.



మెజారిటీ మైతేయిలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చే ప్రక్రియపై నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో కుకి గ్రూపు ఆదివాసీలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ర్యాలీపై గుర్తు తెలియని దుండగుడు తూటాలతో విరుచుకుపడ్డాడు. దీంతో హింస రాజుకుంది. మైతేయిలకు బీజేపీ అండదండలు పుష్కలంగా ఉన్నందున... కారులో వచ్చి కాల్పులు జరిపి ఉడాయించిన ఆ దుండగులు ఎవరి పరివారమో వేరే చెప్పనవసం లేదు. మణిపూర్ లోయ నుండి క్రిస్టియన్ కుకీ-నాగా తెగలను తరిమికొట్టి మెజారిటీ మైతేయిల మెప్పుతో అధికారంలో అంటకాగాలనే దుర్బుద్ధితోనే బీజేపీ ఈ నాటకాలు ఆడుతోంది. ఇప్పటికే మైనార్టీ ఆదివాసీ తెగలను అడవుల నుంచి వెళ్లగొట్టేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం యత్నించింది. దీంతో వారిలో తీవ్ర అభద్రత నెలకొంది. ఈ హింసాకాండలో కూల్చివేసిన ఇళ్లలో అత్యధికం కుకి గ్రూపు ఆదివాసీలవే. మూడేళ్ల కిందటే సర్వే పేరిట గిరిజనుల ఇళ్లకు మార్కు చేయడం, ఇప్పుడు ఆ ఇళ్లనే నేలమట్టం చేయడం, మణిపూర్ పోలీసు శిక్షణా అకాడమీ నుంచి మైతేయిలు ఆయుధాలు ఎత్తుకెళ్తున్నా మిన్నకుండిపోవడం ఇవన్నీ... డబుల్ ఇంజిన్ విధ్వంస రచనకు దర్పణం పడతాయి. సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి వైషమ్యాలు సృష్టించి బీజేపీ ప్రమాదకరమైన మతతత్వ ఎజెండాను అమల్జేస్తోంది.

మణిపూర్ హింసాకాండపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని సర్వత్రా డిమాండ్ చేస్తుంటే... కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కనుసన్నల్లో న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తామనడం దేనికి సంకేతం? మైతేయి, కుకి గ్రూపులకు, కేంద్ర ప్రభుత్వం మధ్య కుదిరిన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (సూ) ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని అమిత్‌షా హెచ్చరించారు. ఒక వైపు మైతేయిలకు ఆయుధాలు అందుబాటులో ఉంచుతూ మరోవైపు కుకిలు ఆయుధాలు అప్పగించాల్సిందేనంటూ హెచ్చరికలు జారీ చేయడం బీజేపీ పాలకుల దుర్మార్గాన్ని ప్రతిబింబిస్తోంది. ఆదివాసీ కుకి గ్రూపుపై మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తీవ్రవాద ముద్ర వేస్తే..అమిత్ షా ఏకంగా బెదిరింపులకే దిగడం ఆగ్రహంతో ఉన్నవారిని మరింత రెచ్చగొట్టడమే. ఇప్పటికైనా బెదిరింపు ధోరణలను మానుకొని విద్వేష నాటకాలకు తెరదించి చర్చల ప్రక్రియ ద్వారా శాంతి పునఃస్థాపనకు పాలకులు ఉపక్రమించాలి. డబుల్ ఇంజిన్ నినాదాల మాటున విధ్వంసకర, హింసాత్మక 'బుల్డోజర్' రాజకీయాలు సాగిస్తున్న బీజేపీ దుష్ట పన్నాగాల పట్ల దేశ ప్రజానీకం, ప్రధానంగా ఆదివాసీలు, దళితులు అప్రమత్తంగా ఉండాలి.

వీర తెలంగాణ స్ఫూర్తిని మసకబార్చలేరు!

ఆర్. రాజేశమ్

భారతదేశ ప్రజల సామ్యవాద ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలిచిన చారిత్రక ఘట్టం వీర తెలంగాణ రైతాంగ పోరాటం. 1940, 50వ దశకాలలో సాగిన ఆ మహోన్నత చారిత్రక ఘట్టాన్ని వక్రీకరిస్తూ, ఆ ప్రజా పోరాటాన్ని రెండు మతాల మధ్య గొడవగా మతోన్మాదులు ప్రచారం చేస్తున్నారు. తాజాగా మత అస్థిత్వవాదులు అనేవారూ మరోవైపునుండి మోపై... ఆ పోరాటంలో పాల్గొన్న నాయకులు, ప్రజలకు మతపర ఆకాంక్షలను, ఇతర దురుద్దేశాలను అంటగడుతున్నారు. 'వీర తెలంగాణ'ను కించపరిచే తన ప్రాజెక్టులో భాగంగా... సీనియర్ జర్నలిస్టు డాని ఆంధ్రజ్యోతి దినపత్రికలో వరుసపెట్టి రెండు వ్యాసాలు రాశారు. గతనెల 25న ప్రచురితమైన తన రెండవ వ్యాసంలో ('సూత్రధారి ఆర్యసమాజ్, పాత్రధారి కాంగ్రెస్, కాల్బలం కమ్యూనిస్టు పార్టీ') కమ్యూనిస్టులపై, వీర తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ప్రజలపై నిరాధార నిందలని దాని కొనసాగించారు. తన వాదనలకు మద్దతుగా ఆయన తన మొదటి వ్యాసంలో ప్రస్తావించిన సాక్ష్యాలలోని డొల్లతనాన్ని ఇతర వ్యాసకర్తలు బహిర్గతపరచగా... సాక్ష్యంగా అవి

ఇతర వ్యాసకర్తలు లేవనెత్తిన ప్రశ్నలకు సరిగా సమాధానం చెప్పలేక... డివి ప్రస్తావించిన అంశాల్లోని ఆ కీలకమైన వాక్యాన్ని ఎందుకు వదిలేశారో చెప్పకోలేక.. డాని తన రెండవ వ్యాసంలో డివి ఒక్కరే కాదు.. దాశరథి రంగా చార్య సుద్దాల హనుమంతు రచనల్లోనూ సదరు మతకోణం కనపడుతుందంటూ కప్పదాటు మాటలు మాట్లాడుతున్నారు. ఇక మనమేం చెప్పగలం? అయ్యా, డాని... దాశరథి, సుద్దాల రచనలలో మీరు ఆవిష్కరించిన మతకోణం... ఏ పుస్తకంలో, ఏయే పేజీలలో ఉందో చెప్తే ఆ పుస్తకాలని సైతం ఫ్యాక్ట్ చెక్ చేసి... అక్కడ సైతం మీరు వదిలేసిన, వక్రీకరించిన వాక్యాలు ఏమైనా ఉన్నాయో, మేము వెతికి పట్టుకోగలం. దయచేసి అలా ప్రయత్నించండి, ఇది మాత్రం వృథా ప్రయాస!


పనిచేయకపోతే, మరికొన్ని ఉన్నాయంటూ సునాయాసంగా జంపింగు చేశారు.

తన తొలివ్యాసంలోని ఆరోపణలన్నీ కమ్యూనిస్టు పార్టీల నాయకుల మీదనేగానీ, పోరాటంలో పాల్గొన్న ప్రజల మీద కాదంటూ డాని చెప్పుకొచ్చారు. డాని తొలి వ్యాసంలో చేసిన ప్రధాన ఆరోపణ ఇలా సాగింది... "వీర తెలంగాణ పోరాటమే మత కారణాలతో మొదలైంది... ఇక్కడి రాజు ముస్లిం కాబట్టే హిందువులయిన నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పోరాటం మొదలెట్టారు... ముస్లింలు సంస్థాన అధిపతులుగా లేని చోట్ల కమ్యూనిస్టుల పోరాటం నడవలేదు" అసలు పోరాటమే తప్పుడు ఉద్దేశాలతో మొదలైంది, తప్పుడు ఉద్దేశాలతో కొనసాగింది అని డాని అంటున్నప్పుడు... ఆయన గారి ఆరోపణ పాల్గొన్న ప్రజల మీద కూడా చేసినట్టే కదా? వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరులైన నాలుగు వేల మంది తెలంగాణ బిడ్డల అసమాన త్యాగాలు, పక్కదారి పట్టిన లక్ష్యాల కోసం జరిగినవేనంటే.. ఆ ప్రజల త్యాగాలనూ, పాల్గొన్న వారినీ అపహాస్యం చేసినట్టే కదా? ఇంత స్పష్టంగా కనబడుతున్న సత్యానికి ముసుగు వేస్తానంటే కుదురుతుందా డాని గారు? కుల మత విభేదాలను పక్కకు పెట్టిన సామాన్య ప్రజలు.. భూమికోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం, మౌలిక సమస్యల సాధన కోసం... ఐక్యంగా ఉద్యమించారనే చారిత్రక దృష్టాంతంలో గొప్పతనం ఏమీ లేదంటూ, దారి తప్పిన లక్ష్యం కోసం సాగిందేనంటూ చేస్తున్న ప్రచారం... నేటి కాలంలో ఎవరి స్వార్థ ప్రయోజనాలకు ఉపకరిస్తుందనే సోయి దానికి లేదంటే నమ్మలేం.

ఆ రోజుల్లో తెలంగాణలో ఆర్య సమాజ్ కార్యక్షేత్రం పెద్దదంటూ డాని వేసిన అంచనా కూడా తప్పే. నాటి తెలంగాణ పరిస్థితుల గురించి అవగాహన కలిగిన వారెవరైనా... ఆర్యసమాజ్‌కు అంత సీను లేదంటారు. తనను తాను ముస్లిం సామాజిక వర్గాల ప్రతినిధిగా చెప్పుకుంటున్న డానిగారు... తన సౌలభ్యం కోసమే ఆర్యసమాజ్‌కు లేని పెద్దరికాన్ని అంటగట్టారు. హిందూ మతానికి ప్రాతనిధ్యం వహించే సంస్థ కారణంగానే విలీనం జరిగిందని, ఆర్యసమాజే విలీనానికి సూత్రధారని చెప్పుకుంటేనే... హిందూ మత రాజకీయాలకు ముస్లింలు బాధితులయ్యారంటూ సాగే ఫాల్స్ నేరేటివ్వును నడపొచ్చని ఆయన భావించి ఉండవచ్చు. హైదరాబాద్ సంస్థాన విలీనానికి సూత్రధారి ఆర్యసమాజ్, పాత్రధారి కాంగ్రెస్ కాగా... కాల్బలంగా భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేసిందని డానీ ఈ వ్యాసంలో తేల్చేసారు. వీర తెలంగాణ రైతాంగ పోరాటానికి సారథ్యం వహించింది కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే. నాటి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడైన స్వామి రామానంద తీర్థ ఢిల్లీకి వెళ్లి మహాత్మా గాంధీతో సమావేశమై, నిజాం రాజు ఆగడాలను వివరించి హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలకు అండగా కాంగ్రెస్ నిలబడాలని కోరినప్పుడు... "మన పోరాటం విదేశీ బ్రిటిషర్లపైననే, స్వదేశీ రాజు నిజాంకు వ్యతిరేకంగా ఎలాంటి ఉద్యమాలు చేయకూడదు" అంటూ ఆయన స్వామి రామానంద తీర్థను మందలించి ఆదేశాలు జారీ చేశాడు. భారత జాతిపితనే తెలంగాణ బిడ్డల గోడును వినడానికి నిరాకరించి... నిజాం రాజుకు మద్దతుగా నిలిచిన ఆ నేపథ్యంలో... అరిగోసల పాలవుతున్న తెలంగాణ బిడ్డలకు అండగా, ఆలంబనగా నిలిచిన ఏకైక శక్తి నాటి కమ్యూనిస్టు పార్టీయే. కాంగ్రెస్ పార్టీతో పాటు, కొన్ని ప్రాంతాలలో కార్యకలాపాలు సాగిస్తున్న ఆర్యసమాజ్ సైతం... దొరలపక్షం వహించి, విలీనానికి మద్దతుగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే. అయితే తెలంగాణ మట్టి మనుషుల తరపున నిలబడి, దొరలపై, దొరలకు పెద్దన్న నిజాంపై పోరాటం చేసిన కమ్యూనిస్టు పార్టీ కూడా... విలీనం కోసం పనిచేసిందనడం చరిత్రను గుర్తించ నిరాకరించడమే. రావి నారాయణరెడ్డి లాంటి మితవాదులు పోరాట విరమణ చేయాలంటూ పట్టుబట్టినా... తెలంగాణ బిడ్డలు పోరాడి సాధించుకున్న ఫలాలు వారికే దక్కాలంటే ఏ తోవ తొక్కాలనేది... కమ్యూనిస్టులు తమ కమిటీలో ప్రజాస్వామికంగా చర్చించి నిర్ణయించుకున్నారు.

స్వతంత్ర భారతంలో... ఢిల్లీ పీఠమెక్కిన కాంగ్రెస్ పెద్దలు... భూస్వాములు, పెట్టుబడిదారుల పక్షం వహించడాన్ని తెలంగాణ ప్రజలు గమనించారు. పక్కనున్న ఆంధ్ర ప్రాంతంలో (నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం) పాలన చేస్తున్న టంగుటూరి ప్రకాశం సర్కారు... "పబ్లిక్ సేఫ్టీ ఆర్డినెన్స్" పేరుతో రైతు ఉద్యమాలను తీవ్రంగా అణచివేయడాన్ని, భూస్వాముల కొమ్ము కాయడాన్నీ చూసిన తెలంగాణ ప్రజలు... కాంగ్రెసుపార్టీ ఎవరిపక్షమో అర్థం చేసుకున్నారు. మరోవైపు తెలంగాణలోని భూస్వాముల ప్రతినిధులు... కొండా వెంకటరంగారెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి మొదలైనవారు ఢిల్లీకి చేరి తెలంగాణ బిడ్డలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. "తెలంగాణలో నెలకొన్న పరిస్థితి గురించి కాంగ్రెస్ నాయకుల నివేదిక మాకందింది. భూస్వాములపై జరుగుతున్న దాడులను మేం ఒప్పుకోము. త్వరలోనే తగు చర్య తీసుకుంటాం' అని ఢిల్లీలో హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తప్పనిసరై... పటేల్ సైన్యాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగించాలని కమ్యునిస్టులు నిర్ణయించారు. పోరాడి సాధించుకున్న భూములను వదిలేది లేదంటూ తెగించిన తెలంగాణ బిడ్డలూ సై అన్నారు.

విలీనానికి కాల్బలంగా కాదు, నిజానికి నాటి కమ్యూనిస్టు పార్టీ కష్టజీవుల ఐక్య ప్రతిఘటనా శక్తిగా పనిచేసింది. డాని వక్రీకరించినట్టుగా కమ్యూనిస్టులు విలీనానికి సహకరించే వారే అయితే... 1948 సెప్టెంబర్ 17ననే పోరాట విరమణ చేసి ఉండేవారు. అలా కాకుండా... ఆ తర్వాత మరో మూడేండ్ల పాటు కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ బిడ్డల పోరాటం కొనసాగింది. తెలంగాణ దొరల తరపున రంగ ప్రవేశం చేసిన నెహ్రూ సైన్యాల సాధనా సంపత్తుల ముందు తమ బలం సరిపోవట్లేదని నిర్ణయించుకున్న తర్వాత... తప్పనిసరి పరిస్థితుల్లోనే 1951 అక్టోబర్ 21న పోరాట విరమణ జరిగింది. తమ బలం సరిపోక, అమాయక




ప్రజల త్యాగాలను నిలువరించడానికి పోరాట విరమణ చేస్తే... శత్రువుకు సహకరించినట్టు ఎలా అవుతుందో డానీ తేల్చాలి. "నెహ్రూ ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యలో 3500మంది కమ్యూనిస్టు కార్యకర్తలు చనిపోయారు" అంటూ డానీ స్వయంగా అంగీకరించాక... ఇక విలీనానికి కమ్యూనిస్టు పార్టీ కాల్బలంగా పనిచేసిందనే ఆరోపణ అసంబద్ధమే కదా? డాని తరహా తప్పుడు నిర్ధారణలు ప్రజాపక్షం వహించే వారి నుండి వస్తాయో... పాలకులకు వత్తాసు పలికే వారి నుండి వస్తాయో... ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. 1984 ఢిల్లీ అల్లర్ల తరువాత మైనారిటీ సమూహాలు తమ భావోద్వేగాలను వ్యక్తం చేసే దశ ఆరంభం అయిందని తీర్మానిస్తున్న డాని... 1948లలోనే షోయబుల్లాఖాన్, మఖ్దూమ్ మొహియుద్దీన్లు వారి వెంట నడిచిన వారూ... మతం పేరుతో తన నియంతృత్వాన్ని కొనసాగించదలచుకున్న నిజాం ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన వైనాన్ని... "అవ్యక్త సందేశం" గానే కొట్టివేయదలుచుకున్నారా? అవి ముస్లిం సమాజపు గొంతుకలు కావని ఎలా నిర్ధారిస్తారు? శ్రమజీవుల ఐక్యతకు మద్దతుగా నిలిచేది అస్తిత్వం కాదు గానీ... ఎవరికి వారు విడిపోయి, దోపిడీదారుల పని ఆసాన్ చేసేదే అస్తిత్వమనే డాని విశ్లేషణ హేతు విరుద్ధమే.

"వీర తెలంగాణ పోరాటం రెండు జిల్లాల్లో మినహా మిగిలిన జిల్లాల్లో జరగలేదని ఇతర వ్యాసకర్తలు ఏదో విధంగా ప్రస్తావించారు" అంటూ డాని అతిసులువుగా అబద్ధమాడేశారు. డివి పుస్తకంలోని కొన్ని వాక్యాలను డాని... తన సౌలభ్యం కోసం వదిలేసిన వైనాన్ని, డివి మాటలను వక్రీకరించిన విధానాన్ని మాత్రమే ఆ వ్యాసకర్తలు ప్రస్తావించారు. డివి తన పుస్తకంలో చేసుకున్న ఆత్మవిమర్శలో మత కోణం కూడ ఉన్నది అంటూ మరోమారు పాత వాదననే ముందుకు తీసుకొస్తున్నారు డానీ. నిజానికి డివి రచనలో మత కోణాన్ని సమర్థించే రీతిలో ఎలాంటి మాటలూ లేవని.. డివి మనసులోలేని మతకోణాన్ని డానీ కొత్తగా ఆవిష్కరించారని ఈ వ్యాసకర్త తన ప్రతిస్పందనలో నేడు వివరించాడు. కమ్యూనిస్టు పార్టీ ఇతర సంస్థానాల్లో ఉద్యమాలు చేపట్టకపోవడానికి మతకోణమే కారణం అన్న రీతిలో డివి ఎక్కడా రాయలేదు. మిగతా సంస్థానాల్లోని ప్రజల్ని సమీకరించడంలో పార్టీ విఫలమైందని డివి రాస్తే... "మిగతా చోట్ల అధినేతలు హిందువులే కాబట్టి..." అనే వక్రీకరణ డానీ జతపరిచారంటూ ఈ వ్యాసకర్త పేర్కొన్నాడు. అంతే కాదు, డానీ ఉటంకించిన మాటల తర్వాతి వాక్యంలోనే డివి మరొక కీలక అంశాన్ని కూడా జోడించారని.. డానీ తన సౌలభ్యం కోసం ఆ అంశాన్ని మాత్రం వదిలేశారన్న సత్యాన్ని సైతం ఎత్తి చూపడం జరిగింది. "తెలంగాణలోని ఇతర జిల్లాల్లోనూ పార్టీ సరిగ్గా కృషి చేయలేదు" అని డివి... ఓ రెండు వాక్యాల తర్వాత, అదే పేజీలోనే రాసినప్పుడు.. రాజు ముస్లిం అయిన కారణంగానే కమ్యునిస్టులు తెలంగాణలో పోరాటాలు నిర్వహించారనే అర్థం ఎలా వస్తుంది?

ఇతర వ్యాసకర్తలు లెవనెత్తిన ప్రశ్నలకు సరిగా సమాధానం చెప్పలేక... డివి ప్రస్తావించిన అంశాల్లోని ఆ కీలకమైన వాక్యాన్ని ఎందుకు వదిలేశారో చెప్పుకోలేక.. డాని తన రెండవ వ్యాసంలో డివి ఒక్కరే కాదు.. దాశరథి రంగా చార్య, సుద్దాల హనుమంతు రచనల్లోనూ సదరు మతకోణం కనపడుతుందంటూ కప్పదాటు మాటలు మాట్లాడుతున్నారు. ఇక మనమేం చెప్పగలం? అయ్యా, డాని... దాశరథి, సుద్దాల రచనలలో మీరు ఆవిష్కరించిన మతకోణం... ఏ పుస్తకంలో, ఏయే పేజీలలో ఉందో చెప్తే ఆ పుస్తకాలని సైతం ఫ్యాక్ట్ చెక్ చేసి... అక్కడ సైతం మీరు వదిలేసిన, వక్రీకరించిన వాక్యాలు ఏమైనా ఉన్నాయో, మేము వెతికి పట్టుకోగలం. దయచేసి అలా ప్రయత్నించండి, ఇది మాత్రం వృథా ప్రయాస!

- కన్వీనర్, సామాజిక న్యాయవేదిక
సెల్: 9440443183



వివాదాస్పదమవుతున్న 'ఎన్సీఈఆర్టీ' తీరు

రసాయనశాస్త్ర విద్యాభ్యాసానికి పునాది వంటి ఆవర్తన పట్టిక పాఠ్యాంశంను పదవ తరగతి సిలబస్ నుంచి తొలగించడం వల్ల ఎన్సీఈఆర్టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) తీరు మరోసారి వివాదాస్పదమైంది. ఈ మధ్యనే జీవ పరిణామ సిద్ధాంతంలో ముఖ్యమైన డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం వల్ల ఎన్సీఈఆర్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడంలో డార్విన్ సిద్ధాంతం, ఆవర్తన పట్టిక పాఠ్యాంశాలు చాలా కీలకమైనవి. రాజ్యాంగంలోని 51ఏ(హెచ్) భారతదేశంలోని ప్రజల్లో మానవత్వం, శాస్త్రీయ వైఖరులు, ప్రశ్నించే తత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్దేశించింది. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్సీఈఆర్టీ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. జూన్ 6, 1961లో స్వయం ప్రతిపత్తితో ఏర్పాటు చేసిన ఎన్సీఈఆర్టీ రాజ్యాంగ మౌలిక లక్ష్యానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురావడంలో, నూతన పరిశోధనలు ప్రోత్సహించడంలో విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో సలహాలు, సూచనలివ్వడానికి ఏర్పాటు చేసిన సంస్థ.విద్యా వ్యవస్థలో నూతన ఒరవడులను రాబోయే తరాలకు అందించడం, ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధనా రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం పాఠ్యప్రణాళిక రూప కల్పన ఆధునిక అవసరాలు అవసరాలకు అనుగుణంగా రూపొందించడం, ఉపాధ్యాయ శిక్షణలు ఇవ్వడం కోసం ఏర్పాటు చేసింది.

ఎన్సీఈఆర్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీలో అధ్యక్షులతోపాటు డైరెక్టర్లు ఉంటారు. అధ్యక్ష హోదాలో కేంద్ర విద్యాశాఖ మంత్రి, డైరెక్టర్ల హోదాలో వివిధ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్, విద్యావేత్తలు ఉంటారు. రాజ్యాంగ మౌలిక లక్ష్య సాధన కోసం సదుద్దేశంతో ఏర్పాటు చేస్తే ఎన్సీఈఆర్టీ తీసుకునే నిర్ణయాల్లో కేంద్రం పెత్తనానికి నిదర్శనంగా మారాయి. ఇది భారత సమాఖ్య స్ఫూర్తికి అత్యంత విరుద్ధం.అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పార్టీల భావజాలాలకు అనుగుణంగా ఎన్సీఈఆర్టీ నిర్ణయాలు తీసుకొని వాటిని రాష్ట్రాలపై, దేశ ప్రజలందరిపై బలవంతంగా రుద్దుతున్నారు. ఇలాంటి చర్యల్లో భాగమే ఈ మధ్యకాలంలో ఎన్సీఈఆర్టీ తీసుకున్న నిర్ణయాలు డార్విన్ సిద్ధాంతం, ఆవర్తన పట్టిక పాఠ్యాంశం తొలగింపు, ప్రజాస్వామ్యం పాఠ్యాంశం, రాజకీయ పార్టీల అంశం తొలగింపు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని ఎన్సీఈఆర్టీ చెబుతున్నప్పటికీ రాజ్యాంగంలోని మౌలిక లక్ష్యాలకు విరుద్ధంగా ఈ నిర్ణయాలు ఉన్నట్లు స్పష్టమవుతున్నది.

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో భావి భారత పౌరులకు ప్రజాస్వామ్య భావాలు, ప్రజా ఉద్యమాలు పోరాటాలు వంటి చైతన్య పూరిత పాఠ్యాంశాలను పాలకులు కావాలనే దూరం చేస్తున్నారు. గతంలో మొఘలుల చరిత్ర, నవాబులు, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, గాంధీ హత్యానంతరం ఆరెస్సెస్ నిషేధం తొలగించారు. విద్యార్థులపై భారం తగ్గించటం కాదు జాతీయ విద్యా విధానం2020, నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్2023 అమలులో భాగమే ఈ పాఠ్యాంశాల తొలగింపు అని చాలామంది విద్యా నిపుణులు చెబుతున్నారు. కేంద్ర పాలకుల భావజాలానికి అనుగుణంగా లేవనే తొలగిస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తున్నది. ఎన్సీఈఆర్టీ వ్యవహరిస్తున్న తీరుపై మేధావులు కవులు కళాకారులు శాస్త్రవేత్తలు ఉపాధ్యాయులు ప్రజాస్వామ్య వాదులు తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని ఏ మౌలిక లక్ష్యాల సాధన కోసం 62 ఎండ్ల కింద ఏర్పాటు చేసిన ఎన్సీఈఆర్టీ ఆ లక్ష్య సాధనకు మాత్రమే కృషి చేయాలి కానీ రాజకీయ పార్టీల భావజాలాలకు అనుగుణంగా పని చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. పాఠ్యాంశాలను ఎత్తేసి భవిష్యత్తు భారతావని నిర్మాణంలో రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు విస్మరించే చర్యలు ఎంత మాత్రం సరికాదు. దీనికి ఎన్సీఈఆర్టీ, దాన్ని నడిపించే కమిటీ, కేంద్రమే బాధ్యత వహించాలి.

- పాకాల శంకర్ గౌడ్, 9848377734



కలివిడే దారి

ఎద్దులు విడిపోవడం
హద్దులు గీసుకోవడం
విడి విడిగా బతకడం
పడిపోయి ఏడ్వడం
దీర్ఘకాలం చెల్లింది

పులినోటబడి చావడం
ఉనికి ప్రశ్నార్థకమవడం
ఖర్మపై ప్రశ్న మొలవడం
పులి ఎత్తేనని తెలవడం
తోనే...తెలివిడి పెరిగింది
మళ్ళీ కలివిడి మిగిలింది

పులి రాజ్యమైన ఆ వేట
పులులకిక కష్టమైందట

ఎద్దుల శృంగారం ఆటకు
కొత్తగా ఆవుల తోలారట
అన్నీ ఒకటై నిలిచాయట

ఊపిరాడని పులులు మారి
ఎద్దులతో మాట కలిపాయి
ఇందులో మర్మం ఏంటంటూ
ఆవులెద్దులు చర్చ చేశాయి
విడదీసి పడగొట్టే పులులు
ఆటలిక చెల్లవని తేల్చాయి

ఆనాటి గుణపాఠం ఇప్పడిక
మనిషికొక పాఠంగా మారింది
విడివిడి పోరాటాలు చాలవని
కలివిడి పోరుబాట పట్టారనేది
రైతు పోరుబాటలో తేటమైంది
రెజ్లర్ల తిరుగుబాటతో స్పష్టమైంది

- ఉన్నం వెంకటేశ్వర్లు

అడుగడుగునా మీడియాపై అణచివేత



బి. బసవపున్నయ్య
9490099108


మీడియా అంటే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి. ఫోర్త్ ఎస్టేట్. రాజ్యాంగం కల్పించిన హక్కు, బాధ్యత కూడా. అయితే ఆ పాత్రను పోషించడానికి వీలైన వాతావరణం ప్రస్తుతం దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ కనిపించడం లేదు. అది రోజురోజుకీ తగ్గిపోతున్నది. రానురానూ ప్రభుత్వాలకు, మీడియాకు మధ్య దూరం పెరుగుతున్నది. కాదు.. కాదు కావాలనే పెంచుతున్నారు. ప్రభుత్వం గానీ, సమాజం గానీ మీడియాను అలక్ష్యం చేసినా, నిర్లక్ష్యం ప్రదర్శించినా అంతిమంగా నష్టపోయేది ప్రజలు, ప్రభుత్వాలే అనే సంగతిని గుర్తించాలి. దాన్ని అనుమతించకూడదు. కొన్నేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీడియాను టార్గెట్ చేస్తున్నాయి. పక్కలో బల్లెంగా పరిగణిస్తున్నాయి. ప్రజా సమస్యలను సమాజంతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడాన్ని సహించలేక పోతున్నాయి. యాజమాన్యాలను లోబరుచుకుంటున్నాయి. జర్నలిస్టులు, ఉద్యోగులు, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. కనీస వేతనాలు ఎండ్లతరబడి ఎండమావిగానే మిగిలాయి. ప్రజల కోసమే పనిచేసిన ఎన్డీటీవీ లాంటి ఛానళ్లు, న్యూస్‌క్లిక్, మింట్ తదితర వెబ్‌పోర్టర్లపై ఐటీ దాడులకు పాల్పడుతున్నాయి. కేసులు పెడుతున్నాయి. జర్నలిస్టుల్లో అభద్రతాభావాన్ని మరింత పెంచుతున్నాయి. ఇది ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదు. రాజ్యాంగంలోని కీలక వ్యవస్థల్లో నాలుగో స్తంభమే మీడియా. ప్రత్యేకంగా ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పౌరులకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. దాన్నే భావ ప్రకటనాస్వేచ్ఛ అంటున్నాం. అలాగే పత్రికాస్వేచ్ఛగా, మీడియా స్వేచ్ఛగా భావిస్తున్నాం. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మాదిరిగానే మీడియా కూడా ఒకటి. వ్యాపార వేత్తలు, పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు ఈ రంగంలోకి ప్రవేశించి లాభాలను పోగేసుకుంటున్నాయి. పెట్టుబడి మూలంగా మీడియా విస్తృతి పెరిగింది. కాగా అందులో కీలకభూమిక పోషిస్తున్న జర్నలిస్టులకు మాత్రం అన్యాయమే జరుగుతున్నది. నిత్యం అష్టకష్టాలు పడుతున్నారు. సహజంగానే జర్నలిస్టులు, మీడియా అనుదినం... జనస్వరంగా, ప్రతి అక్షరం ప్రజలపక్షాన రాయాలి. ప్రసారం చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని పాలకుల డొల్లతనాన్ని బయటపెట్టాలి. సమాజంలో 90శాతంగా ఉన్న పేదలు, అణగారిన తరగతులకు అండగా ఉండటం 'కలం' కార్మికుల ప్రాథమిక విధి. మొత్తంగా బాధితుల పక్షానే మీడియా నిలబడాలి. వారికోసమే పనిచేయాలి. అందుకు భిన్నంగా గత తొమ్మిదేండ్లుగా దేశంలో, రాష్ట్రంలో విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి. బాధితుల సమస్యలను రాసే, ప్రసారం చేసే ప్రజామీడియా నేడు తగ్గిపోతున్నది. అందుకు పాలకులే ప్రధాన కారణం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం మీడియాపై గుర్రుగా ఉన్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. మేం



చెప్పిందే రాయాలి..మా మాటే వేదం అన్న తరహాలో వ్యవహరిస్తున్నాయి. వ్యతిరేకంగా రాసిన ఎంతో మంది జర్నలిస్టులు, రచయితలను అంతమొందించే పనిలో అసాంఘిక శక్తులు ఉంటే, వాటికే ప్రభుత్వాలు వత్తాసు పలుకుతుండటం గమనార్హం. గౌరి లంకేశ్, కాల్బుర్గీ, దభోల్కర్ , పన్సారే తదితర జర్నలిస్టులు, రచయితల కిరాతక హత్యలే ఇందుకు సాక్ష్యం. పత్రికాస్వేచ్ఛను అడగడుగునా అన్ని రకాలుగా అణచి వేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మీడియా పరిమితులను ఎదుర్కొంటున్నది. తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నది. దాని స్వేచ్ఛకు సంకెళ్లు వేసే ప్రయత్నాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంతమాత్రం క్షమించరానిది. సహించకూడనిది కూడా. అనుకూల మీడియాకే వాణిజ్య ప్రకటనలు ఇస్తూ, ప్రజల పక్షాన వార్తలు రాసే, ప్రసారం చేసే పత్రికలు, ఛానళ్లకు మాత్రం నిరాకరిస్తున్నాయి. వీటిలోనూ వేలాది మంది జర్నలిస్టులు, ఉద్యోగులు పనిచేస్తున్నారనే సంగతిని ప్రభు త్వాలు విస్మరిస్తున్నాయి. తద్వారా సంబంధిత జర్నలిస్టుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. తెలిసే ఇలా చేస్తే, ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదు. ఇదిలావుంటే, రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో వృత్తిపరమైన అడ్డంకులు సైతం ఎన్నో ఉన్నాయి. తెలంగాణ వచ్చిన తరువాత రకరకాల కారణాలతో దాదాపు 350 మందికిపైగా జర్నలిస్టులు చనిపోయి నట్టు అంచనా. కాగా, గుర్తింపు కోసం ఇచ్చిన కార్డులు కూడా నేడు చెల్లకుండాపోతున్నాయి. అనధికారిక ఆంక్షల పేరుతో ప్రభుత్వ కార్యాలయాల్లోకి రాకుండా అడ్డుకునే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ కొత్త సచివాలయం

రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో వృత్తిపరమైన అడ్డంకులు సైతం ఎన్నో ఉన్నాయి. తెలంగాణ వచ్చిన తరువాత రకరకాల కారణాలతో దాదాపు 350 మందికిపైగా జర్నలిస్టులు చనిపోయినట్టు అంచనా. కాగా, గుర్తింపు కోసం ఇచ్చిన కార్డులు కూడా నేడు చెల్లకుండాపోతున్నాయి. అనధికారిక ఆంక్షల పేరుతో ప్రభుత్వ కార్యాలయాల్లోకి రాకుండా అడ్డుకునే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ కొత్త సచివాలయంలోనూ అదే పరిస్థితి.

లోనూ అదే పరిస్థితి. ఆధార్‌కార్డు చూపాలంటున్నది. సమాచారాన్ని గుప్పిట్లో బిగిస్తున్నది. తమకు అవసరమనుకున్నప్పుడు లీక్‌లు ఇచ్చే సాంప్రదాయం తీసుకొచ్చింది. కరోనా లాక్‌డౌన్ జర్నలిస్టులు, మీడియా కష్టాలు మరింత పెంచింది. సమాజం స్థితిగతుల నిత్యం వార్తలు రాసే జర్నలిస్టులే అనేక కష్టాలతో కొట్టుమిట్టాడుతుండటం ఆందోళకరనం. ఆవేదనాభరితం. మీడియా ప్రజల కోసం పనిచేయాలన్నా, వాస్తవాలు రాయాలన్నా ప్రభుత్వాలు సహకరించాల్సిందే. లేదంటే ఇంతకుముందే చెప్పుకున్నట్టు తొలుత ప్రజలు, అంతిమంగా ప్రభుత్వానికే నష్టం.



భార్యాభర్తల మధ్య ఉండే అనురాగం ప్రేమ కాదా? తల్లి కొడుకుపై, తండ్రి కూతురుపై చూపించే ఆప్యాయత ప్రేమ కాదా? కానీ ప్రేమ అంటే కేవలం ఇద్దరు ప్రేమికుల మధ్య ఉండేదే అనుకుంటున్నారు నేటి యువత. ప్రేమకు అసలైన నిర్వచనం అర్థం చేసుకోలేక తప్పటడుగు వేస్తున్నారు. అలాంటి సమస్యతోనే ఈ వారం ఐద్వా అదాలత్‌కు వచ్చింది స్నేహ. మరి ఆమె సమస్యకు పరిష్కారం దొరికిందో లేదో మీరే చదవండి...

అమ్మలాంటి అత్తమ్మతో ఇలానా..!

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

స్నేహకు 20 ఏండ్లు ఉన్నప్పుడు రాహుల్‌తో పెండ్లి జరిగింది. ఆమెది చిన్న కుటుంబం. రాహుల్‌ది పెద్ద కుటుంబం. బంధువులందరూ వాళ్ళ ఇంటి చుట్టుపక్కలే ఉంటారు. రాహుల్ పెండ్లయిన తొలిరోజు 'మా బంధువులందరినీ సొంత వారిలా చూసుకోవాలి, ఎవరైనా ఏమైనా అన్నా తప్పుగా అనుకోకుండా సర్దుకుపోవాలి. మన వల్ల ఈ కుటుంబం ఎప్పుడూ విడిపోకూడదు. అందరిని కలిపి ఉంచడానికి ప్రయత్నం చేస్తానని నాకు మాట ఇవ్వు' అని అడిగాడు. ఆమె కూడా సంతోషంగా మాట ఇచ్చింది. అలాగే నడుచుకునేది. ఆ కుటుంబంలో మొత్తం 10 మంది ఉంటారు. ఆడపడుచు ఇంటి పక్కనే ఉంటుంది. ఆమెకు నలుగురు పిల్లలు. వాళ్ళందరూ ఎప్పుడూ ఇక్కడే ఉండేవారు.

ఆడపడుచు కొడుకు అర్జున్. స్నేహ కాపురానికి వచ్చినపుడు అతని వయసు పదేండ్లు. అర్జున్‌కు స్నేహంటే ప్రాణం. వాళ్ళ అమ్మ కంటే కూడా స్నేహతోనే ఎక్కువ అనుబంధం. ప్రతి చిన్న విషయం ఆమెతోనే పంచుకునేవాడు. వాళ్ళ అమ్మ పిల్లలతో ఎక్కువ సమయం గడిపేది కాదు. స్నేహ మాత్రం అతని మంచీ చెడు అన్నీ చెబుతుండేది. అర్జున్ ఇంటర్‌కి వచ్చాడు. స్నేహతో కలిసి పండుగలకి వాళ్ళ అమ్మ ఇంటికి వెళుతుండేవాడు. కుటుంబ సభ్యులు కూడా ఏమీ అనేవారు కాదు. స్నేహ అర్జున్‌ను చిన్న పిల్లవాడిగానే చూసేది. అలాగే మాట్లాడేది. షాపింగ్‌కి వెళ్ళినపుడు అతని కోసం ఏదో ఒకటి తెచ్చేది. కానీ అర్జున్ ప్రవర్తనలో మెల్లిమెల్లిగా మార్పు వచ్చింది. స్నేహతో ఎక్కువ సమయం గడిపేది. పైగా ఆమెతో 'ఇతరులతో ఎక్కువగా మాట్లాడవద్దు. నాతోనే మాట్లాడాలి' అనే వాడు. ఎవరితోనైనా మాట్లాడితే గొడవ చేసేసేవాడు. మొదట్లో స్నేహ ఇవేవీ పెద్దగా పట్టించుకోలేదు.

'నీవు నాకు మాత్రమే కావాలి. నేనెందుకు మీ తర్వాత పుట్టానో. మీకంటే ఒక రోజు పెద్దవాడినైనా బాగుండేది. మామ స్థానంలో నేను ఉంటే ఎంత బాగుండేదో. నాకు చూస్తే జెలసీగా అనిపిస్తుంది. అత్తమ్మ నీవు ఎందుకు నాతో అలా ఉండవు. మామతో ఎలాగైతే ఉంటావో నాతో కూడా అలాగే ఉండొచ్చు కదా! నన్ను అలా చూసుకునేవారు ఎవరూ లేరు. మీరు నా జీవితంలోని వచ్చిన తర్వాతే కొంచెం సంతోషంగా ఉంటున్నాను' అనేవాడు.

> 'అమ్మాయిలు, అబ్బాయిల మధ్య కలిగే ఆకర్షణ మాత్రమే ప్రేమ కాదు, తల్లి పిల్లలపై చూపే ఆప్యాయతను కూడా ప్రేమే అంటారు. నేను నీపై చూపుతున్నది ఒక తల్లి కొడుకుపై, ఒక అక్క తమ్ముడిపై చూపే ప్రేమ లాంటిదే తప్ప ఇంకొకటి కాదు' అంటూ ఎంత చెప్పినా అర్థం చేసుకోడు.



ఇలాంటి విషయాలు విని కూడా స్నేహ అతన్ని ఏమీ అనేది కాదు. 'నేను నీకు అమ్మ తర్వాత అమ్మలా ఉంటాను. నీకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటాను, అది నా బాధ్యత' అని ఓదార్చేది. అర్జున్ చిన్నగా ఉన్నప్పుడు వాళ్ళ ఇంట్లో గొడవ జరిగి తండ్రి అతన్ని కోపంతో ఇంట్లో నుండి పంపించేశాడు. అప్పటి నుండి అర్జున్, స్నేహ వాళ్ళింట్లోనే ఉంటున్నాడు. అందుకే అర్జున్ ఏమన్నా స్నేహ పెద్దగా పట్టించుకోదు.

వాళ్ళ కాలేజీలో జరిగిన ప్రతి సంఘటన స్నేహకు చెప్పేవాడు. మెల్లమెల్లగా కాలేజీలో అబ్బాయిలు, అమ్మాయిల మధ్య జరిగే సంఘటనలు కూడా చెప్పడం మొదలుపెట్టాడు. బయటకు చెప్పకూడని విషయాలు కూడా చెబుతుండేవాడు. 'నేను మీ అత్తమ్మను, ఎందుకురా ఇలాంటి విషయాలు నాకు చెబుతావు' అన్నా వినడు. రాను రాను అతని మాటల్లో చాలా మార్పు వచ్చింది. అది గుర్తించిన స్నేహ 'అమ్మాయిలు, అబ్బాయిల మధ్య కలిగే ఆకర్షణ మాత్రమే ప్రేమ కాదు, తల్లి పిల్లలపై చూపే ఆప్యాయతను కూడా ప్రేమే అంటారు. నేను నీపై చూపుతున్నది ఒక తల్లి కొడుకుపై, ఒక అక్క తమ్ముడిపై చూపే ప్రేమ లాంటిదే తప్ప ఇంకొకటి కాదు' అంటూ ఎంత చెప్పినా అర్థం చేసుకోడు.

అర్జున్‌కి 26 ఏండ్లు వచ్చినా స్నేహపై అలాంటి ఆలోచనలతోనే ఉన్నాడు. దాంతో స్నేహ 'నీవు మీ ఇంటికి వెళ్ళిపో. ఇక్కడే ఉంటే ఇలాంటి ఆలోచనలే వస్తాయి' అని అర్జున్‌ను వాళ్ళ ఇంటికి పంపించింది. అప్పటి నుండి రెండేండ్లు స్నేహతో మాట్లాడలేదు. అర్జన్ వాళ్ళ నాన్న చనిపోయారు. అప్పటినుండి మళ్ళీ మాట్లాడేవాడు. అర్జున్‌లో మార్పు వచ్చిందనుకుంది స్నేహ. అతను కూడా 'అత్తమ్మ మీరు దూరంగా ఉంటే మీపై నాకు ప్రేమ ఇంకా ఎక్కువయింది. మీపై గౌరవం కూడా పెరిగింది. నేను మిమ్మల్ని ఇబ్బంది పెట్టినా నన్ను అసహ్యించుకోలేదు. పైగా నాకు ఎంతో ఓపికతో నచ్చజెప్పారు. గతంలో జరిగిన విషయాలన్నీ మర్చిపోదాం' అన్నాడు.


అర్జున్ ఒకమ్మాయిని ప్రేమించాడు. ఫోన్లో గంటల తరబడి మాట్లాడుకునేవారు. ఇద్దరూ పెండ్లి చేసుకోవాలనుకున్నాడు. కానీ అతను మాత్రం 'అత్తమ్మ మిమ్మల్ని వరావంను చూసినా, మీతో మాట్లాడినా నాకు మంచి ఫీలింగ్ వస్తుంది. కానీ నేను పెండ్లి చేసుకో వాలనుకునే అమ్మాయిని చూసినా, తాకినా అలాంటి ఫీలింగ్ రావడం లేదు. పెండ్లి చేసుకుంటే ఆమెకు అన్యాయం చేసిన వాడినవుతానేమో' అనడం మొదలుపెట్టాడు.

'మీ గురించి అలా ఆలోచించకూడదని ఎంత అనుకున్నా నా వల్ల కావడం లేదు' అనేవాడు. ఇలాంటి పరిస్థితుల్లో స్నేహ కు ఏం చేయాలో అర్థం కాలేదు. అర్జున్ ఆలోచనలు ఎలా మార్చాలో తెలియక ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది. ఆమె సమస్య మొత్తం విన్న సభ్యులు అర్జున్‌కు ఫోన్ చేసి పిలిపించి 'నువ్వు ఆలోచించే విధానం తప్పు. నీ వల్ల మీ అత్తమ్మ చాలా బాధపడుతుంది. ఆమె నిన్ను ఓ కొడుకులా, తమ్ముడిలా భావించింది. నీకు నీ ఇంట్లో అందని తల్లి ప్రేమను తను పంచింది. నువ్వు కూడా అలాగే భావించాలి తప్ప, వేరే విధంగా ఆలోచించడం సరికాదు. ఇలా మీ అత్తమ్మను ఇబ్బంది పెట్టడం సరైనదేనా? అత్తమ్మలోనే అమ్మ అనే పదం వుంది. పైగా నువ్వెంతో అభిమానించే, గౌరవించే నీ అత్త నీ వల్ల బాధపడుతుంటే నువ్వు భరించగలవా? అమ్మలాంటి అత్తమ్మను ఇబ్బంది పెడుతున్నావు. నువ్వు చక్కగా పెండ్లి చేసుకుని హాయిగా ఉండాలని ఆమె కోరుకుంటుంది. అలాంటి అత్తను బాధపెడతావా ఆలోచించుకో' అన్నారు.

దానికి అతను 'నా వల్ల మా అత్తమ్మ ఇంత బాధపడుతుందని అనుకోలేదు. నాకు మా అత్తమ్మ తర్వాతే ఎవరైనా. మా అమ్మ కంటే నాకు మా అత్తమ్మనే ఎక్కువ. ఆమెకు చిన్న బాధ కలిగినా తట్టుకోలేను. అది నావల్ల అంటే అసలే భరించలేను. ఇకపై నా వల్ల అత్తమ్మకు ఎలాంటి ఇబ్బంది ఉండదు' అన్నాడు.

స్నేహతో మాట్లాడుతూ 'ఇక మీకు అర్జున్ వల్ల ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మీరేం భయపడకండి. చిన్నప్పటి నుండి అతనికి మీరు ఎంతో ప్రేమను పంచారు. ఎంతో గారాబంగా చూసుకున్నారు. దాంతో అతను మీకు దూరంగా ఉండలేక పోతున్నాడు. ఇప్పుడు అర్థం చేసుకుంటాడు. తెలిసీ తెలియని వయసులో ఇలా ప్రవర్తించే పిల్లలు చాలా మంది ఉన్నారు. వాళ్ళతో జాగ్రత్తగా మాట్లాడి మార్పు తీసుకురావాలి. తన ప్రవర్తన మారకపోతే కౌన్సెలింగ్ కూడా ఇప్పిద్దాం. మీరేం బాధపడకుండా ధైర్యంగా ఉండండి' అని చెప్పి పంపించారు.

> 'అత్తమ్మ మిమ్మల్ని చూసినా, మీతో మాట్లాడినా నాకు మంచి ఫీలింగ్ వస్తుంది. కానీ నేను పెండ్లి చేసుకోవాలనుకునే అమ్మాయిని చూసినా, తాకినా అలాంటి ఫీలింగ్ రావడం లేదు. పెండ్లి చేసుకుంటే ఆమెకు అన్యాయం చేసిన వాడినవుతానేమో' అనడం మొదలుపెట్టాడు.



- వై. వరలక్ష్మి, 9948794051

కొబ్బరి నూనెతో ప్రయోజనాలెన్నో...

ఆరోగ్యానికి, అందానికి కొబ్బరి నూనె చాలా మేలు చేస్తుంది. కొబ్బరినూనెలో ఉండే ఔషధ గుణాలు మరే నూనెలోనూ లేవని పరిశోధనలు నిరూపిస్తున్నాయి. దీనిలో లారిక్ ఆమ్లం ఉంటుంది... ఇది యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్‌గా పని చేస్తుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. కొబ్బరి నూనెతో మనం వంటలు చేసుకోం కానీ... కేరళీయులు ఆ నూనెతో వండుకుని తింటారు. తక్కువ కాలంలో ఎక్కువ శక్తిని శరీరానికి అందిస్తుంది. ఈ నూనె శరీరంలోకి వెళ్లాక కొవ్వుగా పేరుకోకుండా నేరుగా కాలేయానికి చేరుకుని శక్తి ఉత్పత్తి మొదలు పెడుతుంది. తల్లి పాలలో ఉండే సద్గుణాలు కొబ్బరినూనెలో ఉంటాయి. చాలా మంది క్రీడాకారులు వర్కవుట్స్ చేశాక కోకోనట్ ఆయిల్ కలిపిన పానీయాలు తాగుతారు. దీని వల్ల శరీరం వైరస్ బారిన పడే ప్రమాదం తక్కువట.. వీటితో పాటు అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం...

- కొబ్బరి నూనె మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోకి చేరిన వెంటనే శక్తిని పుట్టించే కీటోన్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. కీటోన్స్ నిత్యం శక్తిని సృష్టించే పనిలోనే ఉంటాయి. మెదడుకు సంబంధించిన ఎపిలెప్సీ, అల్జీమర్స్, సీజర్స్ వంటి వ్యాధులను తగ్గిస్తుంది కూడా.



- కొబ్బరి నూనె శరీరంలో హెచ్‌డిఎల్ (మంచి కొవ్వు) ఉత్పత్తి పెంచుతుంది. దీని వల్ల గుండె కండరాలు బాగా పనిచేస్తాయి. తద్వారా గుండెకి బలం చేకూరుతుంది.
- కొబ్బరినూనెతో చేసిన ఆహారపదార్థాలు త్వరగా జీర్ణమవుతాయి. ఫలితంగా కొవ్వు కరగడం, బరువు తగ్గడం జరుగుతుంది. రక్తంలో చక్కెరస్థాయిని స్థిరపరుస్తుంది. కొలెస్ట్రాల్ పెరగకుండా చేస్తుంది. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.
- బ్యాక్టీరియా కారణంగా సోకిన ఇన్ఫెక్షన్స్‌ను నివారించడంలో, వ్యాధి నిరోధకశక్తిని పెంచడంలో కొబ్బరినూనె సహాయపడుతుంది.
- కొబ్బరినూనెలో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి ఓరల్ హెల్త్‌ను కాపాడుతాయి.
- చర్మం, జుట్టు అందాన్ని కూడా కాపాడుతుంది.
- మేనిఛాయ ఇనుమడింపచేయడానికి స్నానానికి ముందు శరీరానికి కొబ్బరినూనె బాగా పట్టిస్తే సరి.
- పురుషుల్లో టెస్టోస్టిరాన్ పెంపుదలకు కొబ్బరినూనె సహాయం చేస్తుంది. ఆడవాళ్లలో ప్రొజెస్టిరాన్ హార్మోన్‌ను పెంచుతుంది.
- ఇంట్లో ఫర్నిచర్‌పై చేరిన మురికి, మరకలపై కొద్దిగా కొబ్బరినూనె రాసి మెత్తని గుడ్డతో తుడిచేస్తే శుభ్రంగా ఉంటాయి.
- కొబ్బరినూనెలో కొద్దిగా నిమ్మరసం కలిపి ఫర్నిచర్‌కి పూస్తే పాలిష్ అవసరమే ఉండదు.
- లెదర్ వస్తువులు కొత్తవాటిలా మెరవడానికి కాస్త కొబ్బరినూనెను మెత్తని గుడ్డతో తీసుకుని అప్లై చేయాలి.

ఇట్ల చేద్దాం

బెండకాయలు తాజాగా ఉండాలంటే... రెండు వైపులా తొడిమలు తీసేసి ప్లాస్టిక్ కవర్లో వేసి ఫ్రిజ్‌లో పెడితే చాలా రోజులు తాజాగా ఉంటాయి.



సెప్టెంబరు 17న కాంగ్రెస్ మ్యానిఫెస్టో...

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో రేవంత్ మాట్లాడారు. ఎన్నికల యుద్ధంలో గెలవాలంటే యువత ముందుండి పోరాడాలని రేవంత్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలని చెప్పారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాల్సిన అవసరముందన్నారు. దీనికి అవసరమైన కార్యాచరణపై యూత్ కాంగ్రెస్‌కు దిశానిర్దేశం చేశామన్నారు. క్షేత్ర స్థాయిలో కీలకంగా పని చేసిన వారే, రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులవుతారని గుర్తు చేశారు. మోడీ, కేసీఆర్‌లను గద్దె దించాలంటే యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. నాయకుడుగా మారేందుకు ఇది ఒక వేదిక అని తెలిపారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేనే ఉదాహరణ అని వివరించారు. 1200 మంది విద్యార్థి, యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ అంటే ఆదానీ, ప్రధాని అని ఎద్దేవా చేశారు. దేశాన్ని దోచుకోవడమే ఈ డబుల్ ఇంజన్ పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వన్ నేషన్ వన్ పార్టీ' అనేది బీజేపీ రహస్య ఎజెండా అని విమర్శించారు. బీజేపీ కుట్రలను ఛేదించి దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు. త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయనీ, అందువల్ల కార్యకర్తలంతా క్రియాశీలకంగా పనిచేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అందరం సమిష్టిగా కష్టపడదామని పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. గడీల పాలన పునరుద్ధరించేందుకే కేసీఆర్ ధరణి తీసుకొచ్చారని రేవంత్ విమర్శించారు. బినామీల పేరిట సీఎం కేసీఆర్ వేల ఎకరాలను కొట్టేశారని ఆరోపించారు. కొద్ది మంది భూస్వాముల కోసమే ధరణి తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ధరణి పోర్టల్‌ను పూర్తిగా ఎత్తివేస్తామన్నారు. 97శాతం భూవివాదాలకు ఆ పోర్టలే కారణమని చెప్పారు. మాట ఇచ్చిన ప్రకారం ధరణిని బరాబర్ రద్దు చేస్తామని తెలిపారు. భూముల విషయంలో అవకతవకలకు పాల్పడ్డ అధికారులను ఊచలు లెక్కబెట్టిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారుల దగ్గర ఉండాల్సిన సమాచారం దళారుల చేతికి వెళ్లిందని ఆరోపించారు. ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత దు:ఖం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. ఏడ్చి, గోల పెట్టినా తండ్రి కొడుకులను జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన అభివద్ధి, 2014 నుంచి ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నట్టు రేవంత్ చెప్పారు. 2014 తర్వాత జరిగిన అభివృద్ధిపై మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అడ్డుకోవడానికే కేసీఆర్ చిల్లర మల్లర వేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరు, ఎవర్ని శంకరగిరి మాన్యాలు పట్టిస్తారో త్వరలోనే తెలుస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇస్తే, ఈ దొంగల పాలన నుంచి విముక్తి కల్పిస్తామని వ్యాఖ్యానించారు.

కమిటీ నుంచి మమ్మల్ని తొలగించండి

(మొదటిపేజీ తరువాయి)

రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. హేతుబద్ధీకరణ ప్రక్రియ పాఠశాల పాఠ్యపుస్తకాలను ఛిద్రం చేసిందనీ, వాటిని విద్యాపరంగా పనిచేయనిదిగా మార్చిందని పేర్కొన్నారు. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ఇటీవల చేసిన 'అసంఖ్యాకమైన తొలగింపులు అహేతుకమైనవి' అని ఆక్షేపించారు. అందువల్ల ప్రస్తుత రూపంలో ఉన్న పాఠ్యపుస్తకాల కమిటీలో తమ పేర్లను తొలగించాలని అభ్యర్థించారు. కోవిడ్-19 వల్ల ఏర్పడిన నేర్చుకునే అంతరాయాల నుంచి విద్యార్థులు కోలుకోవడానికి పాఠ్యాంశాలను తగ్గించే సాకుతో గతేడాది (ఈ సంవత్సరం అమలులో) చేసిన భారీ మార్పులు, తొలగింపులు చాలాకాలంగా విమర్శలకు, వివాదాలకు కేంద్రంగా ఉన్నాయి. ఈ మార్పులలో 2002 గుజరాత్ అల్లర్లకు సంబంధించిన అన్ని సూచనలను తొలగించడం, మొఘల్ శకం, కుల వ్యవస్థకు సంబంధించిన కంటెంట్‌ను తగ్గించడం, నిరసనలు, సామాజిక ఉద్యమాలపై అధ్యాయాలను తొలగించడం వంటివి ఉన్నాయి. 'ఏదైనా పాఠ్యాంశాల్లో అంతర్గత తర్కం ఉంటుంది. ఇలాంటి ఏకపక్ష కోతలు, తొలగింపులు పుస్తకాల స్ఫూర్తిని ఉల్లంఘిస్తాయని మేం నమ్ముతున్నాం. తరచుగా, వరుస తొలగింపులు అధికారాలను సంతోషపెట్టడానికి తప్ప ఎటువంటి లాజిక్‌ను కలిగి ఉన్నట్టు కనిపించడం లేదు' అని యాదవ్, పల్షికర్ ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ డిఎస్ సక్లానీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆకృతిలో ఉన్న పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పొలిటికల్ సైన్స్‌లో శిక్షణ ఇవ్వడానికి పనికిరావని అన్నారు. 'ఈ మార్పులు విద్యాపరంగా పనికిరావు. పుస్తకాల్లో మా పేర్లను ఉంచటం మాకు ఇబ్బందిగా ఉంది. మా పేర్లను తొలగించాలి' అంటూ సక్లానీని యాదవ్, పల్షికర్ అభ్యర్థించారు.

గీతన్నలకు మొండి చెయ్యి

(మొదటిపేజీ తరువాయి)

అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గ ఉప సంఘం విధి విధానాల్ని రూపొందించి ఈ నెల 6న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 5ను జారీ చేసింది. ఇందులో బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులకు సంబంధిన శాఖలను చేర్చారు. ఆ జాబితాలో మేనేజింగ్ డైరెక్టర్ కల్లుగీత కార్మిక కో అపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరు కూడా చేర్చారు. అంటే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే వృత్తుల్లో కల్లుగీత కూడా ఉందని అందులో పేర్కొన్నారు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లుగీత కార్మికులు తమకూ లక్ష ఆర్థిక సాయం అందుతుందని ఆశపడ్డారు. వారి ఆశ ఒక్కరోజుతోనే ఆవిరైంది. మరోసటి రోజే అంటే 7వ తేదీన 1480/డీ/2023 నెంబర్ పేరిట మెమో జారీ చేశారు. ఆ మెమోలో మాత్రం ముందు జారీ చేసిన జీవోలో పేర్కొన్న కల్లుగీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ పేరు లేదు. దాంతో కల్లుగీత కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు. నేపథ్యంలో సంగారెడ్డి పర్యటనలో ఉన్న ఆర్థిక మంత్రి హరీశ్‌రావును కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పేరుకే ఫెడరేషన్.. నిధుల్లేవు

బీసీ కుల వృత్తుల్లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం మొదట్లో గీత పారిశ్రామిక ఆర్థిక సహకార సంస్థ ఉండేది. బడ్జెట్ కేటాయించి కల్లుగీత వృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించేది.

గతంలో కల్లుగీత కార్మికులకు గీత పారిశ్రామిక ఆర్థిక సహకార సంస్థ ఉండేది. దాన్ని తొలగించి బీసీ కార్పొరేషన్ పరిధిలోని 10 ఫెడరేషన్లలో భాగంగా ఉన్న కల్లు గీత కార్మిక కో అపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో చేర్చారు. తొమ్మిదేండ్లుగా కల్లుగీత కార్మికులకు ఆర్థిక పరిపుష్టిని అందించే ఏ పథకమూ అమలు చేయలేదు. చేనేత, గొర్రెల పెంపకందార్లు, మత్స్యకారులు, గీత కార్మికులకు స్వతంత్రంగా సంస్థలున్నాయి. వీటిల్లో గొర్రెల పెంపకందార్లకు సబ్సిడీ గొర్రెల పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు వివిధ రకాల పథకాలు అమలవుతున్నాయి. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పథకం అమలవుతుంది. కానీ..! కల్లుగీత వృత్తిదారులకు మాత్రం ఆర్థిక సహాయం అందించే పథకాలేవీ అమలుకాలేదని అంటున్నారు. నీరా పథకం వ్యక్తిగతంగా ఉపయోగపడదని చెబుతున్నారు. కనీసం లక్ష రూపాయల సాయం కూడా అందకపోవడంతో కల్లుగీత కార్మికులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

గీత వృత్తిదారులకూ లక్ష ఇవ్వాలి: రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులకు ఇవ్వనున్న లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని కల్లుగీత కార్మికులకు కూడా ఇవ్వాలి. జీవోలో టాడీటాపర్స్ పేరు చేర్చిన ప్రభుత్వం మరుసటి రోజు మెమోలో తొలగించడం గీత కార్మికులకు అన్యాయం చేయడమే. అన్ని వృత్తులకు ఏదో రూపంలో సాయం చేస్తున్న ప్రభుత్వం కల్లుగీత వృత్తిదారులకు కూడా ఆర్థిక సహాయం అందించాలి. ఈ విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లాం. విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. గీత వృత్తిదారులకూ లక్ష సాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం.

తీగలాగితే డొంక కదిలింది

(మొదటిపేజీ తరువాయి)

18మంది మధ్యవర్తులుగా ఉన్నట్టు దర్యాప్తులో తేల్చారు. ఈ మేరకు సిట్ అధికారులు శుక్రవారం నాంపల్లి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో రూ.1.63 కోట్ల లావాదేవీలు జరిగినట్టు విచారణలో తేలిందని ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే నిందితులకు సంబంధించిన ఖాతా వివరాలు, చేతులు మారిన నగదు వివరాలను పొందుపర్చారు. మరింత సమాచారం కోసం మరికొంత మందిని అరెస్టు చేయాల్సి వుందన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన మరో నిందితుడు ప్రశాంత్ న్యూజిలాండ్‌లో ఉన్నట్టు వెల్లడించారు. ఏఈఈ ప్రశ్నపత్రం లీకైన తర్వాత 13 మందికి, డీఏవో పేపర్ 8 మందికి, గ్రూప్-1 ప్రిలిమ్స్ నలుగురికి చేరాయని గుర్తించినట్టు తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్ చేరిన నలుగురిలో టీఎస్పీఎస్సీలో పనిచేసే ముగ్గురు ఉద్యోగులుండగా, మరో వ్యక్తి బయటివాడని వివరించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలోనే ఉన్నట్టు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇటీవల అరెస్టయిన డీఈ పూల రమేష్ సహకారంతో ఏఈ, డీఏవో పరీక్షల్లో చూసిరాతకు పాల్పడిన ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలను రామంతాపూర్‌లోని సెంట్రల్ ఫోరెనిక్స్ సైన్స్ లాబోరేటరికి పంపించినట్టు తెలిపారు. వాటిని విశ్లేషిస్తున్న క్రమంలో మరికొంత సమాచారం బయటికి వచ్చినట్టు వెల్లడించారు. డీఈ రమేష్ ఏఈఈ ప్రశ్నపత్రాన్ని మరికొంత మందికి విక్రయించినట్టు సిట్ అధికారులు భావిస్తున్నారు. ఏ-1గా పీ.ప్రవీణ్‌కుమార్ (ఏఎస్‌ఓ)గాను, ఏ-2గా అట్లా రాజశేఖర్(నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేషన్),ఏ-3గా రేణుఖా రాథోడ్, ఏ-4గా ఎల్.ధాక్యా, ఏ-5గా కేతావత్ రాజేశ్వర్, ఏ-8గా కేతావత్ శ్రీనివాస్, ఏ-9 కేతావత్ రాజేందర్ నాయక్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేసినట్టు ఛార్జ్‌షీట్‌లో పొందుపర్చారు. ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. కేసు దర్యాప్తులో తేలే మిగతా నిందితులను బట్టి అనుబంధ అభియోగపత్రాలను దాఖలు చేయాలని భావిస్తున్నట్టు సిట్ అధికారులు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డనేటోళ్లు బీజేపోళ్లు

(మొదటిపేజీ తరువాయి)

వసతులు లేక అక్కడి విద్యార్థులు, రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ తీసుకురావాలని, బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, వెనకబడిన జిల్లాలకు ఇవ్వవలసిన రూ.1350 కోట్ల పెండింగ్ నిధులను ఇప్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నా.. వారికి పింఛన్ ఇస్తున్న రాష్ట్రం మాత్రం తెలంగాణేనని తెలిపారు. నేడు రూ.2016తో 44 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలో రూ.600, కర్నాటకలో రూ.500లకు మించి ఇవ్వడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రాష్ట్రంలో రూ.11,130 కోట్లు ఖర్చు చేసి 12.71లక్షల మంది ఆడపిల్లల పెండ్లిండ్లకు ఆర్థిక సాయం చేశామన్నారు. పింఛన్ల కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.59 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గరీబోళ్ల పెండ్లి హాల్స్ అద్దె ఖర్చు తగ్గించేందుకు ప్రతి కులానికి ఒక కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులను బాగు చేయడం మూలంగా ప్రయివేటు ఆస్పత్రులు మూలకుపడే పరిస్థితులు సిద్దిపేటలో నెలకొన్నాయని, ఒకప్పుడు 70 శాతం ప్రసవాలు ప్రయివేటు ఆస్పత్రిల్లో, 30 శాతం ప్రభుత్వ ఆస్పత్రిల్లో జరగగా ఇప్పుడు మొత్తం ఉల్టాగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 14వ నుంచి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్టు అందజేయనున్నట్టు చెప్పారు. సగౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు శ్మశానవాటికలు నిర్మించామన్నారు. ఇలా పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు ప్రతి సందర్భంలో ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పిల్లల చదువుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1002 వివిధ గురుకులాలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఒక విద్యార్థిపై లక్ష రూపాయల వ్యయం చేస్తున్నామనీ, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మంది విద్యార్థులు గురుకుల విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్నారన్నారు. 102 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. చెత్తను మూడు రకాలుగా వేరుగా సేకరించిన మూలంగా సిద్దిపేట పట్టణంలో ఈగలు, దోమలు, పందులు లేకుండా చేశామని, స్వచ్ఛ సిద్దిపేటకు సహకరించిన అక్కా, చెల్లెలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి సంక్షేమ పథకాల ద్వారా మంత్రి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ పాల సాయిరాం, మున్సిపల్ వైస్ చైర్మెన్ కనకరాజు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీది దిక్కుమాలిన పాలసీ



(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షతన నస్పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. అస్సాంతోపాటు దేశ రాజధాని డిల్లీలోనూ కరెంటు కోతలు ఉన్నాయని, ఎలాంటి కోతలు లేకుండా 24గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. మరో 150ఏండ్లపాటు దేశానికి అవసరమైన కరెంటు ఉత్పత్తి చేసేందుకు బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, కానీ కేంద్రం ఈ రంగాన్ని ప్రయివేటుకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగా విదేశాల నుంచి ఇబ్బడిముబ్బడిగా బొగ్గు దిగుమతి చేసుకుంటోందని విమర్శించారు.

ఈ యాసంగిలో దేశమంతా 94లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా ఇందులో తెలంగాణలోనే 54లక్షల ఎకరాల్లో వరి సాగైందని తెలిపారు. 3కోట్ల టన్నుల ధాన్యం పండుతోందన్నారు. తలసరి ఆదాయం, విద్యుత్‌శక్తి, మున్సిపాలిటీలు, తాగునీటి సరఫరా తదితర రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. 134ఏండ్ల చరిత్ర కలిగిన సింగరేణిని గత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, కేంద్రం దగ్గర అప్పులు తీసుకొని 49శాతం వాటా కింద కేంద్రానికి కట్టబెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 11వేల కోట్ల టర్నోవర్ ఉండగా.. తెలంగాణ వచ్చిన తర్వాత 33వేల కోట్ల టర్నోవర్‌కు పెంచామని, సింగరేణిలో ఈ సంవత్సరం రూ.2184కోట్ల లాభాలు గడించామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 6453 ఉద్యోగాలు కల్పిస్తే.. తెలంగాణ వచ్చిన తర్వాత 19,463 ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. సింగరేణి కార్మికులకు వచ్చే దసరాకు రూ.700కోట్ల బోనస్ ఇస్తామని ప్రకటించారు. తాము ధరణిని తీసుకొచ్చిన తర్వాత పల్లెల్లో ఎలాంటి తగాదాలు, భూకబ్జాలు లేకుండా పోయాయని రైతులు, పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో 2.75కోట్ల ఎకరాలు భూమి ఉండగా.. 1.55కోట్ల ఎకరాలు ధరణిలో ఎక్కాయని, మిగిలిన 65లక్షల ఎకరాలు అటవీ భూమి ఉందని వివరించారు. 99శాతం రైతుల భూములు ధరణిలో ఎక్కాయని చెప్పారు. కానీ కాంగ్రెస్ నాయకులు ధరణిని తీసేస్తామని చెబుతున్నారని, మళ్లీ దళారుల రాజ్యం తీసుకొస్తారని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ధరణిని తొలగిస్తామని చెప్పినోళ్లను ఎన్నికల్లో బంగాళాఖాతంలో విసిరేయాలన్నారు. ఆపద మొక్కులు మొక్కేవారిని నమ్మకూడదని హితవుపలికారు. ఈ నెల నుంచే వికలాంగులకు ప్రతి నెలా రూ.4116 పింఛన్ అందజేస్తామని, కుల వృత్తులకు రూ.లక్ష సాయం పథకం ప్రారంభించామని, సొంత జాగా కలిగిన వారికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు అందజేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, రేఖానాయక్, జోగు రామన్న, రేఖానాయక్, జిల్లా పరిషత్ అధ్యక్షులు నల్లాల భాగ్యలక్ష్మీ, కోవలక్ష్మీ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, దండె విఠల్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, విజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగైదు రోజుల్లో నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఆయనతోపాటు మాజీ మంత్రి జూపల్లి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కలిసి వచ్చే నేతలందరూ ఒకేసారి కాంగ్రెస్ గూటికి చేరతారని సమాచారం. విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నాయకులు బొర్రా రాజశేఖర్, మువ్వా విజయ్ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, విజయాబాయి, కోట రాంబాబు, దొడ్డా నగేష్, తదితరులు ఉన్నారు.

దశల వారీగా కాలనీల అభివృద్ధి

కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



నవతెలంగాణ -వనస్థలిపురం

దశల వారీగా కాలనీలను అభివృద్ధి చేస్తానని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వైదేహి నగర్‌లో చేపట్టిన బీటీ రోడ్ పనులను శుక్రవారం జీహెచ్ఎంసీ డీఈ దామోదరరావుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణన్ రావు, కృష్ణారెడ్డి, జంగా రెడ్డి, ముత్యాలు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

'కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా'



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని అన్ని కాలనీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ రొక్కం అనితా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాగన్నగూడలోని తిరుమల ఎమెరాల్డ్స్ కాలనీలో రూ. 15 లక్షల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జంగయ్య, రొక్కం బాలరెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌లో పలు కాలనీల్లోని అభివృద్ధి పనులకు సుమారు రూ.కోటీ యాభై వేలను గతంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంజూరు చేయించారు. దానిలో భాగంగా శుక్రవారం ఆ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీన్ పార్క్ కాలనీలో రూ.53.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు, తపోవన్ కాలనీలోరూ.34.00 లక్షలతో సీసీ రోడ్డు, సాయి నగర్ కాలనీలో రూ.13.00 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గతంలో చిన్నపాటి వర్షానికే లింగోజిగూడా డివిజన్‌లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని..కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వరదనీటి సమస్య పరిష్కారం కోసం అధికారులతో పలు దఫాలుగా సమావేశాలు ఏర్పాటు చేసి, పనులు వేగవంతంగా చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం చైతన్య స్కూల్ పక్క సందులో ఎస్ఎన్‌డీపీ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, మాజీ అధ్యక్షులు తిలక్ రావు, జగన్నాథ్ రెడ్డి, నర్రె శ్రీనివాస్, నర్సింహా గుప్త, శ్రీనివాస్ గౌడ్, రాకేశ్ ఠాగూర్, మధు సాగర్, చింతల శ్రీధర్, ప్రకాష్, అనిల్, ప్రసాద్, సాయి, దిలీప్, వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్

- కుల, చేతి వృత్తుల వారికి అండగా కేసీఆర్ సర్కార్
- తెలంగాణలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదు
- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదని, మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలను అమలు చేస్తున్న గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్ అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. ఆర్కే పురంలోనీ ఓ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 'తెలంగాణ సంక్షేమంలో స్వర్ణయుగం' అనే కార్యక్రమం నిర్వహించారు. దీనికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు ఏండ్లు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ దేశానికే ఆదర్శం..

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది..దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనేక కులాలకు అండగా ఉంటూ, పలు కార్యక్రమాలు చేపడుతూ తాజాగా కుటుంబానికి రూ.ఒక లక్ష ఇవ్వాలని నిర్ణయించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఆసరా పథకానికి దాదాపు రూ. 58600 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం దళిత బంధు కోసం రూ.1700 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం నుండి రూ.3 లక్షల ఆర్థిక సాయం, ఈ తొమ్మిదేండ్లలో దాదాపు ఎస్సీల అభివృద్ధి కోసం రూ. లక్ష కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించారు. షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి పథకాల ద్వారా రాష్ట్రంలోని 12 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు.

ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లకు సంబంధించి 1000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కుల, చేతి వృత్తులకు సంభదించి 9 మంది లబ్దిదారులకు, సరూర్ నగర్ స్వయం సహాయక సంఘానికి ఒక కోటీ 25 లక్షల రూపాయల రుణాల చెక్కులను, షాదీ ముబారక్ కింద మంజూరు అయిన చెక్కులను 31 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దయానంద్ గుప్తా, యెగ్గెం మల్లేశం, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనిత, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, జోనల్ కమిషనర్ పంకజ, తహసీల్దార్ జయశ్రీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, సాజిద్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, పటేల్ సునీతా రెడ్డి, మారం సుజాత తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా అభివృద్ధి పథంలో రాష్ట్రం



నవతెలంగాణ-బడంగ్ పేట్

దేశం గర్వించేలా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్ గూడ పోచమ్మ కుంట చెరువు కట్టపై గురువారం రాత్రి జరిగిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆట పాటలతో, బతుకమ్మలు, బోనాలతో చెరువు దగ్గరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు... ఆకట్టుకున్న జంగారెడ్డి ధూమ్ ధామ్ తెలంగాణ పాటలు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేది సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రూ.1200 కోట్ల నిధులతో నాళాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అందులో రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ. 210 కోట్ల నిధులతో మిషన్ భగీరథ పథకం ద్వారా రిజర్వాయర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అందులో గుర్రం గూడ, కుర్మల్ గూడ, జిల్లెల గూడ, బడంగ్ పేట్ ల వద్ద పనులు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో బడంగ్ పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఉన్న 10 చెరువులలో రూ. 40 కోట్ల నిధులతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, కందుకూరు డివిజన్ ఆర్‌డీవో సత్యనారాయణ, మైనర్ ఇరిగేషన్ ఎస్సీ, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, పలు కాలనీల ప్రజలు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

'డీఆర్డీవో ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి'



నవతెలంగాణ-సంతోష్‌నగర్

డీఆర్డీవో ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని యూనియన్ ఉపాధ్యక్షులు కేపీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ నెల 5న చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో యూనియన్ ట్రెజరర్ నక్క సురేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుబ్రహ్మనీ, ఎలక్షన్ కన్వీనర్ డిప్పు రాయ్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బిజిలి సత్యనారాయణలు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాశ్వత, క్రమమైన పనులపై కాంట్రాక్ట్, క్యాజువల్, కన్సాలిడేటెడ్ వర్కర్లను ఎంగేజ్ చేయడం ఆపాలని కోరారు. అడ్మిన్ అండ్ అనుబంధ వర్గాల ప్రస్తుత ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తూ, క్యాజువల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. క్యాంటీన్, ఎంటీఎస్, వెహికల్ ఆపరేటర్లు, మిగిలిన అన్ని ఇతర వర్గాలకు సంబంధించి క్యాడర్ సమీక్షను సమీక్షించాలని చెప్పారు. డీఆర్డీవో ఉద్యోగులకు టీఏఈ, డీవోఎస్ (ఐఎస్ ఆర్ వో)తో సమానంగా 20 శాతం పీఆర్ఎస్ఐఎస్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్లలో పారిశ్రామిక సంబంధాల యంత్రాంగాన్ని తక్షణమే మెరుగుపరచాలని కోరారు.

11న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కొత్తగూడెంలో ఈ నెల 11న నిర్వహించనున్న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రా చారి కోరారు. అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ ఉమ్మడి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద అంబర్‌పేట మున్సిపల్, కుంట్లూరు, రావి నారాయణ రెడ్డి, పావయ్య గూడ పేస్-3లోని భూ పోరాట కేంద్రంలో వాల్ పేపర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆందోజ్ రవీంద్రా చారి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువజన మహిళా లోకం చైతన్య పరిచేలా, రైతు కష్టాలను అధిగమించేందుకు ప్రజా పోరాటలు నిర్మించేలా కొత్తగూడెం బహిరంగ సభ ఉంటుందన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విధి, విధానాలు ప్రకటించేందుకు నిర్ణయం తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ నెల 11న జరిగే సభకు పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, దిగోజు వేణుగోపాల చారి, పొన్నాల యాదగిరి, కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్, నారాయణ, కాటి అరుణ, వట్టి నవనీత, సుభద్ర, సరిత, సుజాత దేవమ్మ, సౌజన్య, సక్రు నాయక్, పుల్లయ్య, భిక్షపతి, నారాయణరెడ్డి, మధు, సుధాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవలందించడమే లక్ష్యం

- చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.కె మహాపాత్ర



నవతెలంగాణ- చైతన్యపురి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యమని చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ కె మహాపాత్ర అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు, ఇంతకుముందు ఉన్న కస్టమర్లను తిరిగి బ్యాంక్‌కు రప్పించేందుకు' మెగా అవుట్ రీచ్' అనే పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని శుక్రవా రం ఆర్కే పురంలో నిర్వహించారు. దీంట్లో సుమారు 120 మంది ఖాతాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్కే మహాపాత్ర మాట్లాడుతూ బ్యాంకుల విలీనం తర్వాత గడిచిన మూడేళ్లలో కొద్దిమంది ఖాతాదారులు ఖాతాలు రద్దు చేసుకోవడం కానీ, వేరే బ్యాంకుకు మారినట్లు తెలిపారు. డిజిటల్ సేవలు మెరుగుపరుచుకోవడం.. మారుతున్న అవసరాలకు అనుగుణంగా మార్పు లు, కొత్త ఖాతాదారును పొందడానికి యూనియన్ బ్యాంక్ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ జోనల్ మేనేజర్ భాస్కరరావు మాట్లాడుతూ విద్యా రుణాలు అందించడంలో యూనియన్ బ్యాంకు ముందంజలో ఉందని, అతి తక్కువ వడ్డీ రేట్లు, సులభతరమైన షరతులతో రూ.40 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా మెరిట్ విద్యార్థులకు విద్య రుణాలు అందిస్తుందన్నారు. కోటి రీజినల్ హెడ్ కల్యాణ వర్మ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ, హౌసింగ్, విద్య రుణాలు అతి తక్కువ వ్యవధి లోనే అందిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.103 కోట్ల విలువగల వివిధ రుణాలను ఖాతాదారులకు అందజేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎంలు విశ్వేశ్వర్, రఘునాథ్, జమ్ము లాల్, పలు శాఖల మేనేజర్లు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల

కమిటీ గ్రేటర్ అధ్యక్షులుగా వల్లెం భరత్ రాజ్




నవతెలంగాణ- చైతన్యపురి

జాతీయ మానవ హక్కుల కమిటీ గ్రేటర్ హైదరాబాద్ శాఖ అధ్యక్షులుగా లయన్ వల్లెం భరత్ రాజ్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా లయన్ నాగ సాయి సంపత్‌లు ఎన్నికయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సీ) నేషనల్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రేటర్ కార్యవర్గ సమావేశాన్ని ఎన్నికల ఇంచార్జి కేశమౌని యాదయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా, సంస్థ బలోపేతం కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ గ్రేటర్ పరిధిలోని అన్ని కమిటీలను పూర్తిచేయాలని ఆదేశించారు. గౌరవ సలహాదారుడిగా డాక్టర్ లయన్ కేశమౌని యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా లయన్ గట్టుపల్లి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి లయన్ మురళి మనోహర్, సగిలి సుబ్బారెడ్డి, నిడదవోలు వీర రాజు, ప్రచార కార్యదర్శిజి. సంతోష్ యాదవ్, హైదరాబాద్ గ్రేటర్ కమిటీ కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి పరమేశ్వర్, రాష్ట్ర సలహాదారు డాక్టర్ ఆకుల రమేష్ పాల్గొన్నారు.

'ఆర్టీసీ'లో మార్పులు తెచ్చిన సజ్జనార్

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం, కార్మికుల సంక్షేమం, ప్రయాణికులకు అనుగుణంగా టీఎస్ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ ఎన్నో మార్పులు తెచ్చారని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్లోని బండ్లగూడ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామీణ బస్సు అధికారుల నియామక వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎండీ సజ్జనార్ వచ్చాక ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా నూతన పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. రూట్ పాసులు, టీటీసీలను సులభతరం చేసినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా నియమించిన గ్రామీణ బస్సు అధికారులను ప్రకటించారు. గౌరెల్లి -సాయిలు, కోతులాపురం గణేష మర్రిపల్లికి -, ఆర్కే నగర్- రవికుమార్, ఘట్కేసర్- మైసయ్య, తిమ్మాయిగూడెం- పిఎస్ రెడ్డి, బండ్లగూడ- వెంకటేష్, శివపురి కాలనీ- బసవరాజులను నియమించారు.

హైకోర్టు నోటీసు అధికారులకు అందజేత



నవతెలంగాణ-తుర్కయాంజల్

మాసాబ్ చెరువును కబ్జా నుండి కాపాడాలని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఈ నెల 6 న ఇచ్చిన ఆర్డర్ కాపీలను సంబంధిత అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో, ఇరిగేషన్, ఎంఆర్ఓ, స్థానిక మున్సిపల్ కమిషనర్లకు శుక్రవారం మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ కోర్టు ఆర్డర్‌ను అనుసరించి ఇకనైనా కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్, పోరాట సమితి ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రమావత్ కళ్యాణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుత్తా మహేందర్ రెడ్డి, కార్యదర్శి వద్దిగళ్ల బాబు, కార్య నిర్వాహక కార్యదర్శి మల్లెల ఉపేందర్, మైలారం బాబు తదితరులు పాల్గొన్నారు.

'బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి'



నవతెలంగాణ-తుర్కయాంజల్

బడీడు పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తుర్కయాంజల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ శ్రీ శ్రీ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతో ప్రతిభ కలిగినఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నారని చెప్పారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికీ తిరిగి పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హిర్యా నాయక్, నోడల్ ఆఫీసర్ రామచంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శంకర్, దాస్, తావు, ఉపాధ్యాయులు కృష్ణ, జయమ్మ, గీత, అంగన్‌వాడీ టీచర్ సరిత, కాలనీ వాసులు హనుమంత్ గౌడ్, రాజు నాయక్, శంకర్, హనుమాన్ నాయక్, పల్లె రాజు, నల్లవెల్లి వెంకటేష్, షఫీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబరాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పనితీరు చూశామని, వాళ్ల పరిపాలనలో పేదలను కొట్టి..పెద్దలకు పెట్టారని ఆరోపించారు. కానీ తెలంగాణ సీఎం కేసీఆర్ ఒక బృహత్తర ప్రణాళికతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శవంతమైన మున్సిపాలిటీ అని మంత్రి తనదైన శైలిలో కితాబునిచ్చారు.

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం..

తెలంగాణ ప్రభుత్వం అంటేనే సకల జనాల సంక్షేమం అని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నేడు రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా కీర్తిని సంపాదించుకోవడంలో ప్రజల భాగస్వామ్యం మరువలేమన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావడం వలనే ఒకప్పటి పల్లె నేడు ఆదర్శవంతమైన పట్టణమైందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీ కృష్ణ, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

చెరువులను కబ్జా చేసి పండుగ చేస్తున్న ఎమ్మెల్యే

- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి యాదగిరి



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న చెరువులను కబ్జా చేసి..దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హయత్ నగర్ చెరువుల వద్ద ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పండుగ చేయడం చాలా హాస్య స్పదంగా ఉందని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి జక్క యాదగిరి విమర్శించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా హస్తినాపురం, చంపాపేటలలో ఉన్న చెరువులను 2012లో ప్రస్తుత ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించారు. ప్రస్తుతం 11 డివిజన్‌లలో ఉన్న చెరువులనైనా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.


'ఉత్సవాల పేరిట ప్రజాధనం వృథా'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి మండి పడ్డారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అల్మాస్‌గూడలో మాజీ జడ్పీటీసీ బంగారు సత్యనారాయణ, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డిలు పొచ్చమ్మ కుంట చెరువు సుందరీకరణ, ట్రంక్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటి కుంట , పోచమ్మ కుంట నుండి ట్రంక్ లైన్ పేరుతో కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు చెప్పడం..రెండేళ్ల కిందట మనం చూశామని నేటికీ ఆ నిర్మాణ పనులు పూర్తి చేయలేదని, 3వ డివిజన్ ఎన్‌జేఆర్ కాలనీ నుండి ట్రంక్ లైన్ పనులు మొదలు పెట్టి రెండేళ్లు కావస్తోందని.. ఇప్పటికీ ఆ పనులు పూర్తికాలేదని, అదే విధంగా 3వ 4వ డివిజన్ మధ్యలో మధురాపురి కాలనీ వద్ద ట్రంక్ లైన్ పనులు నిలిపివేసి ఏడాది దాటిపోయిందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట సంబురాలు చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది శ్రీధర్,రామిడి శ్రీనివాస్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయి'



నవతెలంగాణ- ఘట్కేసర్

క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ చైర్మన్ చామకూర భద్ర రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలంలోని 11 గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించే 'మల్లారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ' ను శుక్రవారం కాచవాని సింగారం గ్రామంలోని బాబురావు సాగర్ క్రికెట్ గ్రౌండ్‌లోచామకూర భద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మేకల నర్సింగరావు, ఎంపాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండుగలో బోనమెత్తిన కమిషనర్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర అవతణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు దగ్గర ఊరురా చెరువు పండుగను కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత బోనమెత్తి, బతుకమ్మ ఆడారు. అనంతరం జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ నాయకులు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'విలేజ్ బస్ ఆఫీసర్' ప్రారంభం



నవతెలంగాణ - హయత్ నగర్

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచనలతో వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నాగార్జున, హయత్ నగర్-1 డిపో మేనేజర్ రఘుతో కలిసి విలేజ్ బస్ ఆఫీసర్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల ప్రతీ ఒక్క గ్రామంలో ఆర్టీసీ బస్సులకు, సిబ్బందికి విలువలు, సంబంధాలు మెరుగు పడతాయని అన్నారు. గ్రామ స్థాయిలో ఆర్టీసీ వల్ల సమకూరే ప్రయోజనాలను సంస్థ ప్రవేశపెడుతున్న నూతన పథకాలను, వివాహాది శుభ కార్యక్రమాలకు బస్సులను బుకింగ్ చేసుకోవాలనుకున్న వారు విలేజ్ ఆఫీసర్ ద్వారా మీ ఇంటి నుండే ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. డిపో పరిధిలో ఉన్న సుమారు 40 గ్రామాలకు 10 మంది సిబ్బందిని గ్రామ బస్సు ఆఫీసర్ నియమించిన సిబ్బందికి కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ విజయ కుమారి, షాలిని, శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్ లక్ష్మీనగర్‌కు చెందిన సికిందర్ భాష కుమార్తె సుమయ్య విశ్వ చైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఆర్థిక స్తోమత లేకపోవడంతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ని సంప్రదించగా ట్రస్టు వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా ఎల్లప్పుడూ అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే పై చదువుల కోసం విద్యార్థులకు సహాయం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, నరసింహ, సాయి గౌడ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-నాచారం



నాచారం డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ పంకజను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరారు. రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తగా అన్ని విభాగాల అధికారుల కోసం వార్డు కార్యాలయాన్ని భవానినగర్ కమ్యూనిటీ హాల్ కేటాయించారు. ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ భవనంపై అదనపు అంతస్తు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలనీ, నాచారం ఎర్రకుంట హిందూ స్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామి

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలు ఎంతో సుఖ సంతోషాలతో ఉన్నారనీ, రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన తెలంగాణ సంబురాల కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో అంతకు ముందు సాధించని అభివృద్ధి, ప్రగతి సాధ్యమైందన్నారు. రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడంతోపాటు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారిందన్నారు. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయడం మన రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందు మంచినీటి కోసం ఎంతో గోస పడ్డామనీ, ప్రస్తుతం కృష్ణా, గోదావరి జలాలను ఇంటింటికీ ప్రతినిత్యం సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఆడబిడ్డలకు ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. నీరు, విద్యుత్తు, ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్ళలో ఇంగ్లీష్ బోధన, పల్లెప్రగతి, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, దళితబంధు, దళితబీమా అందజేస్తున్నట్టు చెప్పారు. విద్య బలోపేతానికి గురుకుల పాఠశాలలు, విదేశ విద్యకు రూ.20 లక్షలు అందిస్తున్నట్టు చెప్పారు. రైతాంగానికి రైతుబంధు, రైతు బీమా, సాగునీటికి చెక్ డ్యాంల నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొత్త కలెక్టరేట్ల నిర్మాణాలు, పోలీసుల కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఇండియాలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఈ సందర్భంగా 500 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.34 కోట్లు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు, రెండో విడత గొర్రెల పంపిణీ పథకం కింద ప్రొసీడింగ్ కాపీలు, వెనుకబడిన (బీసీ) కులవృత్తుల వారికి రూ.లక్ష ప్రొసీడింగ్ కాపీలను మంత్రి మల్లారెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో దేశంలో ఎక్కడా చేపట్టని అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. పేదల సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ నిత్యం ఆలోచిస్తూ ప్రతి గడపకూ పథకాలు చేరేలా కార్యాచరణతో అమలు చేస్తున్నారని చెప్పారు. నేడు రాష్ట్రంలో లబ్దిపొందని కుటుంబం లేదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం ఒక్కో రంగంలో సాధించిన ప్రగతిపై 21 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకంటే ఎక్కువగానే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇది ఎంతో గర్వకారణం అన్నారు. కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే అధికారులు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు నిర్వహించే సంబరాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొనేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, మేయర్లు వెంకట్ రెడ్డి, కావ్య, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మోయ్ కుమార్

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ, పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. ఈనెల 11వ తేదీన జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వికలాంగుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలనీ, స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షా కేంద్రానికి... తిరిగి పరీక్షా కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటీరియల్‌ను తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 32 రూట్లలో జిల్లాలో 49,660 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారనీ. అందు కోసం 101 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు, పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు, టాయిలెట్స్ తప్పకుండా ఉండాలని అధికారులకు ఆదేశించారు. పరీక్షకు ముందు మాక్ డ్రిల్ నిర్వహించాలనీ, ఎలాంటి పరిస్థితుల్లో పరీక్ష రోజున ఉదయం 10:15 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించరాదని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతిలేదనీ, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఉండాలనీ, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును పాన్ కార్డు మినహా వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షకు ముందు ఓఎంఆర్ షీట్, హాల్ టికెట్స్‌పై బబ్లింగ్ గురించి అభ్యర్థుకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలను టీఎస్పీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ అమోయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మా రెడ్డి డెప్యూటీ సెక్రటరీ అంజనేయులు (ఎగ్జామ్స్) కలెక్టరేట్ ఏ ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష కోసం బీసీలు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వెనుకబడిన తరగతులు (బీసీ) సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించనుందనీ, దీనికి అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు లబ్దిదారుల వయస్సు 18-55 ఏండ్లలోపు ఉండాలనీ, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు గల వారు అర్హులని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన వారు https://tsobmmsbc.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కులవృత్తి, చేతివృత్తులకు సంబంధించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ఈ ఆర్థికసాయం అందజేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. శుక్రవారం ఆయన నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ రాఘవ కళ్యాణ్, శ్రీ ఎన్‌క్లేవ్, సిబిఆర్ కృష్ణవేణి ఎస్టేట్స్‌లో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి రూ.56 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రతి కాలనీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసు కొస్తే వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇక ముందు కూడా ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు చెబితే తప్ప కుండా సాల్వ్ చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, జీఎం సునీల్, డీఈ మహేష్, ఏఈ సజన, వర్క్ ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్ నాయక్, దేవేందర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు, చెన్నా రెడ్డి, మహత్య, గోపి, రాజు, రమేష్, ఉత్తమ్ రెడ్డి, రోహిత్, సోను, రెడ్డప్ప, రాజేందర్, శ్రీనివాస్, పండరీనాథ్, తరుణ్, విజయ, శోభ, రమాదేవి, పరిమళ, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ఐద్వా సీనియర్ నాయకురాలు కన్నుమూత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐద్వా సీనియర్ నాయకురాలు పి.ఆనందకుమారి అనారోగ్యంతో శుక్రవారం కన్ను మూశారు. ఆమె మృతికి ఐద్వా హైద్రాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.పద్మ కె.నాగలక్ష్మి సంతాపం తెలుపుతూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆనంద కుమారి మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలపై దీర్ఘకాలం ఎంతో కృషి చేశారని తెలిపారు. మౌలాలిలో అనేక స్థానిక సమస్యలపై పని చేశారన్నారు. వారికి ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ నివాళులర్పిస్తోందన్నారు.

మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-కంటోన్మెంట్



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం మడ్ ఫోర్ట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జాబ్ మేళా నిర్వహించా రు. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన కంపె నీలతో కంటోన్మెంట్ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిం చారు. మొత్తం 1437 మంది నిరుద్యోగులు పాల్గొనగా 419 మందికి జాయినింగ్ ఉత్తర్వులు అందజేశారు. ఈ మెగా జాబ్ మేళాకు కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, నార్త్ జోన్ డీసీపీ చందనా దీప్తి, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ) చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కంపెనీవారు ఎంపిక చేసిన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జాబ్ మేళాకు వచ్చిన వారికి భోజనాలను కూడా ఏర్పాటు చేశారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలను కంటోన్మెంట్‌లో నిర్వహిస్తామని క్రిశాంక్ తెలిపారు.

నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి రండి

నవతెలంగాణ-కాప్రా



ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి హెూం శాఖ మంత్రి మహమూద్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే చర్లపల్లి పోలీస్ స్టేషన్, ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, కాటేపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ డైరెక్టర్ భీరప్పకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిమ్స్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భీరప్పను నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మార్త రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నిజాయితీ, అంకితభావంతో పనిచేసే భీరప్పను నిమ్స్ డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. భీరప్పకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ నిమ్స్‌కు వచ్చే వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన సేవలు అందించడంలో చిత్తశుద్ధితో పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం సభ్యులు వైవి.రాధిక, రామ్మోహన్ రెడ్డి ఉన్నారు.

చిన్నారి క్యాన్సర్ చికిత్సకు చేయూత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ చిన్నారికి మేమున్నాం అంటూ ఆమె వైద్య చికిత్స కోసం అవసరమైన రూ.2.40 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని అల్వాల్‌కు చెందిన వ్యాపారి, రాజకీయ నాయకులు భరోసా కల్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్వాల్ వెంకటాపురంకి చెందిన అరుష్ గౌడ్ కొన్ని రోజులుగా హెపటోబ్లాస్టోమా క్యాన్సర్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య చికిత్స కో సం బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో హాస్పిటల్ వైద్యులను సంప్రదించగా, సుమారు రూ.10 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ చిన్నారి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో, బాలుడి అమ్మమ్మ తాతయ్య నరసింహగౌడ్, అలివేలు, అమ్మ శ్రావణి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా దాతలను ఆర్థిక సహాయం కోరారు. ఏటీఎస్ గ్రూపు ద్వారా విషయం తెలుసుకున్న అల్వాల్‌కు చెందిన వ్యాపారి, రాజకీయ నాయకులు బీఆర్ఎస్ మచ్చ బొల్లారం డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, దొర మధన్ గౌడ్ కలిసి చిన్నారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. వీరు డాక్టర్లను సంప్రదించి చికిత్సలో భాగంగా సర్జరీకి ముందు మూడు కీమోథెరపీ, సర్జరీ అనంతరం మరో మూడు కీమోథెరపీ చేయాలనీ, ఒక్కో థెరపీకి సుమారు రూ.40వేల ఖర్చు వస్తుందని డాక్టర్లు చెప్పారు. ఆరు థెరపీలకి తామే స్వయంగా డబ్బు ఖర్చు పెడతామని హామీనివ్వడం తో ఆ చిన్నారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న ఏటీఎం గ్రూప్ సభ్యులు అడ్మిన్ అమర్, గ్రూప్ సభ్యులు అరుణ్ గౌడ్‌ని వారు అభినందించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులకు ఆదరణ

నవతెలంగాణ-మల్కాజిగిరి



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులకు ఆదరణ కలిగిందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. శుక్రవారం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మల్కాజ్‌గిరి పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో డీసీ రాజు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి బీసీ లోన్ రూ. లక్ష ప్రోసిడింగ్ కాపీలను అందజేశారు. ఆసరా పెన్షన్, దళితబంధు లబ్దిదారులు, ఎల్ఓసీ ద్వారా ట్రీట్‌మెంట్ తీసుకన్న వారు, రాష్ట్ర ప్రభు త్వ సంక్షేమ పథకాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాము యాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీ ష్‌గౌడ్, అల్వాల్ డీసీ నాగమణి, యాదయ్య, లోన్ అధికారి పాండు, ప్రాజెక్ట్ అధికారి స్వాతి, పీఓ మల్లికార్జు న్, సతీష్ కుమార్, సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, బాబు, సత్యనారాయణ, సంతోష్ రాందాస్, సూరి, సత్తయ్య, బాలకృష్ణ గుప్త, ఫరీద్, మంద భాస్కర్, కిషోర్, తదితతులు పాల్గొన్నారు.

నూతన మోటర్ మంజూరు



నవతెలంగాణ-కాప్రా

ఇంద్ర గృహకల్ప కాలనీలో 19, 21, 23, 25, 27, 28 బ్లాక్‌లకు చెందిన మోటర్ కాలిపోవడంతో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి స్థానిక అధికారులతో మాట్లాడి కొత్త మోటర్‌ను మంజూరు చేయించారు. కాలనీ ప్రజల తరఫున తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ముత్యాలు, కార్యదర్శి సాగర్‌గౌడ్, కోశాధికారి శ్యాం ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంక రెడ్డి, ఉపాధ్యక్షుడు నజీర్, సహాయ కోశాధికారి లక్ష్మణ్, కాలనీవాసులు భిక్షపతి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

సంబరాలలో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆదేశాల మేరకు సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దీని లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో కార్పొరే టర్ సామల హేమ పాల్గొన్నారు. ఇంటర్‌క్యాస్ట్ వివాహాలు చేసుకున్న వారికీ ప్రో త్సాహక నిధు లను అందించే కార్య క్రమం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.2 లక్షల 50వేల డిపాజిట్ బాండ్‌ను కార్పొరేటర్ అందజేశారు. మొత్తం 11 మందికి అందజేశారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణా రాష్ట్రం అగ్ర స్థానంలో నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సత్, బీసీ, ఎస్స సి,ఎస్ టీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఎల్లమ్మ,శబరి,అరుణ, ఎలిజబెత్, జహంగీర్, చంద్రబాబు, వెంకటేష్, అఖిల్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం సార్ పద్మశాలులను విస్మరిస్తారా!

-తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం సారు పద్మశాలిలను ఎందుకు విస్మరిస్తున్నారో చెప్పాలని 15 కులాలకు అందించే సహకారంలో మమ్మల్ని ఎందుకు చేర్చడం లేదని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కామార్తపు మురళి అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి తో కలిసి మాట్లాడారు. పద్మశాలీలను, చేనేతివృత్తులనూ విస్మరించడం తగదని, తమకు న్యాయం చేయాలని ఆవేదనను వెళ్లబుచ్చారు.ఈ కార్యక్రమంలో గుమ్మ రఘురాం కోశాధికారి, వెంకన్న చేనేతి విభాగం అధ్యక్షులు,దుస్సా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాలితోనే కలం పట్టుకున్న విద్యార్థి

- రాతకు అంగవైకల్యం అడ్డు కాదు
- షాదీ ముబారక్ దేశంలోనే గొప్ప పథకం : 'జామి ఉమేర్'



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన షాదీ ముబారక్ దేశంలోనే గొప్ప పథకమని, నిరుపేద ముస్లిం మైనార్టీవర్గాల ప్రజల్లో ఈ పథకం కొత్త వెలుగులు నింపుతుందని ప్రభుత్వ సిటీకళాశాల డిగ్రీ ద్వితీయ సం.విద్యార్థి జామి ఉమేర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కళాశాల సాం స్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొన్న మాట్లాడుతూ అంగవైకల్యాన్ని తోసి రాజని, రెండు చేతులు లేకపోయినప్పటికీ తన పాదం సహాయంతోనే వ్యాసరచన పోటీలో పాల్గొని, షాదీ ముబారక్ పథకం తీరుతెన్నులను సముచితంగా విశ్లేషించాడు. కాలితోనే కలం పట్టుకొని వ్యాసం రాసిన జామి ఉమేర్ కమనీయ సంకల్పాన్ని చూసి కళా శాల ఆచార్యులు, విద్యార్థులు ఆశ్చర్యానంద భరితుల య్యారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కళాశాల విద్యాశాఖ ఆదేశానుసారం ప్రభుత్వ సిటీ కళాశాల సాంస్కృ తిక విభాగం నిర్వహించిన వివిధ సాహిత్య సాం స్కృతిక పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పా ల్గొని, నవవసంతాల రాష్ట్ర ప్రగతి తీరుతెన్నులను చర్చించారు. ఉపన్యాస, వ్యాసరచన, నృత్యం, పాటలు, చిత్రకళా పోటీలలో విద్యార్థులు అసమాన ప్రతిభాపాటవాలను ప్రదర్శించి, అందరి మన్ననలను అందుకున్నారు. వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విజయశ్రీ, ప్రతీక్ష, ఉమేర తబుసమ్, మల్లికార్జున్‌రెడ్డి తదితర విద్యార్థులు రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, దళిత బంధు, మిషన్ కాకతీయ వంటి పథకాలను విశ్లేషిస్తూ చర్చించడంతో పాటు తమ వ్యాసాల్లో ఆయా పథకాల ప్రయోజనాలను వివరించారు. మరికొంత మంది విద్యార్థులు తెలంగాణ వైతాళికులు, జాతీయోద్యమ నాయకుల చిత్రాలనువేశారు. కావ్య, ప్రశాంతి, కీర్తన, అంకిత, చిన్నారి తదితరులు తెలంగాణ సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. పాటల పోటీలో సునీల్ పాడిన తెలంగాణ జానపద గీతం అందరినీ ఆకట్టుకుంది. పూజ, విజయకాంత్ తదితరులు సంస్కృత శ్లోకాలను ఆలపించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను, సాంస్కృతిక విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాలభాస్కర్ అభినందించారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయలేరా?

- ఓయూలో మహాసదస్సుకు భారీ స్పందన
- సీఎం కేసీఆర్‌కు సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రశ్న
- ఓయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ రాష్ట్ర సదస్సు హాజరైన ప్రొ.హరగోపాల్,
- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మెన్ ప్రొ. టీ.పాపిరెడ్డి



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజ్ చేయలేరా అని...? ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో మహాసదస్సు నిర్వహించారు.రాష్ట్రంలో 12యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్"రాష్ట్ర మహా సదస్సును"ను నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయడానికి అడ్డుపడుతున్నది ఎవరు అని ఆయన అడిగారు. సమస్యపై సాక్షాత్తు ముఖ్యమంత్రి స్పందించినప్పుడు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రెగ్యులరైజేషన్ ఎందుకు కావడం లేదన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థులకు పాఠాలు చెబుతున్న వారికి అనేక రకాల పేర్లు పెట్టి అంతరాలు సృష్టించడం తగదన్నారు. యూనివర్సిటీ లలో కాంట్రాక్టు అధ్యాపకులకు అన్యాయం చేస్తూ చిన్న చూపు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులను బాధితులుగా మారుస్తున్నారన్నారు.

ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయడం అనేది వేల మంది కుటుంబాల సమస్యని, అంతేకాకుండా భద్రత, ప్రతిష్టకు సంబంధించిన అంశమని ఆయన వివరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రెగ్యులరైజ్ చేయడం కష్టమేమీ కాదన్నారు. ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ యూనివర్సిటీల భవిష్యత్తు కోసం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ప్రయివేటు యూనివర్సిటీల యజమాన్యాలు ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజ్ చేయకుండా రాష్ట్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు అర్థం లేదని ఆయన పేర్కొన్నారు. మానవత్వం లేని సంపద, అభివృద్ధి ఎవరికోసమని ఆయన ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఏ ఉద్యోగం లేని దానికంటే అభద్రతతో కూడిన ఉద్యోగం చాలా ప్రమాదం అన్నారు.విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మెన్ ప్రొ.టి.పాపిరెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 3000 పైచిలుకు టీచింగ్ పోస్టులు మంజూరైనవి ఉన్నా యని, ఇందులో కేవలం 800 మంది మాత్రమే పర్మనెంట్ ప్రొఫెసర్స్ ఉన్నా రని, 2000 పైగా అధ్యాపక పోస్టులు యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అందు వల్ల రాష్ట్రవ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 1300 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిభ అనుభవం కలిగి పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ రెగ్యులరైజేషన్ కాబడి విజయం సాధిస్తారని ధీ మా వ్యక్తం చేశారు. సదస్సుకు హాజరైన పత్రిక సంపాదకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజ్ చేసి ముఖ్య మంత్రి తన హామీని నిలబెట్టు కోవాలని సూచించారు. జేఎన్యుఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ మాజీ వీసీ పద్మావతి మాట్లాడుతూ. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సదస్సుకు హాజరైన ఓయూ తెలుగు శాకాధిపతి ప్రొ.సి కాశీం, ఓయు గణిత విభాగం హెడ్‌ప్రొ.కిషన్‌లు మాట్లాడారు. ఈ సదస్సుకు యూనివ ర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ స్టేట్ నాయకులు డాక్టర్ ఏ పరశురాం అధ్యక్షత వహించగా, డాక్టర్ డి ధర్మతేజ స్వాగత ఉపన్యాసం చేస్తూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫె సర్స్ తమ జీవితాలను వెలదీస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో యుసిటీ టీఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డాక్టర్ వేల్పుల కుమార్,టి వెంకటేశం,డాక్టర్ కరుణా కర్ రావు,డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ రాజేష్, డాక్టర్ భూమన్న, డాక్టర్ నారాయణ, దత్త హరి, డాక్టర్ చింతా శ్యాంసుందర్, డాక్టర్ యశ్వంత్,డా.ఉపేందర్, డా.ప్రేమయ్య డాక్టర్ వెంక టేశ్వర్లు. కృష్ణ ప్రసాద్, సురేష్, శివారెడ్డి, స్రవంతి రెడ్డి, సవిత,ఆనంద్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 12 యూనివర్సిటీల నుంచి కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి

- సీఐటీయు సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

రెజ్లర్లపై లైంగిక వేధింపులు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలు పులో భాగంగా సికింద్రాబాద్ జోన్‌కమిటీ ఆధ్వర్యంలో వార సిగూడ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం నిర్వహించారు. సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ సర్కార్ మహిళ క్రీడాకా రులపై అఘాయి త్యానికి పాల్ప డ్డారని అమ్మాయిలు ఆరోపిస్తూ, ఆందోళనలు చేస్తుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి మహిళల మానప్రా నాలకంటే ఓట్లే ముఖ్యమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు మధు, కృష్ణ,పర్శరాములు, ఎల్లయ్య, రాములు, నరసయ్య పాల్గొన్నారు.

మగువ తెగువ అభినందనీయం : ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థినీలు చదువుతోపాటు అభిరుచులకు అనుగుణంగా ఇతర రంగాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ అన్నారు. రాజా బహదూర్ వెం కటరామారెడ్డి మహిళాకళాశాల 12వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని నారా యణగూడలోని కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ స్త్రీలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆనందంగా ఉంటూనే ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులైన 938 మంది విద్యార్థినీలకు డిగ్రీ పట్టాలు, స్వర్ణ పతకాలను అందించారు. కార్యక్రమంలో ఓ యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఏం.రాములు, మహిళా కళాశాల కార్యదర్శి ప్రొఫెసర్ జి.సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ వసుం ధర, ప్రిన్సిపల్ డాక్టర్ జె. అచ్యుతాదేవి, కే. స్వప్న, డాక్టర్ కవిత, డాక్టర్ సుచిత్ర, బిందు పాల్గొన్నారు.

'ఇండియన్ పాడెల్ ఫెడరేషన్ సలహాదారుడిగా పుల్లెల గోపీచంద్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బ్యాడ్మింటన్ లెజెండ్ పుల్లెల గోపీచంద్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఇండియన్ పాడెల్ ఫెడరేషన్ (ఐపిఎఫ్) ప్రకటించడంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడా పాడెల్‌కు అద్భుతమైన ప్రోత్సాహం లభి స్తుందని ఫెడరేషన్ ప్రెసిడెంట్ స్నేహ అబ్రహం సెహగల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మ భూషణ్, ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీత అయిన గోపీచంద్, ప్రపంచ స్థాయి షట్లర్‌లను తయారు చేయడంలో తనదైన చెరగని ముద్ర వేశారని, ఇప్పుడు ఆయన తన అపారమైన నైపుణ్యం, అనుభవాన్ని తీసుకువస్తూ ఐపీఎఫ్ లో సలహాదా రుడిగా చేరడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ పాడెల్ ఫెడరేషన్‌తో తన భాగస్వామ్యం గురించి పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ ఇండియన్ పాడెల్ ఫెడరేషన్‌లో సలహాదారుడిగా చేరడం, భారతదేశంలో పాడెల్ అభివృద్ధికి దోహదపడడం పట్ల ఆనందంగా ఉందన్నారు.

ఎమ్మెల్యే అతని అనుచరులతో నాకు ప్రాణహాని



- కూకట్‌పల్లికి చెందిన ఓ మహిళ ఆవేదన

నవతెలంగాణ-బంజారాహిల్స్

రంగారెడ్డి జిల్లా శేర్‌లింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ అనుచరులతో కూకట్‌పల్లికి చెందిన ఓ మహిళను బెదిరింపులకు పాల్పడుతున్నారని అడ్వకేట్ శివ శంకర్ ఆరోపించారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఉన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు పుష్పవతిరెడ్డిపై దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. బాధితురాలు మాట్లాడుతూ సర్వే నెం. 100లో 1300 గజాల భూమిని కబ్జా చేశారని, కావాలని భూమి లాక్కోవడానికి చూస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇన్ని జరుగుతున్న కుకట్‌పల్లి పోలీసులు మాత్రం పట్టిం చుకోవడంలేదని ఆమె రోదిస్తూ ఆవేదన వెళ్లబుచ్చారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు వారు ఎటువంటి కేసు నమోదు చేయలేద న్నారు. స్థానిక కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు నవీన్ మాధవరావు, మద్దతుదారులు కొట్టి దాడి చేసి ఒక సెల్‌ఫోన్ లక్ష ఇరవై వేలు, పత్రాలు, లాక్కొని వెళ్లారని,నన్ను అనునిత్యం వేధిస్తున్నరని తెలిపారు. పౌర హక్కుల సంఘం నేత సిహెచ్ బాలకృష్ణ రావు మాట్లాడుతూ బాధితురాలు పుష్పవతికి చెందిన 1300 గజాల భూమిని వేరే వ్యక్తులు కబ్జా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ సివిల్ లిబరేషన్ అధ్యక్షులు సిహెచ్.బాలకృష్ణరావు ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

బీసీ జాబితాలోని 130 కులాలకు రూ. లక్ష పథకాన్ని అమలు చేయాలి

- ముఖ్యమంత్రి ప్రకటించిన బీసీ బంధు పథకం వెంటనే అమలు చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్ మెట్

రాష్ట్ర ప్రభుత్వం 14 బీసీ కుల వృత్తుల వారికి లక్ష సబ్సిడీ రుణం ఇస్తామని ప్రకటించిందని... 14 కులాలతో పా టు బీసీ జాబితాలోని 130 కులాలకు కూడా లక్ష రూపా యలు పథకాన్ని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ అధ్యక్షతన బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లా డుతూ బిసి కార్పొరేషన్ కు 100 కోట్లు బడ్జెట్ విడుదల చేశారు. ఇది ఏ మూలకు సరిపోదు రాష్ట్రంలోని 62 లక్షల బీసీ కుటుంబాలు ఉన్నాయని, అందరికీ సబ్సిడీ రు ణాలు ఇవ్వడానికి 10 వేల కోట్లు బడ్జెటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ఈడీ పోస్టులు ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న ఐదు లక్షల 77 వేల మందికి వెంటనే రుణాలు అందించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, సుధాకర్, వేముల రామకృష్ణ, సి.రాజేందర్, నిమ్మల వీరన్న , భూపేష్ సాగర్, మోడి రామ్ దేవ్ పాల్గొన్నారు.

ఆరోగ్య లక్ష్మి పథకం అమలయ్యేలా అధికారులతో సమీక్ష

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-అడిక్‌మెట్

అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం అమలు అయ్యేలా అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరు సంవత్స రాల కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకి, గర్భిణులకు ప్రతిరోజూ ఒక పోషకమైన భోజనాన్ని అందిస్తోన్న ఆరోగ్యలక్ష్మి అమలుపై సదుపాయాలను పరిశీలించామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోని వసతులు, లభించే లబ్ది వివరాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నగర యువ నాయకులు వినయ్ కుమార్, నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్, దోనేటి సత్యం, ఆనంద్‌రావు అంగన్వాడీ టీచర్ నర్సమ్మ, ఆయా మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సివరేజ్ వ్యవస్థను ఆధునికరిస్తాం

పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ లో సివరేజ్ వ్యవస్థను ఆధునికరి స్తున్నామని, సివరేజ్ పైప్‌లైన్‌ల ఏర్పాటు పూర్తి చేసిన వెంటనే రోడ్ల పునర్నిర్మాణం పనులు చేపడతామని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ తెలిపారు. గురువారం రాత్రి చింతబవిలో దాదాపు రూ.70 లక్షల ఖర్చుతో చేపడుతున్న సివరేజ్ పనులను డిప్యూటీ స్పీకర్, మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసురి సునీత, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతబవి ప్రాంతాన్ని సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసురి సునీత మాట్లాడుతూ స్థానిక సమస్యలపై వెంటనే స్పందిస్తున్నామని, డిప్యూటీ స్పీకర్ చొరవతో డివిజన్ అభివృద్ధికి నిధులు సాధించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్‌లతో పాటు జలమండలి డీజీఎం సరిత, అధికారులు నిఖిత, విశ్వ తేజ పాల్గొన్నారు.

సనత్‌నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యం

-కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రథమ లక్ష్య మని కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల రెడ్డి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. డివి జన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. మంత్రి సహాయ సహకారాలతో సనత్‌నగర్ డివిజన్‌లో అనేక అభివృద్ధి పను లు చేపట్టినట్టు తెలిపారు. ఏ డివిజన్‌లో జరగని అభివృద్ధి సనత్‌నగర్ డివిజన్‌లో జరిగినట్టు తెలిపారు. దాదాపుగా రూ.30 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేసినట్టు తెలి పారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్టు తెలిపారు. డివిజన్‌ను హైదరాబాద్‌లోని అన్ని డివిజన్ల కంటే ఆదర్శంగా తీర్చిదిద్దు తున్నామని తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

-మాజీ కార్పొరేటర్ శేషు కుమారి



నవతెలంగాణ-బేగంపేట్

ఆలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తాననీ, ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని మాజీ కార్పొరేటర్ శేషు కుమారి అన్నారు. బుధవారం ఎస్ఆర్ నగర్ సుందర్ నగర్ లోని హరిజన బస్తీ లోని శ్రీ పోచమ్మ, దుర్గామాత ఆలయంలో తొమ్మిదేండ్లు పూర్తయిన సందర్భంగా దుర్గామాత కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టల శేఖర్, రామచందర్, యాదగిరి, నర్సింగరావు, రాములు ప్రభాకర్, మోహన్, కృష్ణ, గోపాల్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

అగర్వాల్ సమాజ్ సేవలు ప్రశంసనీయం


- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

చేప మందు ప్రసాదం కోసం వచ్చే ఆస్తమా రోగులకు వారి కుటుంబ సభ్యులకు 24 గంటలు ఉచిత అల్పా హారం, భోజన సౌకర్యం, వైద్య శిబిరం కల్పించడం వంటి అగర్వాల్ సమాజ్, తెలంగాణ సేవలు ప్రశంసనీ యమని పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్, నాంపల్లి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని హరినాథ్‌గౌడ్ నేతృత్వంలో మృగశిర కార్తె సందర్భంగా చేప మందు ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్, తెలంగాణ ఆధ్వ ర్యంలో నిర్వ హిస్తున్న 24 గంటల ఆహార పంపిణీ కేంద్రాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఆస్తమా రోగులకు వారి కుటుంబసభ్యులకు ఉచిత అల్పాహారం అందజేశారు. అనం తరం మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుండి వచ్చే ఆస్తమా రోగులకు రోజుకు 50 వేల మందికి అగర్వాల్ సమాజ్, తెలంగాణ ఉచిత అల్పాహారం, భోజన సౌకర్యం, తాగునీరు కల్పించడం అభినందనీయం అని పేర్కొ న్నారు. తెలంగాణ ప్రభుత్వ హోం శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి, ఐపిఎస్, జితేందర్‌లు మాట్లాడుతూ పేదలకు దూరమవుతున్న విద్య, వైద్యారోగ్య విషయాలపై దృష్టిపెట్టి ఉచిత విద్యాలయాలను, ఆసుపత్రులను, వైద్య శిబి రాలను నిర్వహించాలని కోరారు. కోరారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్, తెలంగాణ అధ్యక్షులు అంజనీ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్ పసారి, కార్యదర్శి కపూర్ చాంద్ గుప్తా, సహాయ కార్యదర్శి సతీష్ కుమార్ అగర్వాల్, కోశాధికారి రాకేష్ కుమార్ జలన్, అన్నదాన శిబిరం కో కన్వీనర్ లు సంజయ్ గుప్తా, నవీన్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు, సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్



-హోంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-అంబర్‌పేట

కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగంగా మారిందని బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇలాంటి సంక్షేమ పథకాలు లేవని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గం పరిధిలో మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో జరిగిన సంక్షేమ సంబరాల్లో అంబర్ పేట ఎమ్మార్వో సిహెచ్ లలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి మహమూద్‌అలీ, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు ఇ. విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌లు హాజరయ్యారు. హోం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ము బారక్, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో నాణ్య మైన ఉచిత విద్యా, పెన్షన్లు, ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ల ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు వంటి పథ కాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నా య న్నారు. నియోజకవర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణు గోపాల్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష యాదవ్,డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్,ఎర్ర భీష్మ దేవ్, చంద్రమోహన్, మేడి ప్రసాద్, నాయకులు పులిజాల గేల్వయ్య,మోర శ్రీరాములు ముదిరాజ్, నరసింహారెడ్డి, రామారావు యాదవ్, మణికంత, ఆర్కే బాబు,రేడపాక రాము, ఆమునూరి సతీష్ బాబ్లీ, భూపతి లక్ష్మణ్, మహేష్ ముదిరాజ్, నర్సింగ్ ముదిరాజ్, పల్లవి, ఉమాదేవి,తదితర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 100 సీట్లలో విజయం సాధిస్తాం

ముషీరాబాద్ :

త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ వంద సీట్లలో విజయం సాధించి మరోసారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని కషిష్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవంలో భాగంగా సంక్షేమ సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర హోంశాఖ మంత్రి అలీ, స్థానిక ఎమ్మెల్యే, ముఠా గోపాల్ హైదరాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్ కుమార్, ముషీరాబాద్ ఎమ్మార్వో అయ్యప్ప ,హిమాయత్ నగర్ ఎమ్మార్వో మల్లేశం, ముషీరాబాద్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య హాజరయ్యారు. మహమూద్ అలీ మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెంటారెడ్డి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే రైతులకు మేలు

గడపగడపకు సంక్షేమ పథకాలు -ఎడ్ల సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు పేదలకు వృద్ధులకు వితంతులకు అనేక సంక్షేమాలు అందుతున్నాయని బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల వేడుకల్లో భాగంగా అంబర్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సిహెచ్ లలితను, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాస్ ఆఫీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో ప్రతి ఆడబిడ్డ ఆసరా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, కే మురళీకృష్ణ, విజితా రెడ్డి,బీపీ రమణ, దుర్గ, వెంకటమ్మ, నాగమణి, అండాలు, జనార్ధన్, చందర్ చారీ, శంకర్, జెడి రాహుల్, బాబా గౌస్ పాషా,దిలీప్, ప్రకాష్ రెడ్డి,యూసఫ్, సాయిపూర్ణ, దేవి, లతీఫ్, అనీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- అంబర్‌పేట:

అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తిచేయా లని బాగ్ అంబర్ పేట కార్పొ రేటర్ బి.పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటం వాటర్ వర్క్స్ మేనేజర్ మాజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, డ్రయి నేజ్ సూపర్వైజర్ లక్ష్మణ్‌తో కలిసి ఎరుకల బస్తిలో మంచినీటి పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరుకల బస్తిలో కలుషిత మంచినీటి సమస్య పరిష్కారం కొరకు నూ తన మంచినీటి పైప్‌లైన్లు వేయిం చినట్లు, డ్రయినేజీ పనులు పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల శ్రీనివాస్, రమేష్ ముదిరాజ్, చిట్టిబాబు, యాదగిరి, రామ్ రెడ్డి, స్వామి, సునంద, షరీఫ్, కనకలక్ష్మి, బాలకృష్ణ గౌడ్,నర్సింగ్‌రావు ముదిరాజ్, రోహిత్‌గౌడ్, గౌతమ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సాగర్ యాదవ్ మృతి

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడు సాగర్ యాదవ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ప్రగతి నగర్ అభివృద్ధి కమిటీ నాయకులు డీ. దయాకర్ రెడ్డి , చల్ల సుధీర్ రెడ్డి, కొలను గోపాల్ రెడ్డి, రంగరాయ ప్రసాద్, చెట్ల దివాకర్‌లు సాగర్ యాదవ్ నివాసంలోమృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దైరతుల్ మారిఫిల్‌లో నిధుల గోల్‌మాల్

- ముగ్గురు నిందితులపై కేసు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఉస్మానియా యూనివర్సిటీలోని దైరతుల్ మారిఫిల్ విభాగంలో నిధులు గోల్‌మాల్ కావడం సంచలనం రేపింది. దైరతుల్ మారిఫిల్ విభాగంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు గత కొద్ది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు ఉస్మానియా యూనివర్సిటీ ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లారు. వేతనాలు చెల్లించలేదని అంతర్గత విచారణ కొనసాగించిన అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 11న దైరతుల్ మారిఫిల్ డైరెక్టర్, కార్యదర్శి పీ.లక్ష్మీనారాయణ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ నాయక్, ఎస్ఐ సీహెచ్ రవి కేసును సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు సీసీఎస్ ఎస్ఐలు నజీరోద్దీన్, ఎస్ఐ ఎం.సింధూజాలు విచారణ చేపట్టారు. 2021-22 బడ్జెట్‌కు సంబంధించి ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు విడుదలైనట్టు గుర్తించారు. అప్పట్లో సూపరెంటెండ్‌గా పనిచేసిన సయ్యద్ సయాదుద్దీన్ మాఫ్రూబీ, అకౌంటెంట్ ఎండీ జహీరుద్దీన్‌లు గుట్టుచప్పుడు కాకుండా నిధులను గోల్‌మాల్ చేసినట్టు పోలీసులు తేల్చారు. వేతనాల పేరుతో 29-09-2021లో దాదాపు రూ.1,12,50,000 డబ్బులను విత్‌డ్రా చేసిన నిందితులు ఉద్యోగులకు మాత్రం వేతనాలు చెల్లించలేదు. పదవీవిరమణ పొందిన డాక్టర్ మెహబీన్ అక్తర్‌తో కలిపి ఇద్దరు నిందితులు ఉన్నతాధికారులకు తెలియకుండా అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించారు. అధికారులు ముగ్గురిపై వివిధ సెక్షన్లపై కేసులు నమోదు చేశారు.

ఎన్‌ఆర్‌ఈసీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఐసిఈటిఈటి) 2023 సదస్సును రెండు రోజులపాటు నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొ. బి. రాజేంద్ర నాయక్, గౌరవ అతిథులుగా నీట్ వరంగల్ ప్రొ. రవికుమార్, సింగపూర్ నయంగు టెక్నాలజీస్ యూనివర్సిటీ ప్రొ. వీరపాండియన్ వీరాస్వామిలు విచ్చేయగా, సదస్సును ఉద్దేశించి బి. రాజేంద్ర నాయక్ మాట్లాడారు. ఇలాంటి సదస్సుల వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివద్ధి చేసే నిపుణులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ అనేకమంది నిపుణుల పరిశోధన అనుభవాలను పంచుకోవడానికి ఈ వేదిక దోహదపడుతుందన్నారు. ప్రొ. వీరపాండియన్ వీరస్వామి మాట్లాడుతూ విభిన్న రంగాల నుంచి వచ్చిన నిపుణుల అనుభవాలను, వారి రంగాలలో జరిగే అభివద్ధిని పంచుకోవడానికి ఈ సదస్సు ఉపయోగకరమన్నారు. కొత్త ఆలోచనలు అలవారడానికి, సంక్లిష్ట సమస్యలను వినూత్న పరిష్కారాలు ఆవిష్కరించబడతాయని తెలిపారు. ఈ సదస్సుకి అంతర్జాతీయ స్థాయి నుండి ప్రముఖులు పాల్గొని వారి ఆలోచన అనుభవాలను పంచుకోవడం అభినందించేదగ్గ విషయమని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ ఆర్ లోకనాథం మాట్లాడుతూ వివిధ రంగాల నుంచి వచ్చిన నిపుణుల అనుభవాలను, వారు సాధించిన అభివద్ధిని పంచుకోవడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుంది అని తెలిపారు సాంకేతికత పరిజ్ఞానం ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థులలో మరింతగా పెంపొందించొచ్చు అన్నారు. ఇలాంటి సదస్సులు తరచు ఏర్పాటు చేసేలా చూస్తామని కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి తెలిపారు . ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి రాష్ట్రాల నుంచి అధ్యాపకులు విద్యార్థులు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె. నరసింహ రెడ్డి పాల్గొనగా కన్వీనర్ గా డా.శోభన్, ఆర్గనైజింగ్ చైర్ గా లక్ష్మీ శ్రీ వ్యవహరించారు.

సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు పొందని ఇల్లు లేదు

నవతెలంగాణ-దుండిగల్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని బహదూర్‌పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన "తెలంగాణ సంక్షేమ సంబురాలు"లో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్దిదారులు బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా తమకు జరిగిన మేలును వివరిస్తూ సీఎం కేసీఆర్ కి కతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే రెసిడెన్షియల్ స్కూళ్లలో నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి అనేక సౌకర్యాలు కల్పించిన నేపథ్యంలో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 63 మంది సీఎంఆర్ఎఫ్ పథకం లబ్దిదారులకు రూ.25,18,500/- విలువ గల చెక్కులు, 94 మంది కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ లబ్దిదారులకు రూ.94,10,000/- విలువ గల చెక్కులను ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా 4596 మందికి రూ.28.16 కోట్లు, కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ ద్వారా 10,777 మందికి రూ.102.54 కోట్లు, ఆసరా పింఛన్లు 30,572 మందికి నెలకు రూ.6.62 కోట్లు, సంవత్సరానికి రూ.79.54 కోట్లు, దళిత బంధు ద్వారా 100 మందికి రూ.10 కోట్లు, జీహెచ్ఎంసీ పరిధిలో డ్వాక్రా 7799 గ్రూపులకు రూ.452 కోట్ల 95 లక్షలు, దుండిగల్ లో 688 గ్రూపులకు రూ. 42 కోట్ల రుణాలు, 363 మందికి రూ.5.1 కోట్ల ఖర్చుతో గొర్రెల పంపిణీ.. ఇలా మొత్తం రూ.261 కోట్ల రూపాయల విలువ చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు కులవత్తుల వారు 11 మందికి లక్ష రూపాయల పంపిణీ పథకం ప్రారంభించి.. రూ.11 లక్షలు ఆర్థిక ప్రేరణ కింద అందజేయడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనలో సంక్షేమ ఫలాలు పొందని ఇల్లు లేదన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీలు, ఎమ్మార్వోలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం పేద, మధ్యతరగతి ప్రజల్లో వెలుగు నింపుతుందని తప్పక సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం మార్చి 28 నుంచి జూన్ 9 వరకు ఆదర్శనగర్ కమిటీ హాల్ లో కొనసాగిందని తెలిపారు. సుమారుగా 2,500 మంది కి కంటి పరీక్షలు చేశారని చెప్పారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆదర్శనగర్ కమిటీ హాల్ లో కండ్ల స్క్రీనింగ్ పరీక్షలను ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు, మెడికల్ అధికారిని డాక్టర్. జెఎస్ఆర్ శిరీష నిర్వహించారన్నారు. అత్యవసరమైన వారికి కండ్లజోళ్లను పంపిణీ చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్వ శంకరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పక్షపాతి అని తెలిపారు .అనంతరం డాక్టర్ తోపాటు సిబ్బందిని హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులతో పాటు సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఉపాధ్యక్షురాలు ఏం .దుర్గ ,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ,కోశాధికారి నాగ భూషణం, డైరెక్టర్లు నాగదేశి రవికుమార్, నాంచారమ్మ, చంద్రశేఖర్, సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరరావు, నారాయణ, సిబ్బంది డిఈవో షాహిద్ అహ్మద్, ఆప్తోమెట్రిస్ట్ రాజ్ కుమార్, ఏఎన్ఎం సౌందర్య, ఆశ వర్కర్లు సునిత, సుగుణమ్మ ,ఇబ్రహీం బీ ,స్థానికులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్లను వేధింపులకు గురి చేస్తున్న డిపో మేనేజర్ సుధాకర్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ నాయకులు డిమాండ్ చేశారు. మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిధిలో కొంత మంది కండక్టర్లు మే నెలలో డే పాసులు అత్యల్పంగా విక్రయించారని కారణంతో వారి ఫోటోలు,పేర్లతో సహా డిపో పరిదిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రదర్శించడం పట్ల బీజేపీ మున్సిపల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిపో ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర అమోఘమైందని, టార్గెట్ల పేరిట వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. తక్షణమే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పుష్కరించాలని కోరారు. సమాచారం అందుకున్న ఎస్సైలు రఘు రాం, మురళీధర్ సిబ్బందితో డిపోకు చేరుకొని బీజేపీ నాయకులతో మాట్లాడి వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాల్టీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మైసరి రాజు, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, మండల ప్రధాన కార్యదర్శి పోచయ్య, కిషన్, నాయకులు సత్యనారాయణ, ఎస్టీ మోర్చా నాయకులు రాథన్ రాథోడ్, సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎస్సై కన్నుమూత

- అధికార లాంఛనాలతో ఎస్సై ప్రభాకర్ రెడ్డి అంత్యక్రియలు పూర్తి

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ప్రభాకర్ రెడ్డి గురువారం రాత్రి గుండెపోటుతో కన్ను మూశారని ఆయన కుటుంబీకులు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా నకిరికల్‌లో జన్మించారు. ప్రభాకర్ రెడ్డి అన్న సైతం చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. 2014 బ్యాచ్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి కొంతకాలంగా దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయనకు భార్య, 3 ఏండ్ల కుమార్తె ఉన్నారు. శుక్రవారం నకిరేకల్ లోని సొంత ఇంటి వద్ద అధికార లాంచనాలతో పోలీస్ అధికారుల సమక్షంలో అంత్రక్రియలు నిర్వహించారు.

రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి

- పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి

నవతెలంగాణ-కూకట్ పల్లి



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల ఆదేశాల మేరకు సేవలో భాగంగా కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో, చింతల్‌లోని ఆర్.ఎం.సి ఆస్పత్రి సౌజన్యంతో శనివారం ఉదయం 7 గంటల నుంచి ఏర్పాటు చేయనున్న రక్త దాన శిబిరం, ఉచిత హెల్త్ చెకప్, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులందరూ ఏడాదిలో కనీసం మూడు సార్లు రక్తదానం చేయడం మంచిదన్నారు. ఆదే విధంగా ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒకటి వరకు ఉచిత చెవి, వినికిడి పరిక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు ప్రతి ఒక్కరు హాజరై రక్తదానం, ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని చంద్రారెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-దుండిగల్



కొంపల్లి మున్సిపాల్టీకి చెందిన ఆశమ్మ, తేజ అనారోగ్యంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్సీ.. ఆశమ్మకు రూ.40,500 లు, ఎం.తేజకు రూ.60 వేలను మంజూరు చేయించి శుక్రవారం శంభీపూర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పద్మారావు , కౌన్సిలర్ శంభీపూర్ కష్ణ , కొంపల్లి కో ఆప్షన్ సభ్యురాలు మంగమ్మ, నాయకులు రావల్ కోల్, సాయికిరణ్ గౌడ్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎర్రటి ఎండలో గ్రామీణ ప్రాంతా మహిళలు మామిడి పండ్లు అమ్మడం చూసి చెలించిపోయి గొడుగులు ఇచ్చిన సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ఇటీవల బాలాజీ నగర్ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మండలపు సాయిబాబు చౌదరి సతీమణి రోజా దేవి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సినీ నటుడు, మాజీ ఎంపీ మురళీ మోహన్ శుక్రవారం కేపీహెచ్‌బీ సర్దార్ పటేల్ నగర్‌లోని సాయిబాబు చౌదరి నివాసానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సాయిబాబా చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.

వరద నీటి కాల్వ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

నవతెలంగాణ-కేపీహెచ్బీ

వరద నీటి కాల్వ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నంద మూరి నగర్ కాలనీ లో రూ.40.00 లక్షల వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, పనులలో వేగం పెంచాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారం తో నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి తీర్చిదితానన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, జలమండలి అధికారులు డిజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రశాంతి , బీఆర్ ఎస్ నాయకులు పోతుల రాజేందర్,ప్రసాద్, అంజయ్య, కోటిరెడ్డి, శ్రీనివాస్ రావు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ హిల్స్ మొంటేస్సోరి స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం 129 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన " స్ప్రింగ్ హిల్స్ మొంటేస్సోరి స్కూల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి అరుణ, రాందాస్, ఎం మాధవి లత, డి సజనస్థానిక సీనియర్ నాయకులు మన్నె బాలేష్, విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నాయి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కూకట్‌పల్లిలో రాష్ట్ర సంక్షేమ సంబరాల కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై 118 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూకట్‌పల్లి నియోజకవర్గంలో 44 వేల మంది లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందజేశామన్నారు. తెలంగాణ రాకముందు కూకట్ పల్లిలో తాగటానికి నీరు లేక నరకయాతన అనుభవించేవారు, అలాంటి కూకట్‌పల్లిలో నేడు ఇంటింటికి నీళ్లు, 24 గంటలు కరెంటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలు సైతం రాష్ట్ర అభివృద్ధిని చూసి పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ వైపు చూస్తున్నాయని, ఒకవైపు సాఫ్ట్‌వేర్ కంపెనీలు మరోవైపు పరిశ్రమల ద్వారా లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత మంత్రి కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. అబద్దాలతో పబ్బం గడుపుకునే కాంగ్రెస్, బీజేపీలు ఏనాడైనా పేదల గురించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ బీజేపీ ప్రభుత్వం పేదల కడుపు కొడుతున్నదని అలాంటి పార్టీకి రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. సంక్షేమ అందుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ పేదింటి కుటుంబాలను ఆదుకున్నాడని, చనిపోవడానికి సిద్ధంగా ఉన్న కుటుంబాలు సైతం దళిత బంధు ద్వారా వ్యాపారాలు పెట్టుకొని నలుగురికి ఉపాధి కల్పిస్తూ నేడు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎమ్మార్వోలు గోవర్ధన్, అహల్య, డీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువవ్వడానికి టీఎస్ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలు

- పేట్ బషీర్ బాగ్ ఇన్‌స్పెక్టర్ రాజు
- విలేజ్ బస్సు ఆఫీసర్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-శామీర్‌పేట



విలేజ్ బస్సు ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా టీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మరింత చేరువవుతుందని పేట్ బషీర్ బాగ్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు అన్నారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్, చైర్మెన్ అదేశాలమేరకు తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజల్ గ్రామంలో శుక్రవారం టీఎస్ఆర్టీసీ హకీంపేట్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో విలేజ్ బస్ ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పేట్ బషీర్ బాగ్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా హకింపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డిపో పరిధిలో ఉన్న ముఖ్యమైన కాలనీలు, గ్రామాల్లో బస్ ఆఫీసర్లుగా కొందరి ఉద్యోగులను నియమించడం జరిగిందని తెలిపారు. నెలలో రెండుసార్లు విలేజ్‌లో గాని కాలనీలో గాని బస్సుల సమయపాలన, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, వివరాలు తెలుసు కుంటూ ప్రయివేటు వాహనాల్లో ప్రయాణించకుండా, ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించే విధంగా ప్రయాణికులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విలేజ్‌లోని , కాలనీలోని ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కషి చేయడమే విలేజ్ బస్సు ఆఫీసర్ ముఖ్య కర్తవ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా వివాహ శుభకార్యాలకు, విహార యాత్రలకు, ఏ కార్యక్రమానికైనా స్పెషల్ బస్సులు కావాల్సిన వారు విలేజ్ బస్సు ఆఫీసర్లను సంప్రదించవలెనని సూచించారు. ప్రస్తుతం శుభ కార్యాలకు 10 శాతం డిస్కౌంట్‌తో స్పెషల్ బస్సులు బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. అనంతరం విలేజ్ బస్సు ఆఫీసర్లకు కిట్టు, ఐడీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణ, వెంకటేశ్వర్, రాములు, గోపు శ్రీనివాస్, పవన్ కుమార్ యాదవ్, శ్రీశైలం, మౌలానా, ప్రయాణికులు జయపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తా



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో శుక్రవారం సుమారు రూ. 95 లక్షల వ్యయంతో నూతనంగా కాంపౌండ్ వాల్, పార్క్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ , మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు అల్లాపూర్ డివిజన్ రోడ్లు డ్రయినేజీ వ్యవస్థ లేక ఎంతో అస్తవ్యస్తంగా ఉండేదన్నారు. అల్లాపూర్ డివిజన్‌కు చుట్టుపక్కల ఫ్లై ఓవర్లు, సుందరమైన రోడ్లు, మంచినీటి పైప్‌లైన్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. డివిజన్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల అయిలయ్య, డీఈ ఆనంద్, ఎఈ రంజిత్. తదితరులు పాల్గొన్నారు.



అజింక్య ఆదుకున్నా..!

• రహానె, ఠాకూర్ అర్ధ సెంచరీలు • భారత్ తొలి ఇన్నింగ్స్ 296/10
• ఆసీస్ ప్రస్తుత ఆధిక్యం 296 పరుగులు • ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్

అజింక్య రహానె (89) ఆపద్బాంధవుడి పాత్ర పోషించినా.. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్ కష్టాల్లోనే కొనసాగుతుంది. శార్దుల్ ఠాకూర్ (51)తో కలిసి ఎనిమిదో వికెట్‌కు 109 పరుగులు జోడించిన రహానె భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో గౌరవప్రద స్కోరు అందించాడు. రహానె, ఠాకూర్ అర్థ సెంచరీలతో భారత్ 296 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 173 పరుగుల భారీ ఆధిక్యం దక్కించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో 123తో కలిపి ఆస్ట్రేలియా ప్రస్తుత ఆధిక్యం 296 పరుగులు.

నవతెలంగాణ-కెన్నింగ్టన్

ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియా జోరు కొనసాగుతుంది. అజింక్య రహానె (89, 129 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్), శార్దుల్ ఠాకూర్ (51, 109 బంతుల్లో 6 ఫోర్లు) అర్ధ సెంచరీలతో పోరాడినా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులకే కుప్పకూలింది. 173 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకున్న ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో వేగంగా పరుగులు రాబడుతుంది. ఉస్మాన్ ఖవాజ (13), డెవిడ్ వార్నర్ (1), ట్రావిశ్ హెడ్ (18), స్టీవ్ స్మిత్ (34) నిష్క్రమించినా.. మార్నస్ లబుషేన్ (41 నాటౌట్, 118 బంతుల్లో 4 ఫోర్లు), కామరూన్ గ్రీన్ (7 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో 123/4తో ఆడుతున్న ఆస్ట్రేలియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 296 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. దీంతో నేడు ఉదయం సెషన్ మ్యాచ్ ఫలితాన్ని శాసించే అవకాశం ఉంది.

ఆదుకున్న రహానె, ఠాకూర్ : ఓవర్‌నైట్ స్కోరు 151/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ ఆరంభంలోనే వికెట్ కీపర్ బ్యాటర్ కె.ఎస్ భరత్ (5) వికెట్ కోల్పోయింది. ఓవర్‌నైట్ స్కోరుకు ఒక్క పరుగూ జోడించని భరత్ బొలాండ్‌కు బొల్తా పడ్డాడు. ఇక్కడ అజింక్య రహానెతో జతకట్టిన శార్దుల్ ఠాకూర్ భారత ఇన్నింగ్స్‌లో తొలి శతక భాగస్వామ్యం నమోదు చేశాడు. రహానె, శార్దూల్ జోడికి ఆసీస్ కంగారు ఫీల్డింగ్ సైతం ఉపయుక్తమైంది. బౌండరీల కోసమే ప్రయత్నించకుండా వికెట్ల మధ్య చురుగ్గా పరుగు తీశారు. స్ట్రయిక్‌రొటేషన్‌కు తోడు అప్పుడప్పుడూ బౌండరీలనూ పలకరించటంతో స్కోరు బోర్డుకు ముందుకు కదిలింది. ఓవల్ పిచ్‌పై సౌకర్యవంతంగా బ్యాటింగ్ చేసిన రహానె హుక్ షాట్‌తో సిక్సర్ బాది 92 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. 22 ఓవర్ల పాటు సుమారు ఐదు రన్‌రేట్‌తో పరుగులు సాధించిన రహానె, శార్దుల్.. భారత్‌ను ఫాలోఆన్ ప్రమాదం నుంచి బయటపడేశారు. లంచ్ విరామ సమయానికి భారత్ 260/6తో మెరుగైన స్థితిలో నిలిచింది.



కానీ రెండో సెషన్లో కంగారూ పేసర్లు జోరందుకున్నారు. అజింక్య రహానె రెండో సెషన్లో పాట్ కమిన్స్‌కు చిక్కాడు. కెరీర్ 26వ అర్థ సెంచరీతో పాటు టెస్టుల్లో 5000 పరుగుల మైలురాయి అందుకున్న రహానె.. ఆ ఘనత సాధించిన 13వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇక, సహచర టెయిలెండర్లతో కలిసి శార్దుల్ ఠాకూర్ పోరాటం కొనసాగించాడు. ఆరు ఫోర్లతో 108 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన శార్దుల్ ఠాకూర్.. ఈ మైదానంలో వరుసగా మూడో అర్ధ సెంచరీ సాధించాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ రికార్డును శార్దుల్ ఠాకూర్ సమం చేశాడు. అర్ధ సెంచరీ అనంతరం ఠాకూర్ నిష్క్రమించగా.. భారత్ తొలి ఇన్నింగ్స్ 296 పరుగుల వద్ద ముగిసింది. 69.4 ఓవర్లలోనే భారత్ పది వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 173 పరుగుల ఆధిక్యం సంపాదించింది. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్ (3/83), బొలాండ్ (2/59), కామెరూన్ గ్రీన్ (2/44), స్టార్క్ (2/71) రాణించారు.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 469/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : రోహిత్ (ఎల్బీ) కమిన్స్ 15, గిల్ (బి) బొలాండ్ 13, పుజార (బి) గ్రీన్ 14, కోహ్లి (సి) స్మిత్ (బి) స్టార్క్ 14, రహానె (సి) గ్రీన్ (బి) కమిన్స్ 89, జడేజా (సి) స్మిత్ (బి) లయాన్ 48, భరత్ (బి) బొలాండ్ 5, ఠాకూర్ (సి) అలెక్స్ (బి) గ్రీన్ 51, ఉమేశ్ (బి) కమిన్స్ 5, షమి (సి) అలెక్స్ (బి) స్టార్క్ 13, సిరాజ్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 29, మొత్తం :(69.4 ఓవర్లలో ఆలౌట్) 296.

వికెట్ల పతనం : 1-30, 2-30, 3-50, 4-71, 5-142, 6-152, 7-261, 8-271, 9-294, 10-296.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 13.4-0-71-2, పాట్ కమిన్స్ 20-2-83-3, బొలాండ్ 20-6-59-2, కామెరూన్ గ్రీన్ 12-1-44-2, నాథన్ లయాన్ 4-0-19-1.

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ : ఖవాజ (సి) భరత్ (బి) ఉమేశ్ 13, వార్నర్ (సి) భరత్ (బి) సిరాజ్ 1, లబుషేన్ నాటౌట్ 41, స్మిత్ (సి) ఠాకూర్ (బి) జడేజా 34, హెడ్ (సి,బి) జడేజా 18, గ్రీన్ నాటౌట్ 7, ఎక్స్‌ట్రాలు : 9, **మొత్తం : (44 ఓవర్లలో 4 వికెట్లకు) 123.**

వికెట్ల పతనం : 1-2, 2-24, 3-86, 4-111.

బౌలింగ్ : మహ్మద్ షమి 10-4-17-0, మహ్మద్ సిరాజ్ 12-2-41-1, శార్దుల్ ఠాకూర్ 6-1-13-0, ఉమేశ్ యాదవ్ 7-1-21-1, రవీంద్ర జడేజా 9-3-25-2.

ఫైనల్లో జకోవిచ్

సెమీస్‌లో అల్కరాజ్‌పై విజయం



పారిస్ (ఫ్రాన్స్) : సెర్బియా స్టార్, మూడో సీడ్ నొవాక్ జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోకి ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాజ్‌పై 4-1తో గెలుపొందిన జకోవిచ్ కెరీర్ 34వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పోరుకు చేరుకున్నాడు. మూడున్నర గంటల పాటు సాగిన సెమీఫైనల్ సమరంలో 6-3, 5-7, 6-1, 6-1తో నొవాక్ జకోవిచ్ మెరుపు విజయం నమోదు చేశాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో వరుసగా 20వ విజయం నమోదు చేసిన జకోవిచ్.. ఆదివారం జరిగే టైటిల్ పోరులో అలెగ్జాండర్ జ్వెరెవ్, కాస్పర్ రూడ్‌లలో ఒకరితో పోటీపడనున్నాడు.

టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్ సెమీఫైనల్లో నిలువలేకపోయాడు. మూడో సీడ్ నొవాక్ జకోవిచ్‌కు ఫైనల్ బెర్త్ అప్పగించక తప్పలేదు. సవాల్‌తో కూడిన సెమీస్‌లో ఫిజికల్ సామర్థ్యం పరంగా అల్కరాజ్ అలిసిపోయాడు. జకోవిచ్‌కు గట్టి పోటీ ఇవ్వలేకపోయాడు. తొలి సెట్‌ను 6-3తో గెల్చుకున్న జకోవిచ్.. రెండో సెట్‌ను 5-7తో చేజార్చుకున్నాడు. కానీ ఆ తర్వాత వరుస సెట్లను 6-1, 6-1 తేడాతో సొంతం చేసుకుని సత్తా చాటాడు. ఎనిమిది ఏస్‌లు, ఏడు బ్రేక్ పాయింట్లు సాధించిన జకోవిచ్.. పాయింట్ల పరంగా 128-100తో పైచేయి సాధించాడు. జకోవిచ్ 23 గేములు గెల్చుకోగా.. అల్కరాజ్ 12 గేములతో సరిపెట్టుకున్నాడు. జకోవిచ్ 39 విన్నర్లు కొట్టగా, అల్కరాజ్ 35 విన్నర్లు సంధించాడు. జకోవిచ్ 36 అనవసర తప్పిదాలతో సరిపెట్టగా.. అల్కరాజ్ ఏకంగా 50 అనవసర తప్పిదాలు చేశాడు.

తెలుగు టాలన్స్ జోరు

• గోల్డెన్ ఈగల్స్ యూపీపై గెలుపు



జైపూర్ : ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో తెలుగు టాలన్స్ జోరు కొనసాగుతుంది. పీహెచ్‌ఎల్‌లో తెలుగు టాలన్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ ఈగల్స్ యూపీపై 40-38తో గెలుపొందింది. స్టార్ ఆటగాడు దేవిందర్ సింగ్ భుల్లార్ గోల్స్‌తో మెరువగా, గోల్‌కీపర్ రాహుల్ మరోసారి అడ్డుగోడ కట్టాడు. ప్రథమార్థంలో 21-19తో ముందంజలో నిలిచిన తెలుగు టాలన్స్ ద్వితీయార్థంలోనూ దుమ్మురేపింది. తొలి పది నిమిషాల ఆట మినహా తెలుగు టాలన్స్ ఆధిక్యంలోనే కొనసాగింది. గోల్డెన్ ఈగల్స్ చివర్లో వరుస గోల్స్‌తో పోటీనిచ్చినా.. 40-38తో రెండు గోల్స్ తేడాతో తెలుగు టాలన్స్ సీజన్లో వరుసగా రెండో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానం సొంతం చేసుకుంది.

చాంపియన్స్ మానవ్, అహిక

• ముగిసిన జాతీయ టేబుల్ టెన్నిస్ టోర్నీ



హైదరాబాద్ : యుటీటీ జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ శుక్రవారం తుది పోటీలతో ముగిసింది. ఆరు రోజుల పాటు సాగిన జాతీయ టోర్నీల్లో సింగిల్స్ చాంపియన్స్‌గా మానవ్ టక్కర్, అహిక ఛటర్జీ నిలిచారు. మెన్స్ సింగిల్స్ ఫైనల్లో మానవ్ టక్కర్ 5-11చ 13-11చ 8-11చ 11-3, 11-4, 12-10తో తెలంగాణ ప్యాడ్లర్ స్నేహిత్‌పై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్ ఫైనల్లో అహిక ఛటర్జీ 11-5, 11-7, 11-4, 9-11, 11-4తో దియ చిటాలెపై గెలుపొందింది. అండర్-19 బాయ్స్ విభాగంలో బోధిసత్వ చౌదరి, ఆకాశ్‌లు విన్నర్, రన్నరప్‌గా నిలువగా.. గర్ల్స్ విభాగంలో సయాలి వాని (మహారాష్ట్ర) 7-11, 11-8, 11-9, 5-11, 18-16, 11-5తో సుహాన సైని (హర్యానా)పై పైచేయి సాధించి టైటిల్ అందుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఆకాశ్ పాల్, బైస్య జోడీ 11-13, 11-9, 11-4, 11-9తో అనుకూర్, దత్తలపై గెలుపొందారు. భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి కమలేశ్ మెహత, తెలంగాణ టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షురాలు మహేశర్విలు ఇతర ఆఫీస్ బేరర్లలతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.




శాట్స్ చైర్మెన్ అభినందన : తెలంగాణ సైక్లింగ్ క్రీడాకారుడు అన్నాడి మధుసూదన్ రెడ్డి ఇటీవల యూపీఎస్సీ పరీక్షలో ఆల్ ఇండియా 51వ ర్యాంక్ సాధించి సిఆర్‌పిఎఫ్ విభాగంలో అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపికయ్యాడు. ఓ వైపు సైక్లిస్ట్‌గా వివిధ టోర్నీల్లో పోటీపడుతూనే, మరోవైపు ఉద్యోగ సాధనలో విజయం సాధించిన మధుసూదన్‌ను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందించారు.

ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్ షురూ



హైదరాబాద్ : ఎలైట్ ఉమెన్ ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్ నగరంలోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో శుక్రవారం ఆరంభమైంది. హైదరాబాద్‌లోని ప్రతిభావంతులైన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణిలను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న ఈ లీగ్ పోటీల్లో సుమారు 250 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఆదివారం వరకు జరుగనున్న ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన అథ్లెట్లు ఈ ఏడాది ఆఖర్లో జాతీయ స్థాయి ఎలైట్ ఉమెన్ ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్ పోటీలకు అర్హత సాధించనున్నారు.



నాగశౌర్య

రంగబలి టీజర్ అదుర్స్..

హీరో నాగశౌర్య నటిస్తున్న తాజా చిత్రం 'రంగబలి'. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్‌ఎల్‌వి సినిమాస్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. యుక్తి తరేజా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. లేటెస్ట్‌గా మేకర్స్ అన్ని ప్రధాన పాత్రలు, బ్యాక్‌డ్రాప్‌ను పరిచయం చేస్తూ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు.దూకుడు స్వభావం, లోకల్ ఫీలింగ్స్ ఉన్న హీరో చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతుంటాడు. తనని అందరూ విమర్శిస్తుంటే హీరోయిన్ మాత్రం తను చాలా సాఫ్ట్ అని భావిస్తుంది. హీరో తండ్రికి మెడికల్ షాప్ ఉంది. కానీ హీరోకి మందులకి సంబంధించిన బేసిక్స్ కూడా తెలియవు. హీరోయిన్ వృత్తిరీత్యా డాక్టర్. నాగశౌర్య ఈ పాత్రను చాలా ఈజ్‌తో డైనమిక్‌గా పోషించారు. గోదావరి యాసలో డైలాగులు చెప్పి అలరించారు. యుక్తి తరేజా కూల్‌గా కనిపించింది. సత్య, సప్తగిరి, ఇతర హాస్యనటులు తగిన వినోదాన్ని పంచారు. ఇందులో షైన్ టామ్ చాకో పాత్రను కూడా పరిచయం చేశారు. వినోదం, రొమాన్స్‌తో పాటు యాక్షన్ కూడా ఉంటుంది. పవన్ బాసంశెట్టి అన్ని కమర్షియల్ హంగులతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

ఎస్‌ఎల్‌వి సినిమాస్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి. దివాకర్ మణి సినిమాటోగ్రఫీ, పవన్ సిహెచ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉన్నాయి. టీజర్ సినిమాపై మంచి అంచనాలను నెలకొల్పింది. ఈ చిత్రాన్ని జూలై 7న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

అద్భుతమైన యాక్షన్ ప్రయాణం

హస్బ్రో ట్రాన్స్‌ఫార్మర్స్ టాయ్ ఆధారంగా తెరకెక్కించబడిన పాపులర్ చలన చిత్ర ఫ్రాంచైజీ లైన్. మైఖేల్ బే నిర్మాణంలో ఇప్పటివరకు ఆరు సినిమాలు నిర్మితమయ్యాయి. 6వ చిత్రం 'బంబేబీ' (2018)ని నిర్మించగా, మొదటి 5 చిత్రాలు ట్రావిస్ నైట్ దర్శకత్వం వహించారు. ఇందులో భాగంగా 'ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్ ది బీస్ట్స్' 7వ విడత సిరీస్ అలాగే బంబేబీకి కొనసాగింపుగా ఉంటుంది. వయాకామ్ 18 స్టూడియోస్ ద్వారా ఇంగ్లీష్, తమిళం, తెలుగు భాషల్లో ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు కొచ్చింది. హిందీలో 2డి, 3డి, 4కె, ఐమాక్స్ ఫార్మెట్‌లో విడుదలై అన్ని వర్గాలను విశేషంగా అలరిస్తోంది. 'ట్రాన్స్‌ఫార్మర్స్' సిరీస్ చిత్రాలు సినిమా ప్రేక్షకులకు చేరువయ్యాయి. అద్భుతమైన యాక్షన్ ప్రయాణంతో ఇప్పటి వరకు తెరకెక్కిన 6 సినిమాలకు మించి 'ట్రాన్స్ఫార్మర్స్: రైజ్ ఆఫ్ ది బీస్ట్స్' ఉండటం విశేషం. ఆటో బోట్‌లతో 90ల గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్‌ని ఈ సినిమా ప్రేక్షకులు పరిచయం చేయటం మరో విశేషం.నోహ్ (ఆంథోనీ రామోస్), ఎలెనా (డొమినిక్ ఫిష్‌బ్యాక్) నటన, సాహసాలు హైలెట్‌గా నిలిచిన ఈ చిత్రానికి దర్శకత్వం – స్టీవెన్ కాపుల్ జూనియర్.



'ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్ ది బీస్ట్స్' చిత్రంలోని ఒక దృశ్యం



నటీనటులకు సూచనలు ఇస్తున్న దర్శకుడు రాజు బొనగాని

రేవ్ పార్టీ షూటింగ్ పూర్తి

బొనగాని ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'రేవ్ పార్టీ'. శుక్రవారంతో దిగ్విజయంగా ఈ సినిమా షూటింగ్ ముగించుకుంది. క్రిష్ సిద్ధిపల్లి, రితిక చక్రవర్తి, ఐశ్వర్య గౌడ, సుచంద్ర ప్రసాద్, తారక్ పొన్నప్ప తదితరుల ముఖ్య తారగణంతో మైసూర్, ఉడిపి, బెంగళూరు, మంగళూరు తదితర ప్రాంతాల్లో 35 రోజులు ఏకధాటిగా షూటింగ్ జరుపుకుంది క్రిష్ సిద్ధిపల్లి హీరోగా, రితిక చక్రవర్తి హీరోయిన్‌గా నటిస్తుండగా, ఐశ్వర్య గౌడ ఈ చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం భాషలలో విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ రాజు బొనగాని మాట్లాడుతూ,'అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమా ఇది. సాధారణంగా ఉడిపి, గోవా, బెంగుళూరు లాంటి ప్రాంతాలలో ఎక్కువగా రేవ్ పార్టీలు జరుగుతుంటాయి. అందుకే ఆ ప్రాంతాల్లోనే ఒరిజినల్ లోకేషన్స్‌లో షూటింగ్ చేశాం. అలాగే రేవ్ పార్టీలు ఎలా జరుగుతాయి?, ఆ రేవ్ పార్టీల వెనుక ఎవరెవరు ఉంటారు?, వాటి వల్ల యువతకు జరిగే నష్టం ఏంటి అనేది ఈ చిత్రంలో స్పష్టంగా చూపించబోతున్నాం. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఆగస్ట్‌లో చిత్రాన్ని విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు.

నవచిత్రం

'మా బాలయ్య బాబు బంగారు కొండ. ఫ్యాన్స్ అంటే బాలయ్య బాబుకి చాలా ఇష్టం. బాలయ్య అంటే జగన్‌కి పిచ్చి. ఈ బర్త్‌డేకి 'మాస్ మంత్ర' పేరుతో అద్భుతమైన సాంగ్ చేశాడు. ఈ పాట అద్భుతంగా ఉంది. బాలయ్య బాబు వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చూపించారు. అభిమానుల మనసులో నుంచి వచ్చిన పాట ఇది' అని అన్నారు దర్శకులు బి గోపాల్.

మాస్ మంత్ర పాట.. బాలయ్య వ్యక్తిత్వానికి ప్రతిబింబం



గోపీచంద్ మలినేని, జగన్, అనిల్‌రావిపూడి

నేడు (శనివారం) బాలకృష్ణ బర్త్ డే. ఈ సందర్భంగా రూపొందించిన 'మాస్ మంత్ర' స్పెషల్ సాంగ్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. అనంతరపురం జగన్ సమర్పణలో రూపొందిన ఈ పాట లాంచింగ్ ఈవెంట్‌లో డైరెక్టర్స్ బి.గోపాల్, గోపీచంద్ మలినేని, అనిల్ రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్, సాహు గారపాటి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.'బాలయ్య బాబుతో 'వీరసింహా రెడ్డి' సినిమా చేసే అదృష్టం దక్కింది. ఫ్యాన్స్ అందరూ బాలయ్య బాబుని ఎలా ఇష్టపడతారో, అలా వాళ్ళ మనసు నుంచి వచ్చిన పాట ఇది. పాటలో బాలయ్య వ్యక్తిత్వం కనిపిస్తోంది. బాలయ్య బాబు అంటే రాజసం, బాలయ్య బాబు అంటే పూనకం. ఈ పాట జనాల్లోకి బాగా వెళ్తుంది' అని దర్శకుడు గోపీచంద్ మలినేని అన్నారు.

దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ఈ పాట చాలా బావుంది. లిరిక్స్, విజువల్స్.. బాలకృష్ణకి యాప్ట్ అనిపించింది. బాలయ్యతో చేస్తున్న 'భగవంత్ కేసరి' జర్నీ నా లైఫ్‌లో చాలా స్పెషల్. ఈ సినిమా విడుదలయ్యాక ప్రతి అభిమానికి జర్నీ ఆఫ్ భగవంత్ కేసరి గుర్తుండిపోతుంది' అని తెలిపారు.



సాయి చరణ్, పల్లవి జంటగా నటించిన చిత్రం 'ఐక్యూ'. 'పవర్ ఆఫ్ ద స్టూడెంట్' అన్నది ఉపశీర్షిక. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలో కె.ఎల్.పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా రెండోవారం నడుస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో కేక్ కట్ చేసి బాలయ్య బర్త్‌డేని సెలబ్రేట్ చేశారు.

బాలయ్య ఆశీస్సులే కారణం..

నిర్మాత మాట్లాడుతూ, 'సరైన థియేటర్లు దొరుకుతాయా లేదా అనే డైలామాలో ఉన్నాం. బాలకృష్ణ ట్రైలర్ విడుదల చేశాక, మా సినిమాకి క్రేజ్ పెరిగింది. 99 థియేటర్లు దొరికాయి. సినిమా కథ జనాలకు బాగా కనెక్ట్ అయింది. రెండో వారం కూడా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది. ఇదంతా బాలయ్య ఆశీస్సుల వల్లే సాధ్యమైంది. త్వరలో నందమూరి ఫ్యామిలీ హీరోలతో ఓ సినిమా చేస్తా. ప్రసన్నకుమార్‌కి కృతజ్ఞతలు. రెండో సినిమా వివరాలను త్వరలోనే ప్రకటిస్తాం' అని తెలిపారు.



లక్ష్మీపతి, ప్రసన్నకుమార్, ఘటికాచలం

బాలకృష్ణ హీరోగా, బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన సూపర్‌హిట్ చిత్రం 'నరసింహ నాయుడు' మరోసారి ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైంది. బాలకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకుని నేడు (శనివారం) 4కె వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.



మేడికొండ వెంకట మురళీకృష్ణ, బి.గోపాల్

అత్యధిక థియేటర్లలో రీ-రిలీజ్

ఈ సందర్భంగా మేడికొండ వెంకట మురళీకృష్ణ మాట్లాడుతూ, 'నరసింహ నాయుడు' హిస్టరీ సృష్టించిన చిత్రం. ఇప్పుడీ చిత్రాన్ని డిజిటలైజ్ చేసి ప్రపంచ వ్యాప్తంగా 750 నుంచి 1000 థియేటర్స్‌లో విడుదల చేయనున్నాం మళ్లీ ఈ చిత్రం ఓ సెన్సేషన్ అవుతుంది' అని చెప్పారు.

"నరసింహనాయుడు' నాకెరీర్‌లో మరచిపోలేని చిత్రం. బాలయ్య అద్భుతంగా నటించారు. కథ, పరుచూరి బ్రదర్స్ మాటలు, పాటలు, డాన్స్‌లు, మణిశర్మ సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలిచాయి' అని దర్శకుడు బి.గోపాల్ తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అడుగంటిన భూగర్భం..

తాగునీటికి తాపం..!

- సక్రమంగా సరఫరా కాని భగీరథ నీరు
- పనిచేయని చేతిపంపులు.. ఎండిపోయిన వాగులు
- అల్లాడుతున్న ఏజెన్సీ పల్లెలు
- బావులు, చెలిమెలపైనే ఆధారపడుతున్న గిరిజనం





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలం సమీపిస్తున్నా.. వేసవి తాపం జనాలను వదలడం లేదు. మండుతున్న ఎండలకు తోడు.. తాగునీటికి గుక్కెడు నీరు దొరకని పరిస్థితి. ఊరూరా మిషన్ భగీరథ నల్లాలు బిగించినా.. సక్రమంగా సరఫరా కాకపోవడంతో అనేక పల్లెలు తాగునీటికి గోస పడుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో చేతిపంపులు పనిచేయడం లేదు. గంటల తరబడి కొడితే కానీ చుక్కనీరు రాలేని పరిస్థితి ఉంది. ఏజెన్సీ పల్లెల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక ఏజెన్సీ పల్లెలు గొంత తడుపుకొనేందుకు తండ్లాడుతున్నాయి. బిందెడు నీటి కోసం కొండలు, కోనలు దాటుతూ బావులు, చెలిమెల వద్దకు వెళ్తున్నారు. అడుగుభాగాన మిగిలిన కొద్దిపాటి నీటిని తెచ్చుకుంటూ దాహం తీర్చుకుంటున్నారు. ప్రభుత్వం తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం రూ.కోట్లాది నిధులు వెచ్చించి ఊరూరా మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించినా పూర్తిస్థాయిలో సత్ఫలితాలివ్వడం లేదు. సరఫరాలో అంతరాయం కలుగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా ఎండలు మండుతున్నాయి. ఈ ఏడాది ఏకంగా 46డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. తాజాగా జిల్లాలో సగటున 8మీటర్ల లోతులో నీటి మట్టం ఉన్నట్టు భూగర్భజల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో చేతిపంపులు పనిచేయడం లేదు. బిందెడు నీరు రావాలంటే గంటల తరబడి కొట్టాల్సిన పరిస్థితి. మరోపక్క మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించి..పైప్‌లైన్లు వేసినా సరఫరాలో లోపం కారణంగా అనేక పల్లెలకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. గాదిగూడ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని.. సమస్య తీర్చడానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని ఇటీవల జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంద్రవెల్లి, తలమడుగు, బజార్ హత్నూర్ తదితర మండలాల్లోనూ ఈ సమస్య తీవ్రంగా ఉందని ఆయా మండలాల జడ్పీటీసీలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోకపోవడంతోనే కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

బావులు, చెలిమెలే దిక్కు..!

మిషన్ భగీరథ పథకం రాకముందు ఏజెన్సీలోని వందలాది గ్రామాలు తాగునీటి సమస్య ఎదుర్కొనేవి. కానీ భగీరథ వచ్చిన తర్వాత పల్లెల్లో కొంతవరకు సమస్య తీరింది. అయినా ఎండలు పెరగడంతో చాలా పల్లెల్లో ఇంకా నీటి సమస్య తీవ్రంగా ఉంది. భగీరథ నీటి సరఫరాలో తలెత్తిన లోపాల కారణంగా ఆయా పల్లెలు తాగునీటికి తండ్లాడాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్ పంచాయతీ పరిధిలోని మామిడిగూడతోపాటు ఖైర్‌గూడ, సాలెగూడ, దుర్వగూడ, దొడంద, గట్టెపల్లి, దనోరా(బి), దస్నాపూర్‌గూడ తదితర గ్రామాల్లో నీటి సమస్య కనిపిస్తోంది. ఆదిలాబాద్ గ్రామీణ మండలం అల్లికోరి, లోహర, మాంగ్లిలోనూ ఈ సమస్య ఉంది. మిగితా మండలాల్లోని మారుమూల పల్లెల్లోనూ తాగునీటి సమస్య నెలకొంది. తాగునీటి కోసం ఊరి పొలిమేరల్లో ఉన్న బావుల దగ్గరకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అనేక గిరిజన పల్లెల్లో ఈ సమస్య ఉన్నా అధికార యంత్రాంగం దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి.

తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది

ఏజెన్సీ పల్లెల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. పైప్‌లైన్లు లీకేజీలు, నల్లాలు సక్రమంగా ఉండకపోవడం కారణంగా సరఫరా కావడం లేదు. చేతిపంపులు పనిచేయడం లేదు. అడుగంటిన బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని గిరిజనులు తెచ్చుకుంటూ తాగేందుకు వినియోగిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించి తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

పుర్క బాపురావు, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి

లక్ష జన నినాదమే ప్రజాగర్జన

- సబ్బండ వర్ణాల సమీకరణే లక్ష్యం : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ- ఖమ్మం

లక్ష మంది జన నినాదమే ఈ నెల 11న కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన బహిరంగ సభ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపోరాటాలు, పార్టీ విస్తృతితో పాటు ఎన్నికలు కూడా పార్టీ కార్యక్రమంలో ఒక భాగమని స్పష్టం చేశారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనపై నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు లక్ష మంది కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోటి మందికి సందేశాన్ని అందించామన్నారు. 'దేశ్‌కో బచావో - బీజేపీకో హఠావో' నినాదంతో పార్టీ విస్తృత కార్యక్రమం తీసుకోవడం ద్వారా ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ మత భావజాలాన్ని నిలువరించ గలిగామన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి గడ్డుకాలం ప్రారంభమైందని, రామాలయం ఉన్న అయోధ్య మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ ఆరు స్థానాల్లో విజయం సాధించిందని, రామాలయం ఉన్న ప్రాంతంలో కూడా సీపీఐ అభ్యర్థి కౌన్సిలర్‌గా గెలుపొందారని తెలిపారు. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకురావడంతో పాటు సీపీఐ భవిష్యత్ కార్యాచరణను ఈ బహిరంగ సభలో దిశా నిర్దేశం చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ అర్హులైన రైతుల స్వాధీనంలో ఉన్న భూమి ప్రకారం 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆది నుంచి పార్టీకి దన్నుగా నిలిచిందని, అందుకే కొత్తగూడెంలో ప్రజాగర్జన సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతిమయమైన పాలక పార్టీల వల్ల ప్రజలు విసిగిపోయారని, కమ్యూనిస్టుల వైపు చూడక తప్పని రోజులు వస్తున్నాయని తెలిపారు. సమావేశంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మహిళా కౌన్సిలర్ ఆత్మహత్య

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి(40) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు బీఆర్‌ఎస్ కౌన్సిలర్, శివాని విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కుందూరు నాగలక్ష్మి(40) శుక్రవారం తన నివాసంలో ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటివరకు ఆత్మహత్య గల కారణాలు తెలియరాలేదు. స్థానికుల సమాచారం మేరకు సీఐ నర్సింహారావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నాగలక్ష్మికి భర్త శ్యాంసుందర్ రెడ్డి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

గురువారం రాత్రి ఏం జరిగింది..

గురువారం రాత్రి కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, నాగలక్ష్మి పట్టణంలో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై పొద్దుపోయే సమయానికి ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య చిన్న ఘర్షణ జరిగినట్టు సమాచారం. ఆ సమయంలో నాగలక్ష్మి బెడ్ రూమ్‌లోకి వెళ్లి తలుపులేసుకున్నారు. కుమార్తె ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో భర్త, కుమార్తె ఇద్దరూ హాల్‌లోనే నిద్రించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం తలుపు తీయాలని కూతురు పలు మార్లు కోరినా ఎలాంటి స్పందనా రాకపోవడంతో వాచ్‌మెన్ తలుపులు పగుల గొట్టి చూడగా.. నాగలక్ష్మి విగతజీవిగా కనిపించినట్టు స్థానికులు చెప్పారు.

ప్రగతిని చూసి ప్రజలే సమాధానం చెప్పాలి

ఐదేండ్లలో అద్భుతమైన నల్లగొండ

- గత ప్రభుత్వాలు మత్స్యకారులను గుర్తించలేదు : పశుసంవర్ధన శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ముప్పై ఏండ్లుగా జరగని అభివృద్ధి ఐదేండ్లలో జరిగి అద్భుతమైంది.. ఈ ప్రగతిని చూసి నల్లగొండ ప్రజలే రాబోయే ఎన్నికల్లో సమాధానం చెప్పాలని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ ఏర్పాటు కాకముందు ఏ ప్రభుత్వమూ మత్స్యకారుల ను గుర్తించలేదన్నారు. వారికి ఆదాయం కల్పించా లన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. చేప పిల్లల పంపిణీతో నేడు లక్షల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. మత్స్యకారులను ఆర్థికం గా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసు కెళ్లడానికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. పాల రైతులను ప్రోత్సహి స్తున్నామని, విజయ డెయిరీతో అనేకమందికి స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. త్వరలోనే నాలుగు రూపాయల ఇన్సెంటివ్ కూడా అందజేయనున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకునేది సంక్షేమమే అని, సేవ చేస్తారనే భావనతోనే మంచి నాయకున్ని ఎన్నుకుంటారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సార్థకత తీసుకొచ్చారని చెప్పారు.

ప్రధాన పట్టణాలలో ఐటి హబ్ ఏర్పాటు జరుగుతుందని అందులో భాగంగానే 75 కోట్ల రూపాయలతో నల్లగొండలో కూడా ఐటీ హబ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం తన శాఖ నుంచి ఏది కావాలన్నా చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పశు సంపద ఎక్కువగా ఉన్నందున గతంలో ఇచ్చిన హామీ ప్రకారం వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరగా.. తన శాఖ నుంచి ఏదీ కావాలన్నా చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్, డెయిరీ కార్పొరేషన్ చైర్మెన్ సామా భరత్, గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ చైర్మెన్ బాలరాజు యాదవ్, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పంకజ్‌యాదవ్, జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య పాల్గొన్నారు.

వడిత్య పాండు మరణం పట్ల సీఎం సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చెరువుల పండగ సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం దాసరి నెమిలిపూర్ గ్రామానికి చెందిన వడిత్య పాండు ప్రమాదంలో మరణించడం పట్ల సీఎం కేసీఆర్ సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర నాయక్ అభ్యర్థన మేరకు పాండు కుటుంబానికి రూ.ఐదు లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు.

సాహిత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- అధికారులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలంగాణ భాషా-సాంస్కృతిక, సాహిత్య అకాడమీ అధికారులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేండ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాహిత్య వైభవాన్ని చాటి చెప్పేలా ఆ దినోత్సవాన్ని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గంగా జమునా తెహజీబ్‌ను ప్రతిబింబించేలా ఉర్దూ, తెలుగు భాషల్లో రాష్ట్రస్థాయిలో 33 జిల్లాల్లో రచనం, పద్యం, ఉర్దూ కవిత్వంలో కవి సమ్మేళనాలను నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయిలో రవీంద్ర భారతిలో నిర్వహించిన తర్వాత ఎంపికైన ఉత్తమ కవితలకు మొదటి బహుమతిగా రూ.1,00,116, రెండో బహుమతిగా రూ.75,116, మూడో బహుమతిగా రూ.60,116, నాలుగో బహుమతిగా రూ.50,116, ఐదో బహుమతిగా రూ.30,116 అందించి కవులను, సాహితి వేత్తలను ప్రోత్సహించాలని మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఉత్తమ కవితలను కలిపి పుస్తక రూపంగా తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

చదువుల పండుగను వైభవంగా జరపాలి

- ఉన్నత విద్యామండలి సమావేశంలో వాకాటి కరుణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న చదువుల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ అంశాలపై పలు నిర్ణయాలను తీసుకున్నారు. అసెస్మెంట్, ఎవ్వాలుయేషన్ సిస్టమ్‌పై ఐఎస్‌బీ ఇచ్చిన నివేదికపై ఆ సంస్థ పక్షాన ప్రొఫెసర్ చంద్రశేఖర్ శ్రీపాద, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గరిమ మాలిక్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ విషయంపై వైస్ ఛాన్సలర్లు తమ అనుభవాలను వివరించారు. పలు సూచనలను చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అసెస్మెంట్, ఎవాల్యుయేషన్ సిస్టమ్‌ను అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో సెక్టార్ స్కిల్ కోర్సులను ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇందుకోసం ఎక్కువ డిగ్రీ కళాశాలల్లో ఈ కోర్సును ప్రస్తుత ఏడాది నుంచే ప్రవేశపెట్టనున్నారు. అలాగే బీ.ఎస్సీ (హానర్స్) కంప్యూటర్ కోర్సును కూడా ప్రారంభించడానికి కావాల్సిన విధి, విధానాలను రూపొందించారు. డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి వ్యాల్యూ అడిషన్ లో భాగంగా నాలుగు క్రెడిట్ల సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఆ శాఖ ఉన్నతాధికారులు, ఆయా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

వేసవి సెలవులు మరోవారం పొడిగించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల పాఠశాలలకు వేసవి సెలవులు మరో వారం రోజులు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న,ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండ తీవ్రతకు పిల్లలు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు., తీవ్ర వడగాల్పులకు బయటకు వెళ్లే పరిస్థితి లేదనీ, ప్రభుత్వం సెలవులు పొడిగింపునకు సమాలోచనలు చేయాలని డిమాండ్ చేశారు.

సిట్టింగులకే సీట్లు అనే సీఎంకు దమ్ముందా?

షర్మిలకు ఏముందని పొత్తు పెట్టుకుంటాం

- రాజగోపాల్‌రెడ్డికి టికెట్ గ్యారంటీ ఇవ్వలేం
- డీకే అరుణ బీజేపీకి అధ్యక్షులైతే...
- ఆ పార్టీని కాంగ్రెస్ నడిపించినట్టే.!
- ఇష్టాగోష్టిలో రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్‌కు సిట్టింగులకు సీట్లు ఇస్తామంటూ ప్రకటించే దమ్ముందా? అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి అని సవాల్ విసిరారు. డీకే అరుణ బీజేపీ అధ్యక్షులైతే ఆ పార్టీని కూడా కాంగ్రెస్ వాళ్లే నడిపించినట్టు అవుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వైఎస్ షర్మిలకు ఏముందని పార్టీతో పొత్తు పెట్టుకుంటామని ఎదురు ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎల్పీ కార్యాలయంలో రేవంత్ ఇష్టాగోష్టిలో విలేకర్లతో మాట్లాడారు. బీజేపీని నడిపే బలం ఆ పార్టీ నాయకులకు లేదని ఒప్పుకున్నట్టేనన్నారు. మనిషికి కోడి గుడ్డు అంత బంగారం ఇస్తానంటూ సీఎం కేసీఆర్ చెప్పినా బీఆర్‌ఎస్‌కు ఓటు వేయరని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరూ అని కేటీఆర్ అడుగుతున్నారంటూ తాము సీఎం అభ్యర్థిని ప్రకటిస్తే బీఆర్‌ఎస్ దుకాణం బంద్ చేసుకుంటుందా..? అని ప్రశ్నించారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలన్నా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. 'పోరాటం చేసే సమయంలో పొత్తులు...పొత్తుల సమయంలో పోరాటాలు ఉండవు' అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కర్నాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో ఐదు శాతం కాంగ్రెస్ ఓట్ షేర్ పెరిగిందన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చు కానీ టికెట్ మాత్రం గ్యారంటీ ఇవ్వబోమని చెప్పారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీలో చేరినా ఇదే వర్తిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళు ..నిధులు..నియామకాల స్లోగన్ ఇప్పుడు.. లీకులు.. లిప్పులు.. లిక్కర్ గా మారింది.

ఘనంగా ఎస్టీయూటీఎస్ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్టీయూటీఎస్ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.పర్వత్‌రెడ్డి యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ ఎస్టీయూ 76 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నదని చెప్పారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధనలో ముందున్నదని తెలిపారు. పర్వత్‌రెడ్డి మాట్లాడుతూ మఖ్దూం మొయినుద్దీన్ ఆశయాలను తమ సంఘం సాధించిందని చెప్పారు.

కారును ఢీ కొట్టిన లారీ..

- ముగ్గురు మృతి



నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజీ పిన పాక వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘట నలో ముగ్గురు దుర్మర ణం చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మం నుంచి కల్లూరు మండలం వాత్యా నాయక్ తండాకు వెళుతున్న కారును తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్న లారీ స్టేజీ పినపాక వద్ద ఢీ కొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ దుర్ఘటనలో ఏడాదిన్నర పాప బానోత్ శ్రీ వల్లి, బానోత్ అంజలి, కారు డ్రైవర్ అజ్మీరా రాంబాబు అక్కడికక్కడే మృతి చెందారు. అంతేగాక కారులో ప్రయాణిస్తున్న వాత్య నాయక్ తండా సర్పంచ్ బానోత్ బాబు, బానోత్ రవి, బానోత్ ప్రవీణ్, బానోత్ స్వాతి, బానోత్ కార్తికేయలకు గాయా లయ్యాయి. వారిని ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. కాగా, కారును లారీ ఢీ కొన్న తర్వాత కొంత దూరం ఈడ్చు కెళ్లడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

బకాయిలు విడుదల చేయాలి

- శ్వేతామహంతికి ఐక్యవేదిక వినతి

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

సెకెండ్ ఏఎన్ఎం, ఇతర ఎన్ హెచ్ఎం ఉద్యోగులందరికీ పెండింగ్ లో ఉన్న ఏడు నెలల వేతన బకాయి లను విడుదల చేయాలని వైద్యారోగ్య శాఖ ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు డాక్టర్ కత్తి జనార్ధన్, డాక్టర్ పూర్ణ చందర్, డాక్టర్ శ్యామ్, సెకెండ్ ఏఎన్ ఎంల ప్రతినిధి మమత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతా మహంతికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, బకాయిలను విడుదల చేసేందుకు కమిషనర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.

అస్సోం వెళ్లిన ఈటల

- ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మతో ప్రత్యేక భేటీ
- తెలంగాణలోని తాజా పరిస్థితులపై చర్చ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర బీజేపీలో వరుస పరిణామాలను సెట్‌రైట్ చేసేందుకు ఆ పార్టీ జాతీయ నాయకత్వం రంగంలోకి దిగింది. ఎన్నికల ముందు బండి సంజయ్‌ని అధ్యక్ష స్థానం నుంచి తప్పించాలనే నిర్ణయం నుంచి అధిష్టానం వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. అదే సమయంలో బీజేపీలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఈటల రాజేందర్‌ను సంతృప్తి పరచడంలో భాగంగా ఆయనకు ఎన్నికల సారథ్య బాధ్యతలు అప్పగించే యత్నం జరుగుతున్నట్టు, ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో ప్రకటించనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఢిల్లీ నుంచి ఆ పార్టీ పెద్దలు చేసిన సూచన మేరకు ఈటల రాజేందర్ శుక్రవారం సాయంత్రం హుటాహుటిన అస్సాం రాజధాని గౌహతి వెళ్లారు. తనవెంట మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిని తీసుకెళ్లారు. అక్కడ ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మతో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, తదితరాల గురించి వారి మధ్య చర్చకు వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. ఇదే సమయంలో తెలంగాణలో బలపడాలంటే పార్టీలో చేయాల్సిన మార్పులు, చేర్పుల గురించి ఈటల తన వైఖరిని స్పష్టంగా చెప్పినట్టు సమాచారం. పార్టీలో ఈటల ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను గమనంలోకి తీసుకున్న కొద్దిమంది సీనియర్ నేతలు హిమంత బిశ్వశర్మతో షేర్ చేసుకోవాల్సిందిగా సూచించారనీ, దానికి తగిన ఏర్పాట్లు చేయడంతోనే హఠాత్తుగా ఆయన శుక్రవారం ఉదయం గౌహతికి వెళ్లారని ప్రచారం జరుగుతున్నది. రాత్రికి అక్కడే ఉండి శనివారం ఉదయం తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు. ఈటల రాజేందర్ అస్సాం పర్యటనకు వెళ్లగా...బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాత్రం ఖమ్మం నగరానికి వెళ్లారు. ఈ నెల 15న ఖమ్మంలో హోం శాఖ మంత్రి అమిత్‌షా పర్యటన ఉన్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఖమ్మం జిల్లాలో బీజేపీ ప్రభావం నామమాత్రమే.

పత్తి విత్తన ధర ప్యాకెట్‌పై రూ.43 పెంపు

ఉమ్మడి వరంగల్‌పై రూ.5.16 కోట్ల భారం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలోనే మూడో అతిపెద్ద పత్తి సాగుచేసే రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి 2021 -22లో 25లక్షల టన్నులకు చేరింది. పత్తి సాగు విస్తీర్ణం 17లక్షల హెక్టార్ల నుంచి 12 శాతం పెరిగి 19లక్షల హెక్టార్లకు చేరుకుంది. ఈ ఏడాది వానా కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తి సాగు 6 లక్ష ఎకరాలకు పెరగనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6 జిల్లాల వానాకాలం పత్తి సాగు విస్తీర్ణాన్ని పరి శీలిస్తే 5.45 లక్షల ఎకరాల మేరకు గతేడాది సాగు చేయగా, ఇప్పుడు 10 నుంచి 15 శాతం మేరకు సాగు పెరిగే అవకాశాలున్నాయని వ్యవసాయాధికా రులు స్పష్టం చేశారు. దాంతోపాటు విత్తన ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతేడాది బీటీ పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ.810 ఉండగా, ఈ వానాకాలంలో వాటి ధరను ప్యాకెట్‌పై రూ.43 మేర కు పెంచగా.. రూ.853లకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. పత్తి సాగుకు అయ్యే పెట్టుబడి సహజం గానే అధికంగా ఉంటుండగా, బీటీ విత్తనాల ధర తాజా పెంపుతో పెట్టుబడులు మరింత పెరగనున్నా యి. గత వానాకాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5,45,405 ఎకరాల్లో పత్తిని రైతులు సాగు చేశారు. ఈ వానాకాలం పంటల ప్రణాళికలో పత్తి సాగును పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పత్తి సాగు 10-15 శాతం పెరుగ నుందని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. అదే జరిగితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6 లక్షల మేరకు పత్తి సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనగామ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పత్తిని రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. గత వానాకాలంలో వరంగల్ జిల్లాలో 1.29 లక్షల ఎకరాలు, హన్మకొండ జిల్లాలో 87,102 ఎకరాలు, జనగామ జిల్లాలో 1.40లక్షల ఎకరాలు, మహబూ బాబాద్ జిల్లాలో 73 వేల ఎకరాలు, ములుగు జిల్లాలో 26,303 ఎకరాలు, జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో 90 వేల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు.



రూ.5.16 కోట్ల భారం

బీటీ పత్తి విత్తనాల ధర పెంపుతో ఉమ్మడి వరంగల్ జిల్లాపై 5.16 కోట్ల మేరకు రైతాంగంపై భారం పడనుంది. గత వానాకాలంలో పత్తి సాగు చేసిన మేరకే ఈసారి కూడా సాగు జరిగితే రూ.4.68 కోట్ల భారం పడుతుంది. పత్తి సాగు 6 లక్షల ఎకరాలకు పెరిగితే రూ.5.16 కోట్లకు పెరుగనుంది. రైతులు ఎకరాకు రెండు ప్యాకెట్లను విత్తుతున్నారు. 5,45,405 ఎకరాల్లోనే పత్తి సాగైతే 1.90 లక్షల విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. 6 లక్షల ఎకరాలకు సాగు పెరిగితే 12 లక్షల విత్తన ప్యాకెట్లు అవసరం కానున్నాయి.

పెరగనున్న పత్తి సాగు

ఈ వానాకాలంలో వ్యవసాయాధికారుల అంచనాల మేరకు పత్తి విస్తీర్ణం పెరిగితే 10 శాతం మేరకు సాగు పెరిగినా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో పత్తి సాగయ్యే అవకాశముంది. ఈ వానాకాలంలో అధికారుల అంచనాల మేరకు వరంగల్ జిల్లాలో 1.30లక్షల ఎకరాలు, హన్మకొండ జిల్లాలో 90 వేల ఎకరాలు, జనగామ జిల్లాలో 1.70లక్షల ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 90 వేల ఎకరాలు, ములుగు జిల్లాలో 30 వేల ఎకరాలు, భూపాలపల్లి జిల్లాలో 1 లక్ష ఎకరాలకు పత్తి సాగు పెరిగే అవకాశాలున్నట్టు భావిస్తున్నారు.

ధరల నియంత్రణలో వైఫల్యం : ఎం. చుక్కయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, హన్మకొండ

విత్తన ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. బీటీ పత్తి విత్తనాల ధరలను ప్రతియేటా పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుంది. గతేడాది పెంచడమే కాకుండా, ఈ ఏడాది సైతం ప్యాకెట్‌పై రూ.43 పెంచడంతో పత్తి రైతుల పెట్టుబడి మరింత పెరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తిని రైతులు గణనీయంగా సాగు చేస్తుండటంతో తీవ్రమైన భారాన్ని రైతాంగం మోయాల్సి వస్తుంది. బీటీ పత్తి విత్తనాల ధరలను నియంత్రించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

బిజినెస్

సెయిల్‌లో పెరిగిన ఎల్‌ఐసీ వాటా

- స్థూలంగా 8.6 శాతానికి చేరిక
- టెక్ మహీంద్రా, టాటా పవర్‌లోనూ కొనుగోళ్లు



న్యూఢిల్లీ : దేశంలో అతిపెద్ద ఉక్కు తయారీ కంపెనీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో ఎల్‌ఐసి వాటాలు మరింత పెరిగాయి. దిగ్గజ బీమా సంస్థ తన వాటాను మరో 2.001 శాతం పెంచుకోవడం ద్వారా 6.686 నుంచి 8.687కు చేర్చుకున్నట్లు వెల్లడించింది. దీంతో సెయిల్‌లో ఎల్‌ఐసి 35.88 కోట్ల షేర్లను కలిగి ఉండటంతో ప్రధాన ఇన్వెస్టర్‌గా ఉంది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ సంస్థలకు ఎల్‌ఐసి తెలిపింది. ఇంతక్రితం సెయిల్‌లో 27,61,48,137 ఈక్విటీ షేర్లు ఉండగా.. తాజాగా ఇది 35,88,07,919 ఈక్విటీ షేర్లను ఎల్‌ఐసి కలిగి ఉన్నట్లు వెల్లడించింది.

ఈ వారం ప్రారంభంలో టెక్ మహీంద్రాలోనూ తమ వాటాను 8.88 శాతానికి పెంచుకున్నట్లు ఎల్‌ఐసి స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. 2022 నవంబర్ 11 నుంచి 2023 జూన్ 6 మధ్య కాలంలో బహిరంగ మార్కెట్‌లో అదనంగా 2.015 శాతం వాటాలను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో వాటా 6.869 శాతం నుండి 8.884 శాతానికి పెరిగిందని వెల్లడించింది. టెక్ మహీంద్రా షేర్లను సగటు ధర రూ.1,050.77తో కొనుగోలు చేసినట్లు తెలిపింది. మార్చి 31 నాటికి టాటా పవర్‌లో 7.52 శాతం వాటా ఉండగా.. ప్రస్తుతం 7.93 శాతానికి చేరింది. బాటా ఇండియాలోనూ 2023 మార్చి 31 నాటికి 5.01 శాతం వాటాలు ఉండగా.. రపస్తుతం 6.53 శాతానికి చేరింది. టాటా పవర్‌లో రూ.234.02తో, బాటా ఇండియాలో సగటు ధర రూ.1,433.54తో కొనుగోలు చేసినట్లు ఎల్‌ఐసి తెలిపింది. శుక్రవారం బిఎస్ఇలో ఎల్‌ఐసి షేర్ విలువ 0.32 శాతం తగ్గి రూ.601.75 వద్ద ముగిసింది. దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్‌ఐసి భారత స్టాక్ మార్కెట్లలో ప్రధాన ఇన్వెస్టర్‌గా ఉంది.

రూ.1500 కోట్ల సమీకరణలో ఐఐఎఫ్‌ఎల్

- ఎన్‌సిడిలపై 9 శాతం వడ్డీ



హైదరాబాద్ : నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లు జారీ చేయడం ద్వారా రూ.1500 కోట్లు సమీకరించాలని నిర్ణయించినట్లు ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ వెల్లడించింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రమీలా మాట్లాడుతూ.. ఈ బాండ్లపై 9 శాతం వరకు వడ్డీ అందించనున్నట్లు తెలిపారు. రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేస్తున్నామన్నారు. కనీస పెట్టుబడి రూ.10,000 పెట్టాల్సి ఉంటుందన్నారు. 2023 మార్చి 31 నాటికి సంస్థ లోన్ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ రూ.64,638 కోట్లుగా ఉందన్నారు. ఇందులో 95 శాతం రుణాలు కూడా రిటైల్ రంగానివేనని అన్నారు. సంస్థ స్థూల ఎన్‌పిఎలు 1.8 శాతంగా ఉన్నాయన్నారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాలు కీలక వాటాను కలిగి ఉన్నాయన్నారు.

ఐటెల్ ఎస్23 ఆవిష్కరణ


న్యూఢిల్లీ : దేశంలో తొలిసారి చౌక ధరలో 16జిబి ర్యామ్, 50 ఎంపి ఎఐ కెమెరాతో ఐటెల్ ఎస్23ని ఆవిష్కరించినట్లు ఐటెల్ వెల్లడించింది. దీని ధరను రూ.8,799గా ప్రకటించింది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను అమెజాన్ పోర్టల్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపింది. ఇందులో 4జిబి ర్యామ్, 8జిబి, ర్యామ్ వేరియంట్లను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఎస్23 మోడల్ 128జిబి మెమోరితో వస్తోన్నప్పటికీ 1టివి మైక్రోఎస్‌డి కార్డ్‌తో విస్తరించుకోవచ్చని తెలిపింది. ఆండ్రాయిడ్ 12 ఆపరేటింగ్ సిస్టమ్‌తో దీన్ని అందిస్తున్నట్లు తెలిపింది.

మెక్‌డొనాల్డ్స్ బ్రాండ్ అంబాసీడర్‌గా జూనియర్ ఎన్‌టిఆర్



హైదరాబాద్ : మెక్‌డొనాల్డ్స్ ఇండియా తన బ్రాండ్‌అంబాసీడర్‌గా ప్రముఖ నటుడు జూనియర్ ఎన్‌టిఆర్‌ను ఎంచుకుంది. ఇటీవల ఆస్కార్ విన్నింగ్ 'నాటు-నాటు' పాటకు యావత్ ప్రపంచాన్ని డ్యాన్స్ చేయించిన టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్‌టిఆర్‌ను ప్రచారకర్తగా ప్రకటించడం ద్వారా తమ స్థాయిని మరింత పైకి తీసుకెళ్తుందని ఆ సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది.

ఎప్సన్ ప్రచారకర్తగా రష్మిక



న్యూఢిల్లీ : డిజిటల్ ప్రింటింగ్ సొల్యూషన్స్ సంస్థ ఎప్సన్ తన ప్రచారకర్తగా నటి రష్మిక మందన్నను నియమించుకుంది. భారత్‌లో ప్రజాదరణ కలిగిన రష్మిక భారత్‌లో తమ ఎప్సన్ ఉత్పత్తులకు ప్రచారం చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపింది. ఎప్సన్ ఎకోట్యాంక్ ప్రింటర్స్ కోసం రూపొందించిన మల్టీ మీడియా క్యాంపెయిన్‌లో ఆమె మొదటిగా కనిపించనున్నారని ఎప్సన్ ఇండియా బ్రాండ్ అండ్ కమ్యూనికేషన్ డైరెక్టర్ తుషాద్ తలతి పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో పెరిగిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు

- మేలో 31 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది మేలో హైదరాబాద్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లలో 31 శాతం వృద్ధి చోటు చేసుకుందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ వెల్లడించింది. గడిచిన నెలలో మొత్తంగా 5877 నివాసాలు రిజిస్ట్రేషన్ కాగా.. ఇంతక్రితం ఏప్రిల్‌లో ఇది 4494 యూనిట్లుగా ఉందని వెల్లడించింది. విలువ పరంగా 2023 మేలో 31 శాతం వృద్ధితో రూ.2,994 కోట్ల విలువ చేసే ఆస్తుల రిజిస్ట్రేషన్ నమోదయ్యింది. రూ.25-50 లక్షల మధ్య విలువ చేసే నివాసాలు 55 శాతం వాటా కలిగి ఉన్నాయి. 1,000 - 2,000 చదరపు అడుగుల విస్తీర్ణం గల యూనిట్ల వాటా 70 శాతంగా ఉంది.

'జల్ జీవన్' సక్రమ అమలుతో
4లక్షల మరణాల నివారణకు ఛాన్స్

డబ్ల్యుహెచ్‌ఓ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : జల్ జీవన్ మిషన్ (జెఎంఎం)తో దేశవ్యాప్తంగా పైపుల ద్వారా తాగునీటిని ప్రజలకు అందించినట్లైతే భారత్‌లో దాదాపు 4లక్షల డయేరియా మరణాలను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. ప్రతి ఇంటికీ పైపుల ద్వారా మంచినీరును అందించాలనే లక్ష్యంతో 2019లో దాదాపు 3.6లక్షల కోట్ల రూపాయిల వ్యయ అంచనాలతో కేంద్రం జల్ జీవన్ మిషన్ (జెజెఎం) ప్రారంభించింది. పైగా ఇలా తాగునీటిని కుళాయి కనెక్షన్ల ద్వారా అందించడం వల్ల కోటీ 40లక్షల డిఎఎల్‌వై (డిజెబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్)లను నివారించవచ్చని, పదివేల కోట్ల డాలర్లకు పైగా మొత్తాన్ని ఆదా చేయవచ్చని, ప్రతి రోజూ మహిళలు నీటిని పట్టుకునేందుకు ఉపయోగించే సమయాన్ని 6.6కోట్ల గంటలను ఆదా చేయవచ్చని అధ్యయన వివరాలతో రూపొందించిన నివేదిక పేర్కొంది. డిఎఎల్‌వై అంటే పూర్తి స్థాయి ఆరోగ్యంతో కూడిన దాదాపు ఒక సంవత్సర కాలం నష్టానికి సమానం. ప్రజల్లో ఏదో ఒక వ్యాధి లేదా అనారోగ్య పరిస్థితి నెలకొన్న కేసులను లెక్కించడానికి, ముందస్తు మరణాల కారణంగా కోల్పోయిన జీవిత కాలాన్ని వైఎల్‌ఎల్ (ఇయర్స్ ఆఫ్ లైఫ్ లాస్ట్) గా, ఇయర్స్ లివ్‌డ్ విత్ ఎ డిజెబిలిటీ (వైఎల్‌డి)గా పేర్కొంటున్నారు. ప్రస్తుతం దేశంలో 12.3కోట్ల లేదా 62శాతం గ్రామీణ కుటుంబాలకు ఇళ్ళలో కుళాయి కనెక్షన్లు వున్నాయి. 2019లో ఈ పథకాన్ని ప్రారంభించిన సమయంలో ఈ సంఖ్య 3.2కోట్లుగా లేదా 16.6శాతంగా వుంది. 2024 నాటికి వందశాతం కుటుంబాలకు పైపుల ద్వారా తాగునీటిని అందించగలమని కేంద్రం చెబుతోంది. పూర్తి స్థాయిలో పనిచేసే కుళాయి కనెక్షన్ అంటే ఒక కుటుంబం ఏడాది పొడవునా రోజుకు సగటున 55లీటర్ల తాగు నీటిని పొందడంగా నిర్వచించింది. ప్రస్తుతమున్న స్థాయిలో పైపుల ద్వారా నీటిని అందించినట్లైతే నివారించగలిగే డయేరియా మరణాలను డబ్ల్యుహెచ్‌ఓ అధ్యయనం లెక్కించలేదని, అలాగే ప్రస్తుతం అందుబాటులో వున్న పైపుల ద్వారా తాగునీరు ఏ స్థాయిలో కలుషితమవుతోందో కూడా పరిగణనలోకి తీసుకోలేదని డబ్ల్యుహెచ్‌ఓకి చెందిన డాక్టర్, నివేదిక రూపకర్తల్లో ఒకరైనా రిక్ జాన్స్టన్ హిందూకు తెలిపారు. డబ్ల్యుహెచ్‌ఓ అధ్యయనమంటే ప్రస్తుతమున్న ధోరణులు ఇలాగే కొనసాగుతాయని భావించడం ద్వారా ఒక అంచనాకు లేదా నిర్ధారణకు రావడమేనని చెప్పారు. ఈ అంచనాలకు రావడానికి అవసరమైన డేటా కోసం నివేదిక రూపకర్తలు ఐక్యరాజ్య సమితి నుండి వచ్చిన జనాభా డేటాను, 2018 నాటి నేషనల్ శాంపిల్ సర్వేను, నీటి నాణ్యతపై జెజెఎం సేకరించిన డేటాను ఉపయోగించారు. ప్రస్తుతం ప్రతి రెండో ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించబడింది. ఐదు రాష్ట్రాలు గుజరాత్, తెలంగాణా, గోవా, హర్యానా, పంజాబ్, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులు, డామన్ డయ్యూ, దాద్రా నాగర్ హవేలి, పుదుచ్చేరిల్లో వంద శాతమూ కనెక్షన్లు ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో 98.87శాతం, బీహార్‌లో 96.3శాతం కనెక్షన్లు వున్నాయని తాగునీరు, పారిశుధ్య విభాగ కార్యదర్శి విన్నీ మహజన్ తెలిపారు. డబ్ల్యుహెచ్‌ఓ అధ్యయన నివేదికను విడుదల చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తాగునీరు, పారిశుధ్య రంగాల్లో పెట్టే పెట్టుబడుల వల్ల అనేక ప్రయోజనాలు సిద్ధిస్తాయి. ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలతో పాటూ నాణ్యత గల జీవనం, ఆరోగ్యం లభిస్తుందన్నారు. పారిశుధ్య రంగంలో ఖర్చుపెట్టే ప్రతి రూపాయికి ఆరోగ్య సంరక్షణ వ్యయం రూపంలో 4.3 రూపాయిలు తగ్గడం ద్వారా లాభం వుంటుందని ఆమె వ్యాఖ్యానించారు.

ఒమన్ జలసంధిలో
భారత్, ఫ్రాన్స్, యూఏఈల విన్యాసాలు

న్యూఢిల్లీ : ఒమన్ జలసంధిలో ఈ నెల 7, 8 తేదీల్లో భారత్, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)దేశాల నావికా దళాలు త్రైపాక్షిక సముద్ర జలాల భాగస్వామ్య విన్యాసాలను నిర్వహించాయి. "ప్రధాన విన్యాసాల కార్యక్రమం సందర్భంగా సముద్రంలో విస్తృత స్థాయిలో విన్యాసాలు చోటు చేసుకున్నాయి.

వ్యూహాత్మక ఫైరింగ్‌తో కూడిన ఉపరితల యుద్ధ కార్యకలాపాలు, క్షిపణులతో విన్యాసాలు, ఫ్రెంచి రాఫెల్, యుఎఇ డాష్-8 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంపిఎ)లతో అత్యంత అధునాతనమైన వైమానిక రక్షణ విన్యాసాలు, హెలికాప్టర్ క్రాస్ ల్యాండింగ్ ఆపరేషన్లు, సముద్ర జలాల్లో స్టాక్‌ను నింపుకునే డ్రిల్స్ వంటి చర్యలను మూడుదేశాల నావికాదళాలు నిర్వహించాయని భారత నేవీ పేర్కొంది. ఈ విన్యాసాల కోసం భారత నావికాదళం స్టెల్త్ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తర్కష్‌ను మొహరించింది. అత్యుత్తమ పద్ధతులు గురించి పరస్పరం తెలుసుకోవడానికి ఈ శిక్షణా విన్యాసాలు ఉపకరించాయి.

ఈ మూడు దేశాల నావికాదళాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ విన్యాసాలు దోహదపడ్డాయని, సముద్రజలాల్లో ఎదురయ్యే సాంప్రదాయ, సాంప్రదాయేతర ముప్పులను ఎదుర్కొనడానికి కూడా ఉపయోగపడ్డాయని భారత నేవీ పేర్కొంది. ఈ ప్రాంతంలో సముద్ర జలాల్లో నౌకల స్వేచ్ఛా రాకపోకలకు, వాణిజ్యానికి, భద్రతకు కూడా హామీ కల్పించబడిందని పేర్కొంది.

మాగుంట రాఘవ్ బెయిల్ కుదింపు

12న సరెండర్ అవ్వాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి తనయుడు మాగుంట రాఘవ్ మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు కుదించింది. జూన్ 12న సరెండర్ కావాలని రాఘవను సుప్రీం ఆదేశించింది. మాగుంట రాఘవ్ కు ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీంలో సవాలు చేసింది. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్ తో కూడిన సుప్రీం ధర్మాసనం మాగుంట రాఘవ్ బెయిల్‌ను 15 రోజుల నుంచి ఐదు రోజులకు కుదించింది. ఈనెల 12న స్థానిక కోర్టులో హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

"బెయిల్ పొందే విషయంలో రాఘవ్ కోర్టుకు అబద్ధాలు చెప్పారు. మోసపూరితంగా బెయిల్ పొందారు. తొలుత అమ్మమ్మకు, తరువాత నానమ్మకు అనారోగ్యం అన్నారు. ఆ తరువాత భార్య ఆత్మహత్యాయత్నం పేరుతో తప్పుడు ఆధారాలు ఇవ్వబోయారు. నివేదికలు, ధ్రువపత్రాలు పరిశీలించాలంటే పిటిషన్ వెనక్కి తీసుకున్నారు. ధనవంతులు ఇలాంటి వైద్య నివేదికలు తేవడం పరిపాటిగా మారింది. రాఘవ్ కు సాధారణ బెయిల్ ఇచ్చేందుకు ట్రయల్ కోర్టు నిరాకరించింది. కుటుంబసభ్యుల అనారోగ్యం పేరుతో మధ్యంతర బెయిల్‌కు ప్రయత్నిస్తున్నారు" అని ఈడి తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్ ఎ రాజు వాదనలు వినిపించారు. మాగుంట రాఘవ్ తరపు సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ వాదిస్తూ రెండు వారాల గడువు ఉందని, మానవతా దృక్పథంతో బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపారు. మాగుంట రాఘవ్ ఇప్పటికే బెయిల్‌పై విడుదలైనందున దాని కాలాన్ని ఐదు రోజులకు కుదిస్తున్నామన్న సుప్రీంకోర్టు.. ఈనెల 12న తప్పనిసరిగా స్థానిక కోర్టులో హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఫిబ్రవరి 10న రాఘవను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సౌత్ గ్రూప్‌లో కీలక పాత్రధారిగా రాఘవను ఈడి పేర్కొంది. ఢిల్లీలో పలు జోన్లకు రాఘవ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈడి ఆరోపించింది.

చైనాతో సైనిక సంబంధాల వల్ల
అంతర్జాతీయ సుస్థిరత

రష్యా కమాండర్ వ్యాఖ్యలు

మాస్కో : చైనాతో తమ బలమైన సైనిక భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా సుస్థిరతను అందచేస్తుందని రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ వాలెరి గెరాసిమొవ్ శుక్రవారం పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యలకు కమాండర్‌గా వ్యవహరిస్తున్న గెరాసిమొవ్ చైనా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ లియూ ఝెన్‌లీతో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికపై రష్యా, చైనా ప్రయత్నాల సమన్వయం మొత్తంగా అంతర్జాతీయ స్థితిగతులపై సుస్థిర ప్రభావాన్ని కనబరుస్తుందని గెరాసిమొవ్ చెప్పారు. ఈ మేరకు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక వీడియోను విడుదల చేసింది.

వ్యూహాత్మకమైన రష్యా-చైనా రక్షణ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడాన్ని కొనసాగించడానికి ఈనాటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు. ఈ భాగస్వామ్యానికి రష్యా, చైనా సంయుక్త మిలటరీ విన్యాసాలు ప్రధాన వేదికగా వుండాలన్నారు. లియూను మాస్కోలో పర్యటించాల్సిందిగా ఆహ్వానించారు. ఆర్థిక, మిలటరీ రంగాల్లో తమ భాగస్వామ్యానికి, సహకారానికి పరిమితులు లేవని ఇరు పక్షాలు పదే పదే చెబుతూ వస్తున్నాయి.

పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక
ప్రధాన సంపాదకులుగా
తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పీఆర్‌టీయూటీఎస్ అధికార మాసపత్రిక 'పంచాయతీరాజ్ ఉపాధ్యాయ' ప్రధాన సంపాదకులుగా తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన జిల్లా అధ్యక్షకార్యదర్శుల సమావేశంలో తీర్మానం మేరకు రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు పింగిలిన శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావులు నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఇన్నారెడ్డి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ కూడ రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు పింగిలిన శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, 33జిల్లాల అధ్యక్షకార్యదర్శులకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

సంపద కొందరి చేతుల్లోనే

బీఆర్ఎస్ పాలనపై టీడీపీ ఉపాధ్యక్షులు : కాట్రగడ్డ ప్రసూన విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్



రాష్ట్రంలో సంపద కొందరి చేతుల్లోనే ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ సంపదను వికేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రగతిని ప్రగతి అందామా ? కేసీఆర్ కుటుంబానికి, కేసీఆర్ చుట్టూ ఉన్న తాబేదారుల కోసం నిర్ణయాలు తీసుకోకుండా రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలు, అన్ని తరగతుల ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను మూడు లక్షల మందికి ఇస్తామని చెప్పి, కేవలం 50 వేల మందికే పంపిణీ చేయడాన్ని తప్పుబట్టారు. సాగునీటిరంగంలో తమ ప్రభుత్వ గొప్ప ప్రగతిని సాధించిందని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ సర్కారు, కాళేశ్వరంతోనే రాష్ట్రమంతా సస్యశ్యామలమైనట్టు చెప్పడాన్ని ఖండించారు. కేవలం 100 టీఎంసీలను మాత్రమే ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుద్వారా ఉపయోగించుకుందన్నారు. ఇందులో భాగంగా లక్ష్మీ బ్యారేజ్, సరస్వతి బ్యారేజ్‌లు నీటిలో మునిగిపోయాయని గుర్తు చేశారు. అవి ఏ స్థితిలో ఉన్నాయో, కారణం ఏమిటో కూడా ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పలేదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంపై పేటెంట్ రైట్స్ మాకే ఉన్నాయని అన్నట్టుగా బీఆర్ఎస్ సర్కారు తీరు ఉందని వ్యాఖ్యానించారు. దశాబ్ది ఉత్సవాలు ఎన్నికల ప్రచారానికేనని విమర్శించారు. విలేకర్లతో అధికార ప్రతినిధి ఎఎస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లీలాపద్మావతి పాల్గొన్నారు.

మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి : తెలుగు మహిళా అధ్యక్షురాలు బి.షకీలారెడ్డి

రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని తెలుగుదేశం తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షులు బి. షకీలారెడ్డి విమర్శించారు. మానవ అక్రమ రవాణాలోనూ ఇదే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. ఎన్‌సీబీఆర్ నివేదికలు ఈవిషయాలను స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. ప్రతియేటా 200కేసులు నమోదైతే, శిక్షలు మాత్రం కేవలం రెండు శాతం మందికే పడుతున్నాయని చెప్పారు. లైంగిక వేధింపులు సైతం పెరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆరు సంవత్సరాల అమ్మాయి నుంచి 60 ఏండ్ల వయస్సున్న మహిళల వరకు ఎవరికీ రక్షణ లేదని చెప్పారు. సీఎం ప్రగతిభవన్ నుంచి బయటకు వస్తే మహిళలపై అఘాయిత్యాలు కనిపిస్తాయని అన్నారు. విలేకర్ల సమావేశంలో అధికార ప్రతినిధి సూర్యదేవర లత పాల్గొన్నారు.

అవన్నీ పుకార్లే..

- సచిన్ పైలట్ కొత్త పార్టీపై కాంగ్రెస్

న్యూఢిల్లీ : రాజస్థాన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు సచిన్ పైలట్ కొత్త పార్టీ ఏర్పాటు చేస్తారని వస్తున్న వార్తలన్నీ పుకార్లే అని పార్టీ ఖండించింది. ఇక్కడి ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ తాను ఎప్పటికప్పుడు సచిన్ పైలట్‌తో సంప్రదింపులు జరుపుతున్నానని, ఈ ఏడాది చివరిలో జరిగే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐక్యంగా పోరాడుతుందని తెలిపారు. పైలట్ కొత్త పార్టీ గురించి ప్రశ్నించగా ' ఇవన్నీ పుకార్లు. నాకు తెలిసి రాజస్థాన్‌లో అలాంటివి లేవు' అని చెప్పారు. కాగా, తన తండ్రి రాజేష్ పైలెట్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 11న సచిన్ పైలట్ కొత్త పార్టీ ప్రకటన చేస్తారని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష నిర్వహణను
యూపీఎస్సీకి అప్పగించాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ నినాదాల్లో ఒకటైన నియామకాలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన విభాగాల్లోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముఖ్యమైందనీ, కానీ దాని పనితీరు మాత్రం లోపభూయిష్టంగా ఉందని ఏఐవైఎఫ్ విమర్శించింది. పోటీ పరీక్షల నిర్వహణలో విఫలమై, ప్రశ్న పత్రాల లీకేజీలకు టీఎస్‌పీఎస్సీ కేంద్ర బిందువుగా మారిందని తెలిపింది. ఒక వైపు ప్రశ్నపత్రాల లీకేజీలకు సంబంధించిన నిందితుల విచారణ, దర్యాప్తు పూర్తిగా జరగకుండానే, కమిషన్‌లో ఉన్న లీకేజీ దోషులను తొలగించకుండానే, ఆ బోర్డు ఆధ్వర్యంలో మళ్లీ పరీక్షలను నిర్వహించడం అంటే నిరుద్యోగులను మోసం చేయడమేనని పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ, ఆదివారం రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ బాధ్యతలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీకి) అప్పగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్రలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం(సత్య నారాయణరెడ్డి భవన్)లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వస్తున్నా వాటిని పకడ్బందీగా నిర్వహించలేకపోయిన టీఎస్‌పీఎస్సీ బోర్డ్‌ను ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయండి

- సుప్రీంలో వివేకానంద రెడ్డి కుమార్తె పిటిషన్
- 13న విచారిస్తాం : ధర్మాసనం

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీత రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను ఈ నెల 13న విచారణ జరుపుతామని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం వెల్లడించింది. వివేకా హత్య కేసులో అవినాష్ ప్రధాన కుట్రదారు అని సునీత తరపు న్యాయవాది సిద్దార్థ లుత్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రభుత్వం కూడా అవినాష్‌కు మద్దతిస్తోందని తెలిపారు. సీబీఐ విచారణను అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగానే హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఏప్రిల్ 24 తర్వాత సీబీఐ నాలుగు సార్లు సమన్లు జారీ చేసిందనీ, అవినాష్ ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదని సునీత న్యాయవాది పేర్కొన్నారు. సీబీఐ విచారణకు సహకరించకుండా... తన తల్లి ఆరోగ్యం బాగోలేదని కర్నూలులో హంగామా చేశారని సిద్దార్థ లూథ్రా తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి అవునని సిద్దార్థ లూథ్రా సమాధానం ఇచ్చారు. వెంటనే విచారణకు తీసుకోవాలని సునీత తరుపు న్యాయవాది కోరారు. మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్‌ను సుదీర్ఘ వాదనలను విని గత నెల 31న తీర్పు వెలువరించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిలు మంజూరు చేసిన విషయం తెలిసిందే.

మూడ్రోజులు
వడగాల్పులు.. ఉక్కపోతే

- తంగులలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత
- తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఓవైపు ఎండలు దంచికొడుతూనే ఉన్నాయి. వచ్చే మూడు రోజుల పాటు రాష్ట్రంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉష్ణోగ్రతలు కూడా మరింత పెరిగే అవకాశం ఉందని సూచించింది. ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, మంచిర్యాల, నిర్మల్, కొమ్రం భీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశమున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. శుక్రవారం కరీంనగర్ జిల్లా తంగులలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం రాత్రి 11 గంటల వరకు రాష్ట్రంలో వందకుపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 15 ప్రాంతాల్లో మోస్తరు వర్షం పడింది. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేటలో అత్యధికంగా 5.9 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది.

'పీపుల్ ఫార్మసీ' పథకాన్ని
పునరుద్ధరించిన లూలా

బ్రసీలియా : బ్రెజిల్ అధ్యక్షుడు లూలా 'పీపుల్ ఫార్మసీ' ప్రభుత్వ పథకం కొత్త వెర్షన్‌ను బుధవారం ప్రవేశపెట్టారు. ప్రజలకు మందులను ఉచితంగా, తక్కువ ధరకు అందించనున్నట్టు ప్రకటించారు. చాలామంది బ్రెజీలియన్లు ప్రిస్కిప్షన్ ఉన్నా మందులు కొనేందుకు డబ్బులేక చనిపోతున్నారని, ఇకపై తమ దేశంలో ఇలా జరగదని స్పష్టం చేశారు. పీపుల్స్ ఫార్మసీ ప్రజలందరి కోసం మరిన్ని మందులతో, ఎక్కువ మంది వైద్యులతో, ఫ్యామిలీ బ్యాగ్ ప్రోగ్రామ్‌తో తిరిగి వస్తోందని అన్నారు. ఈ పథకంతో 40 మందులను ఉచితంగా పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉచిత కేటగిరీతో పాటు ఇతర ఫార్మసీల్లోని ధరలతో పోలిస్తే 90శాతం వరకు తగ్గింపుతో మందులను అందించనున్నట్టు తెలిపారు. 2004లో లూలా మొదటిసారి బ్రెజిల్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. డయాబెటిస్, ఆస్థమా, హైపర్ టెన్షన్ సహా 13 రకాల మందులను ప్రజలు ఉచితంగా పొందే అవకాశం కలిగించారు. అనంతరం బోల్సొనారో ప్రభుత్వం ఈ పథకం పరిధిని తగ్గించింది.

సమస్యలు పరిష్కరించకుంటే నెలాఖరులో ఉద్యమం

- పీఆర్టీయూ తీర్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెలాఖరులో ఒక బృహత్తరమైన ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించాలని పీఆర్టీయూ తీర్మానించింది. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.చెన్నయ్య అధ్యక్షతన వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. పదోన్నతులు, బదిలీలు, ఈహెచ్ఎస్ ఏర్పాటు, 2003 డీఎస్సీ వారికి ఓపీఎస్, సీపీఎస్ రద్దుపై కమిటీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, పీఆర్సీ కమిషన్, పెండింగ్ డీఏల విడుదల తదితర సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు నాయకులు గుర్తుచేశారు. 10న నేపాల్‌లో జరుగు ఏఐఎఫ్‌టీఓ సమావేశానికి సంఘం నుంచి ప్రాతినిధ్యం కోసం బయలు దేరుతున్నరాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి ,రాష్ట్ర నాయకురాలు గోలి పద్మకు సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. జూలై మొదటి వారంలో పీఆర్టీయూ తెలంగాణ సంఘం శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలనీ, వాటికి ప్రతి జిల్లా నుంచి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఐదుగురు చొప్పున నిష్ణాతులైన ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని తీర్మానాన్ని ఆమోదించారు.